మన సమగ్ర
RNI NO:TGTEL/25/A5443
# ప్రజావాణి
తెలుగు డైలీ
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | శనివారం | 23.05.2026 | సంపుటి : 01 | సంచిక : 137 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | SATURDAY | 23.05.2026 | Volume : 01 | Issue : 137 | Pages : 12 | Cost : 2/- |


Wanted Reporters
తెలుగు రాష్ట్రాలలో దిగ్విజయంగా నడుపబడుతున్న
ప్రజావాణి దిన పత్రిక మరియు మన ప్రజావాణి NEWS TV చానల్
నందు పనిచేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా
విలేఖరులు కావలెను
( కొత్తవారికి అవకాశం, అనుభవం కల వారికి ప్రాధాన్యత )
Ph: 9440032006


## అదనపు ఆదాయ వనరుల పెంపుపై
# దృష్టి పెట్టండి

- లీకేజీలను అరికట్టి, బడ్జెట్ లక్ష్యాలను అందుకోవాలి
- క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్,మే 22 :** రాష్ట్ర ఆర్థిక పురోగతిని పరుగులు పెట్టించేందుకు, ఈ ఆర్థిక సంవత్సరం బ్జడెట్ అవసరాలకు అనుగుణంగా అదనపు ఆదాయ వనరులను సమకూర్చుకోవడంపై అన్ని శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశిం చారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన 'రిసోర్స్ మొబిలైజేషన్ క్యాబినెట్ సబ్ కమిటీ' ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఈ కీలక భేటీకి కమిటీ సభ్యులైన నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో అదనపు ఆదాయ మార్గాల అన్వేషణ, వివిధ శాఖల ప్రగతిపై మంత్రుల బృందం అధికారులతో కలిసి లోతుగా సమీక్షించింది. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ, 2026-27 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించనున్న బ్జడెట్ అంచనాలకు అనుగుణంగా నిధుల సమీకరణ జరగాలని స్పష్టం చేశారు. బడ్జెట్ లక్ష్యాలను చేరుకోవడానికి అధికారులు లీకేజీలను పూర్తిగా అరికట్టాలని, అందుబాటులో ఉన్న అన్ని రకాల ఆదాయ వనరులను పూర్తి స్థాయిలో అందిపుచ్చుకోవాలని ఆదేశించారు. ముందస్తుగా నిర్దేశించుకున్న టైమ్ లైన్ ప్రకారమే అన్ని శాఖల అధికారులు ఆదాయాన్ని పెంపొందించేందుకు శ్రమించాలని స్పష్టం చేశారు. ప్రతి శుక్రవారం నిర్వహించే ఈ సమావేశం ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని అన్ని శాఖల ఉన్నతాధికారులు తప్పనిసరిగా ఈ సమావేశానికి హాజరు కావాలన్నారు. అనివార్య కారణాలవల్ల ఈ సమావేశానికి రానటువంటి మిగతా2లో...

## పదేపదే కొందరికే
# రిజర్వేషన్లు ఇస్తే ఎలా..?

● మిగతా వారికి కూడా ఈప్రయోజనం అందవద్దా..? ● కొందరికే రిజర్వేషన్లు దక్కితే మిగతా ప్రజలు ఏం కాను ● ఇలా అయితే దేశంలో రిజర్వేషన్ల నుంచి బయటపడేనా..? ● ఐఏఎస్ తల్లిదండ్రుల పిల్లలకు రిజర్వేషన్లు అవసరమా..? ● సుప్రీం ధర్మాసనం సంచలన వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ,మే 22:** రిజర్వేషన్లపై సుప్రీం సంచలన వ్యాఖ్యలు చేసింది. కొందరే వీటిని పదేపదే అనుభవి ంచడం ద్వారా మిగతావారికి అడ్డుపడుతున్నారని అభిప్రాయ పడింది. గతంలో సిజెఐగా పనిచేసిన బిఆర్ గవాయ్ కూడా ఇలా ంటి వ్యాఖ్యలే చేశారు. తాజాగా ఇప్పుడు సుప్రీం ధర్మాసనం కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేసింది. వెనుకబడిన తరగతుల్లోని ఆర్థికంగా, విద్యాపరంగా అభివృద్ధి చెందిన కుటుంబాల పిల్లలకు రిజర్వేషన్ ప్రయోజనాలను కొనసాగించాలని కోరడంపై మిగతా2లో...

## కెటిఆర్‌తో ఉమ్మడి జిల్లా నేతల భేటీ

- సభ్యత్వ నమోదుపై నేతల చర్చ



2లో



## డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్‌లో రోల్ మోడల్‌గా తెలంగాణ...

- పౌర సేవలు ప్రజలకు మరింత చేరువయ్యేలా 'కాంప్రహెన్సివ్ రోడ్ మ్యాప్'
- ఇన్నోవేషన్స్, టాలెంట్, ఎకనామిక్ గ్రోత్‌ను అనుసంధానించేలా 'ఎకో సిస్టం'
- 'డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ ఫైనాన్స్ సమ్మిట్ 2026'లో మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్,మే 22 :** డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ లో తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఇందులో భాగంగా... ప్రభుత్వ పౌర సేవల్ని మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా ప్రజల మిగతా2లో...

## ఫ్యూచర్ సిటీ పేరుతో
# రియల్ వ్యాపారం

- బిఆర్ఎస్ రాగానే ఫ్యూచర్ సిటీ రద్దు చేస్తాం
- మాజీ మంత్రి హరీష్ రావు హెచ్చరిక



**హైదరాబాద్,మే 22 :** బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న మాజీ మంత్రి.. కాంగ్రెస్ సర్కార్ చేపడుతున్న ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఫార్మా సిటీకి మాత్రమే కేంద్ర పర్యావరణశాఖ అనుమతి ఇచ్చిందని తెలిపారు. డీవియేషన్ ఉంటే రైతుల భూములు వెనక్కి ఇవ్వాలని చట్టంలో ఉందని వెల్లడించారు. ఫార్మా సిటీని కొనసాగిస్తామని ఓ వైపు కోర్టుకు చెబుతూ.. రేవంత్ ప్రభుత్వం జిమ్మిక్కు చేస్తోందని విమర్శించారు. ఫార్మా సిటీ వస్తే దానికి అనుబంధంగా మిగతా2లో...

## అత్యంత వేడి నగరాలు
# భారత్‌లోనే...



**హైదరాబాద్,మే 22 :** ప్రపంచంలోనే అత్యంత వేడి నగరాల జాబితాలో 50 నగరాలు భారత్ లోనే ఉన్నట్లు నివేదిక తెలిపింది. శుక్రవారం ఉదయం 10.50 గంటలకు ఈ 50 నగరాల్లో ఉష్ణోగ్రత 43 డిగ్రీలుగా నమోదైనట్లు వాయు నాణ్యత, వాతావరణ సూచిక (ఎక్యూఐ) తెలిపింది. దేశంలోని ఉత్తర, మధ్య మరియు తూర్పు ప్రాంతాలలో తీవ్రమైన వడగాలులు విజృంభించడంతో.. మధ్యాహ్నానికి ముందే ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెల్సియస్‌ను దాటిపోయినట్లు నివేదిక తెలిపింది. ఒడిశాలోని బలాంగిర్ 45డిగ్రీల ఉష్ణోగ్రతతో అత్యంత వేడి ప్రాంతంగా నిలిచింది. మిగతా2లో...

## రాజ్యసభ స్థానాలకు ఎన్నికల షెడ్యూల్ విడుదల




2లో

## కిడ్నీ మార్పిడి చికిత్సల్లో
# నిమ్స్ ఘనత

- వైద్య బృందాన్ని అభినందించిన సిఎం రేవంత్



**హైదరాబాద్,మే 22 :**కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్స్‌లో అరుదైన మైలురాయిని అందుకున్న నిమ్స్ వైద్య బృందానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. హైదరాబాద్‌లోని నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఔఎఓ÷ూ) కిడ్నీ మార్పిడి చికిత్సలో దేశంలోనే అరుదైన రికార్డు నమోదు చేసింది. నిమ్స్ యూరాలజీ విభాగం ఇప్పటివరకు 2,000 కిడ్నీ ట్రాన్స్‌ఎ÷-లాంట్స్ పూర్తి చేసింది. కిడ్నీ మార్పిడిలో దక్షిణ భారత దేశంలో నిమ్స్ నంబర్ వన్‌గా నిలిచింది. దేశంలో కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్స్‌లో గుజరాత్‌లోని ఐకేడీఆర్‌సీ మొదటి స్థానంలో ఉంది. రెండో స్థానంలో లూథియానా క్రిస్టియన్ కాలేజీలో ఉండగా.. మిగతా2లో...



## సచివాలయం ఎదుట కల్వకుంట్ల కవిత ధర్నా

**హైదరాబాద్,మే 22 :** రాష్ట్రంలో వరి ధాన్యం, జొన్నల కొనుగోలులో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపిస్తూ 'తెలంగాణ రక్షణ సేన' పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నేతృత్వంలో శుక్రవారం సెక్రటేరియట్ వద్ద భారీ నిరసన ప్రదర్శన చేపట్టారు. సచివాలయం ఎదుట ప్రధాన రహదారిపై వరి ధాన్యాన్ని పోసి కవిత తన పార్టీ శ్రేణులతో కలిసి ధర్నాకు దిగారు. దీంతో సెక్రటేరియట్ పరిసర ప్రాంతాల్లో కొద్దిసేపు తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను తీవ్ర చిన్నచూపు చూస్తోందని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా కల్లాల్లోనే మిగతా2లో...

## కేంద్రానికి ఆర్‌బిఐ శుభవార్త

- రూ.2.87 లక్షల కోట్లు డివిడెండ్ ప్రకటన



**ముంబయి,మే 22 :** కేంద్ర ప్రభుత్వానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గుడ్‌న్యూస్ చెప్పింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ. 2.87 లక్షల కోట్లు డివిడెండ్ రూపంలో చెల్లించనున్నట్లు శుక్రవారం ప్రకటించింది. ఆర్‌బీఐ ఏటా మిగులు నిధులను కేంద్ర ప్రభుత్వానికి డివిడెండ్ రూపంలో చెల్లిస్తుంది. ప్రస్తుత భౌగోళిక రాజకీయ అనిశ్చిత పరిస్థితుల్లో ప్రభుత్వానికి ఈ మొత్తం ఊరట కల్పించే అంశం. ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా నేతృత్వంలో ఆర్‌బీఐ సెంట్రల్ బోర్డు డైరెక్టర్లు నిర్వహించిన 623వ సమావేశంలో డివిడెండ్ చెల్లింపులపై నిర్ణయం తీసుకున్నారు. ఈ స్థాయిలో డివిడెండ్ చెల్లించడం ఇదే తొలిసారి. దేశీయ, అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులు, భయాందోళనల ముప్పును సమీక్షించిన అనంతరం మిగతా2లో...

# పదేపదే కొందరికే రిజర్వేషన్లు ఇస్తే ఎలా..?

(మొదటి పేజీ తరువాయి)

అభ్యంతరం వ్యక్తం చేసింది. ఉన్నత స్థితికి చేరుకున్న కుటుంబాలు పదేపదే రిజర్వేషన్ ప్రయోజనాలు పొందడంపై ఆందోళన వ్యక్తం చేసింది.దేశంలో రిజర్వేషన్ల ఫలాలు అందుకొని సామాజికంగా, ఆర్థికంగా ఉన్నత స్థాయికి చేరిన కుటుంబాలు.. తరతరాలుగా అదే కోటాను కోరుకోవడంపై సుప్రీంకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. 'తల్లిదండ్రులు ఇద్దరూ ఐఏఎస్ అధికారులై, ప్రభుత్వ సర్వీసుల్లో ఉంటూ పూర్తి స్థాయిలో స్థిరపడినప్పుడు, ఇక వారి పిల్లలకు రిజర్వేషన్ల కోటా ఎందుకని అత్యున్నత న్యాయస్థానం సంచలన ప్రశ్నలు సంధించింది. వెనుకబడిన వర్గాల్లోని 'క్రీమిలేయర్' పరిమితులు, రిజర్వేషన్ల మినహాయింపులపై దాఖలైన పిటిషన్లను విచారించిన జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. విచారణ సందర్భంగా జస్టిస్ బి.వి. నాగరత్న మాట్లాడుతూ.. విద్య, ఆర్థిక సాధికారత ద్వారా సమాజంలో ఒక స్థాయి లభిస్తుందని పేర్కొన్నారు. 'రిజర్వేషన్ల ద్వారా ఒకసారి ఉన్నత స్థాయికి చేరుకున్నాక కూడా, మళ్లీ వారి పిల్లల కోసం కోటాను ఆశించడం సరికాదు. ఇలాగైతే మనం రిజర్వేషన్ల వ్యవస్థ నుంచి ఎప్పటికీ బయటపడలేం. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించాల్సి ఉందని వ్యాఖ్యానించారు. ఒక వ్యక్తి సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడి ఉండవచ్చుని.. కానీ, రిజర్వేషన్ల ప్రయోజనం పొంది తల్లిదండ్రులు ఉన్నత స్థానాలకు వెళ్లినప్పుడు వారి పిల్లల పరిస్థితి మారుతుందని, ఇక్కడ ఒక సమతుల్యత అవసరమని కోర్టు స్పష్టం చేసింది. ఒకే కుటుంబంలో ఉన్నత వర్గాలే అన్ని అవకాశాలను చేజిక్కించు కుంటే, అదే వర్గంలోని అత్యంత వెనుకబడిన పేదలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. రిజర్వేషన్ల ఫలాలు కేవలం కొందరికే పరిమితం కాకుండా, సమాజంలో కిందిస్థాయిలో ఉన్న చివరి వ్యక్తికి కూడా అందాల్సిన అవసరం ఉందని కోర్టు అభిప్రాయపడింది. ప్రస్తుతం ఓబీసీలకే పరిమితమైన 'క్రీమి లేయర్' నిబంధనలను, మరింత శాస్త్రీయంగా అమలు చేయడంపై న్యాయస్థానం దృష్టి సారించింది. 1992 నాటి చారిత్రాత్మక 'ఇంద్ర సాహ్ని' కేసులో సుప్రీంకోర్టు ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్లను సమర్థిస్తూనే, వారిలో 'క్రీమిలేయర్' వర్గాలను మినహాయించాలని స్పష్టం చేసింది. ప్రస్తుతం వార్షిక ఆదాయం రూ. 8 లక్షలు దాటిన వారితో పాటు.. ఉన్నత రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు, ఐఏఎస్, ఐపీఎస్ వంటి సీనియర్ బ్యూరోక్రాట్లు, మిలిటరీలో టాప్ ఆఫీసర్ల పిల్లలను ఆదాయంతో సంబంధం లేకుండా క్రీమిలేయర్ కింద పరిగణించి కోటా నుంచి మినహాయిస్తున్నారు. అయితే, ఈ మినహాయింపులను సవాల్ చేస్తూ కోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి.

# అదనపు ఆదాయ వనరుల పెంపుపై దృష్టి పెట్టండి

(మొదటి పేజీ తరువాయి)

వారు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరవ్వాలని ఆదేశించారు. రాష్ట్ర ఖజానాకు గండి కొడుతున్న అక్రమార్కులపై కఠినంగా వ్యవహరించాలని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధికారులను అధికారులను ఆదేశించారు . రాష్ట్ర క్యాబినెట్ గతంలో ఇచ్చిన ఆదేశాల మేరకు.. మే 28 నుంచి రాష్ట్రవ్యాప్తంగా సవరించిన భూముల మార్కెట్ విలువలు అమలులోకి రానున్నాయని అధికారులు ఈ సమావేశం లో మంత్రుల బృందానికి వివరించారు. దీని ద్వారా రిజిస్ట్రేషన్ల శాఖ ఆదాయం గణనీయంగా పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. అలాగే పరిశ్రమల శాఖకు సంబంధించిన 'హిల్ట్ పాలసీ గైడ్‌లైన్స్' సిద్ధమయ్యాయని, వీటికి సంబంధించిన ఉత్తర్వులు తక్షణమే వెలువడనున్నాయని అధికారులు వెల్లడించారు. ఈ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం లో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్, హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ , పరిశ్రమలు, రిజిస్ట్రేషన్లు, మైనింగ్, రెవెన్యూ, రవాణా తదితర కీలక శాఖలలో ప్రస్తుత వనరుల పురోగతి, రాబోయే రోజుల్లో సాధించాల్సిన ఆదాయ లక్ష్యాలపై మంత్రుల బృందం అధికారులకు దిశా నిర్దేశర చేసింది. ఈ సమావే శంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు, ఆర్ అండ్ బి స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ÷నాన్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, మైన్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, రెవిన్యూ సెక్రటరీ లోకేష్ కుమార్, టీజీఐఐసీ వైస్ చైర్మన్ , మేనేజింగ్ డైరెక్టర్ శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్‌లో రోల్ మోడల్‌గా తెలంగాణ...

(మొదటి పేజీ తరువాయి)

ముంగిటకే చేర్చేలా ఒక ప్రత్యేక కాంప్రహెన్సివ్ రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేస్తున్నామన్నారు. దిఇన్స్టిట్యూట్ ఆఫ్ ఛార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) ఆధ్వర్యంలో శుక్రవారం నోవాటెల్ హెచ్ఐసీసీలో నిర్వహించిన 'డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ ÷నాన్స్ సమ్మిట్ 2026'కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... ప్రస్తుతం గ్లోబల్ ఎకానమీ ఊహించని వేగంతో డిజిటల్ వైపు దూసుకుపోతోందని, సంప్రదాయ పద్ధతుల స్థానంలో వ్యవస్థను రీ-డిజ÷న్ చేసే సరికొత్త డిజిటల్ ఈక్వేషన్స్ తెరపైకి వచ్చాయన్నారు. ఈ గ్లోబల్ డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ కు అనుగుణంగా మార్పుల్ని అందిపుచ్చుకునే దేశాలకే భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రపంచం లోనే అతిపెద్ద డిజిటల్ ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటిగా నిలిచిందన్నారు. డిజిటల్ పేమెంట్స్ నుంచి డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వరకు... మనం సాధిస్తున్న పరివర్తనను ప్రపంచం ఆసక్తిగా గమనిస్తోందన్నారు. ఈ గ్లోబల్ డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ లో భారత్ సాధిస్తున్న ప్రగతికి తెలంగాణ ఒక గ్రోత్ ఇంజన్ లా మారిందన్నారు. భావితరాల అవసరాలకు అనుగుణంగా నెక్ట్స్ జనరేషన్ ఇన్నోవేషన్స్, టాలెంట్, ఎకనామిక్ గ్రోత్.. ఈ మూడింటినీ నడిపించే ఒక బలమైన ఎకోసిస్టంను ఇప్పటి నుంచే అభివృద్ధి చేస్తున్నామన్నారు. 2047 నాటికి దేశ జీడీపీలో మన వాటాను10 శాతానికి చేర్చాలనే సంకల్పంతో ముందుకెళ్తున్నామన్నారు. ఒకప్పుడు కేవలం సంప్రదాయ బుక్ కీపింగ్, అకౌంట్స్ ఆడిటింగ్‌కే పరిమితమైన సీఏలు.. నేడు కార్పొరేట్ సంస్థలకు 'స్ట్రాటజిక్ బిజినెస్ అడ్వైజర్స్'గా రూపాంతరం చెందారన్నారు. ఏఐ, డేటా అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ తదితర ఎమర్జింగ్ టెక్నాలజీస్ వల్ల ÷నాన్స్ రంగంలో సరికొత్త అవకాశాలు... అదే స్థాయిలో సైబర్ మోసాలు, డీప్‌ఫేక్స్, సైబర్ అరెస్ట్, క్రిప÷-టో ఫ్రాడ్స్ తదితర సవాళ్లు కూడా తెరపైకి వచ్చాయన్నారు. ఇలాంటి తరుణంలో సీఏలు కేవలం ÷నాన్షియల్ ఆడిటింగ్‌కే పరిమితం కాకుండా... 'సైబర్ అష్యూరెన్స్'కూ ప్రాధాన్యమివ్వాల్సిన అవసరముందన్నారు. మారుతున్న ట్రెండ్స్ కు స్కిల్లింగ్, అప్ స్కిల్లింగ్, రీ స్కిల్లింగ్ పై దృష్టి సారించాలని సూచించారు. ఈ అంశంలో రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఅండ్ఏజీ ఆనంద్ మోహన్ బజాజ్, సెర్ట్ ? ఇన్ జాయింట్ డైరెక్టర్ అభిషేక్ సోలంకి, ప్రిన్సిపల్ డైరెక్టర్ ఆఫ్ ఇన్ కం ట్యాక్స్ ఇన్వెస్టిగేషన్ రాజగోపాల్ శర్మ, సెబీ సీజీఎం సాహిల్ మాలిక్, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఎస్పీ హర్షవర్ధన్, ఆర్బీఐ సీజీఎం శైలజా రాణి జంపాల, ఎన్ ఎస్ ఈ సీఐఎస్వో రాజేష్ థాపర్, డేటా సెక్యూరిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సీఈవో వినాయక్ గాడ్సే తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రానికి ఆర్‌బిఐ శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)

ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆర్‌బీఐ ఓ ప్రకటనలో పేర్కొంది. దేశ, విదేశీ సెక్యూరిటీలపై వడ్డీ, సేవలపై రుసుములు, కమీషన్లు, విదేశీ మారకపు ద్రవ్యం లావాదేవీలపై లాభం, అనుబంధ సంస్థల నుంచి ప్రతిఫలం రూపేణ ఆర్‌బీఐకు ఆదాయం లభిస్తుంది. కరెన్సీ నోట్ల ముద్రణ, డిపాజిట్లు-రుణాలపై వడ్డీల చెల్లింపులు, సిబ్బంది జీతభత్యాలు-పింఛన్లు, కార్యాలయాల నిర్వహణ ఖర్చులు, ఆకస్మిక పరిస్థితులు- తరుగుదలకు కేటాయింపులు వంటి వ్యయాలు ఉంటాయి. ఈ ఆదాయ, వ్యయాల మధ్య తేడానే మిగులు నిధులుగా వ్యవహరిస్తారు. ఈ మిగులు నిధులను కేంద్రానికి ఏటా బదిలీ చేస్తుంది. ఆర్‌బీఐ, ప్రభుత్వ రంగ బ్యాంకుల డివిడెండ్ల రూపంలో ఖజానాకు రూ.3.16 లక్షల కోట్లు సమకూరుతాయని బడ్జెట్‌లో ప్రభుత్వం అంచనా వేసింది.

# కెటిఆర్‌తో ఉమ్మడి జిల్లా నేతల భేటీ

## - సభ్యత్వ నమోదుపై నేతల చర్చ

**నిజామాబాద్,మే 22 :** ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భేటీ అయ్యారు. హైదరాబాద్‌లోని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి నివాసంలో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు చెందిన నియోజకవర్గ ఇన్‌చార్జీలతో ప్రత్యేక సమావేశం అయ్యారు. బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియతో పాటు, పలు అంశాలపై నేతలతో కేటీఆర్ చర్చించారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యుడు కేఆర్ సురేష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ గంగాధర్ గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు జీవన్ రెడ్డి, సురేందర్, బిగాల గణెళిష్‌గుప్తా , హన్మంత్ షిండే తదితరులున్నారు.

# గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వాలి

- వ్యవసాయాధార పరిశ్రమలకు రుణాలు పెంచాలి
- సంప్రదాయ వ్యవసాయ రునాలకే పరిమితం కారాదు
- బ్యాంకర్ల సమావేశంలో మంత్రి తుమ్మల సూచన




**హైదరాబాద్,మే 22 :** తెలంగాణ రాష్ట్ర గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో బ్యాంకులు చురుకైన భాగస్వాములు కావాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ప్రజా భవన్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. బ్యాంకర్లు కేవలం సాంప్రదాయ పంట రుణాలకే పరిమితం కాకుండా, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి రుణాల పంపిణీని భారీగా పెంచాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. గ్రామీణ తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ఇదే సరైన సమయమని, ఈ అవకాశాన్ని బ్యాంకులు ఉపయోగించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. తెలంగాణలో క్రెడిట్-డిపాజిట్ నిష్పత్తి రికార్డు స్థాయిలో 130.78 శాతం నమోదు కావడం గొప్ప విశేషం అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో బ్యాంక్ డిపాజిట్లు రూ.9.43 లక్షల కోట్లుగా ఉంటే, అడ్వాన్సులు (రుణాలు) రూ.12.33 లక్షల కోట్లకు చేరాయి. వ్యవసాయ రంగానికి రుణాల పంపిణీలో రాష్ట్రం అద్భుతమైన ప్రగతిని సాధించింది. నిర్ణీత లక్ష్యం కంటే ఎక్కువగా 102 శాతం ప్రగతిని నమోదు చేయడం హర్షణీయం. రాష్ట్రంలో పంట రుణాల పంపిణీ రూ.75,486 కోట్లకు చేరిందని, వ్యవసాయ రంగానికి మొత్తంగా రూ.1.68 లక్షల కోట్ల రుణాలను బ్యాంకులు అందజేశాయి. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ కార్యక్రమం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో రుణ సంస్కృతి తిరిగి పునరుద్ధరించబడింది. ప్రభుత్వ నిర్ణయాల వల్ల బ్యాంకులలో వ్యవసాయ నిరర్ధక ఆస్తులు 5.23 శాతం నుంచి 4.71 శాతానికి తగ్గాయి. తెలంగాణలో ఉద్యానవన రంగంతో పాటు ఆయిల్ పామ్ సాగుకు అపారమైన అవకాశాలు ఉన్నాయని మంత్రి అన్నారు. ఈ రంగాలకు బ్యాంకులు పెద్దపీట వేయాలి. పంట నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు వీలుగా గిడ్డంగులు, కోల్డ్ స్టోరేజీలు, సైలోల నిర్మాణానికి బ్యాంకులు ఉదారంగా రుణాలు ఇవ్వాలి. అలాగే రాష్ట్రంలో ఉన్న దాదాపు వెయ్యి రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు తగిన ఆర్థిక మద్దతు అందించాల్సిన బాధ్యత బ్యాంకర్లపై ఉంది. వ్యవసాయాన్ని ఆధునికీకరించేందుకు, యాంత్రీకరణను ప్రోత్సహించేందుకు గానూ ప్రభుత్వం రూ.147.91 కోట్ల బ్జడెట్‌ను కేటాయించింది. కౌలు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో పంట రుణాలు అందేలా బ్యాంకులు బాధ్యత తీసుకోవాలి. వీటితో పాటూ పర్యావరణ హితమైన సోలార్ వ్యవసాయం, మైక్రో ఇరిగేషన్ పద్ధతులకు రుణ సదుపాయాన్ని గణనీయంగా పెంచాలని మంత్రి తెలిపారు.

# అత్యంత వేడి నగరాలు భారత్‌లోనే...

(మొదటి పేజీ తరువాయి)

ఆ తర్వాత 44డిగ్రీల ఉష్ణోగ్రతతో చంద్రాపూర్, ప్రయాగ్‌రాజ్‌లతో పాటు ఛత్తీస్‌గఢ్, బీహార్, తెలంగాణ, హర్యానా, మధ్యప్రదేశ్‌లలోని పలు నగరాలు నిలిచాయి. అయితే ఈ జాబితాలో సగానికి పైగా నగరాలు ఉత్తరప్రదేశ్ లోనే ఉండటం గమనార్హం. వారణాసి, బందా, బరేలీ, అయోధ్యల్లో మధ్యాహ్నానికి ముందే ఉష్ణోగ్రతలు 42డిగ్రీల నుండి 43 డిగ్రీల మధ్య నమోదయ్యాయి. ఎపి, తెలంగాణల్లో భీమవరం, ఆదిలాబాద్, జగిత్యాలలు ఈ జాబితాలో నిలిచాయి.వాయువ్య, మధ్య భారతదేశ వ్యాప్తంగా వారంరోజుల పాటు తీవ్రమైన వడగాలుల పరిస్థితులు కొనసాగే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ ఇప్పటికే హెచ్చరించిన సంగతి తెలిసిందే. దీంతో పలు రాష్ట్రాల్లో రెడ్, ఆరెంజ్ అలర్ట్‌లను జారీ చేసింది.

# రాజ్యసభ స్థానాలకు ఎన్నికల షెడ్యూల్ విడుదల

**హైదరాబాద్,మే 22 :** 24 మంది రాజ్యసభ సభ్యుల పదవీకాలం ముగియనుంది. ఈ నేపథ్యంలో పది రాష్ట్రాల్లోని 24 రాజ్యసభ స్థానాలకు ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. జూన్ 18న రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఈసీ తెలిపింది. జూన్ 1న నోటిఫికేషన్, నామినేషన్ల దాఖలుకు జూన్ 8 చివరి తేదీ. 9న నామినేషన్ల పరిశీలన. నామినేషన్ల ఉపసంహరణకు జూన్ 11 వరకు గడువు తేదీగా ఈసీ ప్రకటించింది. ఎన్నికలు ముగిసిన రోజు సాయంత్రం 5 గంటల నుంచి ఓట్ల లెక్కింపు జరగనుంది.

# కిడ్నీ మార్పిడి చికిత్సల్లో నిమ్స్ ఘనత

(మొదటి పేజీ తరువాయి)

నిమ్స్ మూడో స్థానంలో నిలిచింది. ఈ అరుదైన మైలురాయిని సాధించి కిడ్నీ బాధితులకు విశేష సేవలు అందించిన నిమ్స్ వైద్య బృందానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ 2,000 మందిలో 1,900 మంది అంటే 95? మంది రాజీవ్ ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఉచితంగా కిడ్నీ మార్పిడి చేయించుకోవటం విశేషం. 2023 జనవరి నుంచి గడిచిన మూడేళ్ల నాలుగు నెలల్లోనే.. 500 కిడ్నీ మార్పిడిలు చేసి నిమ్స్ రికార్డు నెలకొల్పింది.

# ఫ్యూచర్ సిటీ పేరుతో రియల్ వ్యాపారం

(మొదటి పేజీ తరువాయి)

కనీస సౌకర్యాలు ఎడ్యుకేషన్, హౌసింగ్ రావాలని ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. 75శాతం ఫార్మా సిటీ ఉండి... మిగతా 25శాతం మిగతావి ఉండాలని అన్నారు. కానీ..75శాతం మిగతా వ్యాపారం చేసి.. కేవలం 25శాతమే ఫార్మా వచ్చేలా చేస్తున్నారని విమర్శించారు. ఇది చట్ట ప్రకారం చెల్లదన్నారు. ఫ్యూచర్ సిటీ పేరుతో కాంగ్రెస్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తోందని మాజీ మంత్రి ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని.. ఫార్మా సిటీని రీస్టోర్ చేస్తామని స్పష్టం చేశారు. 'ఇది నా మాట కాదు.. పార్లమెంట్ చట్టం. ఫార్మా సిటీ వస్తే లక్షలాది మందికి ఉద్యోగాలు వస్తాయని మేము ప్రారంభించాం. మన దగ్గర నుంచి ఒక్క ఫార్మా కంపెనీ బయటికి వెళ్లొద్దని చేశాం. ఇప్పటికే రెండున్నరేళ్లు గడిచిపోయింది. లాస్ట్ వన్ ఇయర్ ఎలక్షన్ ఉంటుంది. రేవంత్ సర్కార్ ఏమీ చేయలేదు. భూములు పంచి పెడితే బ్యాక్ ఎండ్ ఏదో లబ్ది పొందాలని ఎలాన్ చేశారు. ఫార్మా సిటీ అభివృద్ధి చెందితే బీఆర్ఎస్‌కు పేరు వస్తుందని ఇలా చేశారు. ఉన్నది ఉన్నట్టుగా అక్కడ ఫార్మా సిటీనే వస్తుంది' అని హరీశ్ రావు స్పష్టం చేశారు.

# సచివాలయం ఎదుట కల్వకుంట్ల కవిత ధర్నా

(మొదటి పేజీ తరువాయి)

ధాన్యం ఎండిపోతోందన్నారు. అన్నదాతలను ప్రభుత్వం అరిగోసలు పెడుతోందని ఆరోపించారు. తెలంగాణ రైతుల బాధలు, వారి గోస ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఈ ప్రభుత్వానికి తెలియాలనే నేరుగా సచివాలయం వద్దకు వచ్చి నిరసన తెలుపుతున్నామని ఆమె స్పష్టం చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇన్ని నెలలవుతున్నా.. వ్యవసాయ శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్కసారి కూడా కనీసం సమీక్ష నిర్వహించకపోవడం రైతుల పట్ల వారికి ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు.రాష్ట్రంలోని అన్ని కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యంతోపాటు, జొన్నలను కూడా తక్షణమే మద్దతు ధరతో పాటు బోనస్ అందించి కొనుగోలు చేయాలని కవిత డిమాండ్ చేశారు. సెక్రటేరియట్ వద్ద ధర్నా సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి భారీగా చేరుకున్నారు. కవితతో పాటు నిరసనలో పాల్గొన్న పార్టీ నాయకులను, కార్యకర్తలను పోలీసులు బలవంతంగా వాహనాల్లోకి ఎక్కించి అరెస్ట్ చేశారు. అనంతరం వారిని ఫలక్‌నుమా పోలీస్ స్టేషన్‌కు తరలించారు. రైతుల సమస్యలపై తమ పోరాటం ఆగదని, కొనుగోళ్లు పూర్తయ్యే వరకు క్షేత్రస్థాయిలో రైతుల పక్షాన నిలబడతామని ఈ సందర్భంగా టి.ఆర్.ఎస్ శ్రేణులు నినాదాలు చేశారు.

# సిరిసిల్ల జిల్లాలో విషాద ఘటన.. ఈతకు వెళ్లిన ఇద్దరు విద్యార్థుల దుర్మరణం

**రాజన్న సిరిసిల్ల,మే 22 :** సిరిసిల్ల జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. స్నేహితులతో కలిసి సరదాగా ఈతకు వెళ్లి ఇద్దరు ఇంటర్ విద్యార్థులు మృతి చెందారు. వివరాల్లోకి వెళ్తే.. సిరిసిల్ల పట్టణం శాంతి నగర్‌కు చెందిన ఎదురుగట్ల హరిచరణ్ గౌడ్ (17), వేములవాడ మండలం చీర్లవంచ ఆర్ అండ్ ఆర్ కాలనీకి చెందిన అల్లం మణికంఠ (17 ), తన స్నేహితులతో కలిసి ఈతకోసం సిరిసిల్ల శివారులోని మానేరు వాగులోని నీటిగుంటలోకి దిగారు. ఈతరాకపో వడంతో మణికంఠ, హరి చరణ్ గౌడ్ నీట మునిగి గల్లంతయ్యారు. భయాందోళనతో తోటి స్నేహి తులు కేకలు వేసి స్థానికులకు సమాచారం అందించారు. అగ్నిమాపక శాఖ అధికారులు, పోలీస్ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని మణికంఠ, హరిచరణ్ గౌడ్‌లో మృతదేహాలను వెలికి తీశారు. ఇద్దరు బాలురు మృతి చెందడంతో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. బాధిత కుటుంబా లను బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి పరామర్శించి ఓదార్చారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తంగళ్లపల్లి ఎస్ఐ ఉపేంద్ర చారి తెలిపారు.

# అర్చక తండ్రీ కుమారుల ఆత్మహత్య

**జనగామ,మే 22 :** జనగామ జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. అర్చకులుగా పనిచేస్తున్న తండ్రీకుమారులు ఆత్మహత్య చేసుకున్నారు. గణపురం మండలం బండగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో అర్చకులుగా విధులు నిర్వహించే వరయోరు లక్ష్మీనరసింహాచార్యులు, ఆయన కుమారుడు పవన్‌కుమార్ ఆచార్యులు బలవన్మరణానికి పాల్పడినట్లు ఎస్సై శ్రావణ్‌కుమార్ తెలిపారు. ఆలయ కోనేరులో పడి మృతిచెందినట్లు చెప్పారు. లక్ష్మీనరసింహాచార్యుల భార్య శ్రీదేవి నెల క్రితం అనారోగ్యంతో చనిపోవడం, ఆర్థిక ఇబ్బందులు తదితర కారణాలతో తండ్రీకుమారులు ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. ఘటనాస్థలాన్ని పరిశీలించారు.

# నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

- ధాన్యం కాలిపోయిన ఘటన బాధాకరం -- రైతులు అధైర్యపడవద్దు
- ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు





**మన సమగ్ర ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, మే 22:** పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని చందపల్లి గాంధీనగర్‌లో గురువారం ప్రమాదవశాత్తు వరి ధాన్యం కుప్పలు మరియు కొంత పంట పొలం దగ్ధమైన ఘటన బాధాకరమని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. ఈ ఘటనలో నష్టపోయిన రైతులు తోట రామకృష్ణ, తోట రాకేష్‌లను పరామర్శించిన ఎమ్మెల్యే ఘటన స్థలాన్ని పరిశీలించి బాధితులకు తన వంతుగా నగదు సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణరావు మాట్లాడుతూ, ప్రమాదంలో ధాన్యం కాలిపోవడం రైతులకు తీవ్ర నష్టం కలిగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా ఆదుకుంటామని, వారు ఎలాంటి ఆందోళనకు గురికావద్దని భరోసా ఇచ్చారు. ధాన్యం నష్టానికి సంబంధించిన విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, బాధిత రైతులకు తగిన నష్టపరిహారం అందేలా కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేసే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటోందని పేర్కొన్నారు. గాంధీనగర్‌లో నష్టపోయిన రైతులకు అండగా నిలిచి, వారికి ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, స్థానిక కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బూర్గంపాడు మండల కేంద్ర లో మొదలైన ఐకేపి,వివోఏ ల సమ్మె..

- సమ్మెను ప్రారంభించిన,. ఐకెపి వివోఎ లా సంఘం బూర్గంపహాడ్ మండల అధ్యక్షురాలు,.నిర్మల,బూర్గంపహాడ్ మండల కార్యదర్శి దారావత్ సక్రు, మండల కోశాధికారి సావిత్రి



**బూర్గంపాడు మండలం/మన ప్రజావాణి/ప్రతినిధి /మే 22,.** తమ న్యాయమైన ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే సానుకూల దృక్పథంతో స్పందించి పరిష్కరించాలని కోరుతూ బూర్గంపాడు మండల వ్యాప్తంగా ఐకెపి వివోఏలు సమ్మెకు దిగారు. సమ్మెను మండల అధ్యక్షురాలు నిర్మల ప్రారంభించారు. ప్రభుత్వం స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కారమార్గం చూపాలన్నారు. ప్రభుత్వం కనీస వేతనం ద్వారా 26000 రూపాయలు ఇవ్వాలన్నారు., తమను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్‌ఆర్ పాలసీని వర్తింపజేయాలని అన్నారు. అర్హులైన వివోఏలకు సీసీలుగా ప్రమోషన్ ఇవ్వాలనిఅన్నారు. వివో ఏలకు సాధారణ మరియు ఆరోగ్య భీమా సౌకర్యం 20 లక్షలకు పెంచాలని,ట్యాబ్ మరియు నెట్ సౌకర్యం కల్పించాలని కోరారు. జీవో నెంబర్ 58 ను సవరించాలన్నారు., ప్రజాప్రభుత్వం అంటున్న పాలకులు తమ యొక్క న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో చొరవ చూపాలని అన్నారు. తమ యొక్క ప్రధానమైన డిమాండ్లతో కూడిన కార్డులతో ఐకెపి,వివోఏ లు సమ్మెకు దిగారు. తమ సమస్యలను పరిష్కరించే వరకు సమ్మె విరమించేది లేదని ఖరాలు తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో వివో ఏ లు కమల్ బి ,భవాని, కుమారి,అర్జున్ చిలక బత్తిని రామచంద్రు తదితరులు పాల్గొన్నారు

# క్రీడలతోనే ఆరోగ్యవంతమైన సమాజం

- బీసీ జేఏసీ చైర్‌పర్సన్ శ్రీమతి దాసరి ఉష
- జై యుగం కప్ క్రికెట్ టోర్నీ విజేతగా 34వ వార్డు జట్టు.. రన్నరప్‌గా 14వ వార్డు జట్టు





**మన సమగ్ర ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, మే 22:** యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తూ, నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహిస్తున్న జ్యోతిబా ఫూలే-అంబేద్కర్ జై యుగం కప్ క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా కొనసాగుతోంది. బీసీ జేఏసీ చైర్‌పర్సన్ శ్రీమతి దాసరి ఉష ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ మెగా టోర్నీ ఫైనల్ మ్యాచ్ పెద్దపల్లి మండలంలోని మదర్ థెరిస్సా కళాశాల మైదానంలో ఉత్సాహభరితంగా జరిగింది. మండల స్థాయి ఫైనల్ మ్యాచ్‌లో 34వ వార్డు జట్టు మరియు 14వ వార్డు జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. మైదానం అంతా క్రీడాకారుల కేరింతలు, అభిమానుల సందడితో కళకళలాడింది. ఉత్కంఠభరితంగా సాగిన ఈ పోరులో 34వ వార్డు జట్టు అద్భుత ప్రదర్శన కనబరిచి విజేతగా నిలిచి, విన్నర్స్ షీల్డ్‌తో పాటు రూ.10 వేల నగదు బహుమతిని అందుకుంది. రన్నరప్‌గా నిలిచిన 14వ వార్డు జట్టు షీల్డ్‌తో పాటు రూ.5 వేల నగదు బహుమతిని గెలుచుకుంది. ఈ కార్యక్రమానికి జిల్లా బీసీ జేఏసీ చైర్‌పర్సన్ దాసరి ఉష ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత దురలవాట్లకు దూరంగా ఉండి క్రీడల్లో రాణించాలని, అప్పుడే ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణం సాధ్యమవుతుందని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి మండలాన్ని కలుపుతూ గత నెల రోజులుగా టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు ఆదమ్ (బాబీ), శ్రవణ్, అసెంబ్లీ సమన్వయకర్తలు అబ్దుల్ మాలిక్, ఎం. శేఖర్, 20వ వార్డు కౌన్సిలర్ రాజేష్, సభ్యులు రాహుల్, హరీష్, ప్రదీప్, ఎ. రాజేందర్, శ్రవణ్, సాగర్, ఫిరోజ్, రెహమాన్, రిజ్వాన్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులమహా ధర్నాను విజయవంతం చేయండి



**గరిడేపల్లి ప్రజావాణి మే 22:** ఈనెల 26వ తేదీన లంబాడ హక్కుల పోరాట సమితి సేవాలాల్ సేన అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న చలో హైదరాబాద్ మహా ధర్నా కార్యక్రమం ను విజయవంతం చేయాలని లంబాడ హక్కుల పోరాట సమితి కేంద్ర కమిటీ సభ్యులు బానోతు వెంకటరామ్ నాయక్ అన్నారు ఈరోజు గరిడేపల్లి మండల కేంద్రంలో గిరిజన నాయకులు కలిసి కరపత్రాలు ఆవిష్కరణ చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి రెండున్నర సంవత్సరాలు అవుతున్న కూడా గిరిజనులకు ఏ ఒక్కటి హామీలు అమలు పరచలేదని గిరిజనులకు ఇచ్చిన హామీలన్నీ తక్షణమే అమలు చేయాలని అదే విధంగా శాసనసభలో గిరిజనులకు కూడా మంత్రి పదవి ఇవ్వాలని వారు అన్నారు చేవెళ్ల డిక్లరేషన్ అకారం లంబాడీలకి ఇచ్చిన 12 హామీలను అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి విన్నవించారు లంబాడీలను ఓటు బ్యాంకు గానే వాడుకుంటున్నారని ఏ ఒక్కటి కూడా హామీలు అమలు చేయలేదని వారు కోరారు ఈ కార్యక్రమంలో లంబాడా హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు గుగులోతు హేమ్లా నాయక్ మండల అధ్యక్షులు సందీప్ నాయక్ గిరిజన నాయకులు బాలు నాయక్ రవీందర్ నాయక్ పులియా నాయక్ వెంకట్రాశీ ఫుల్ సింగ్ నాయక్ శ్రీనివాస్ కోటయ్య పాల రవీందర్ ఎస్ ఆర్ ఛానల్ రాంబాబు నాగు నాయక్ తదితరులు పాల్గొన్నారు

# వివోఏల డిమాండ్లను ప్రభుత్వం అమలు చేయాలి...

- వివో ఏల గౌరవ వేతనం..ఉద్యోగ భద్రత.. పని బారం తగ్గించాలి.
- ఐదవ రోజుకు చేరుకున్న వివోఏల సమ్మె.






**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 22:** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక రిటైర్డ్ ఉద్యోగుల విశ్రాంతి భవనంలో శుక్రవారం రోజు ఐకెపి వివోఏ రిజిస్ట్రేషన్ నెంబర్ 363/2025 , రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు తమ హక్కులు సమస్యల పరిష్కారం సాధనకై సంఘటితమై రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె పోరాటానికి సిద్ధమవుతున్న నేపథ్యంలో 8 మండలాలకు సంబంధించిన అధ్యక్ష కార్యదర్శులతో సమావేశం శాంతియుత సమ్మె నిరసన కార్యక్రమం 5వ రోజుకు చేరుకోవడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర జెఏసి ఉపాధ్యక్షులు ఎం. చంద్రశేఖర్ , జిల్లా గౌరవాధ్యక్షులు జీ. యాదగిరి , జిల్లా అధ్యక్షురాలు మోలుగురి శిరీష , బీసు భాగ్యలక్ష్మి , ఉపాధ్యక్షురాలు రజిత రాణి , జిల్లా కార్యదర్శి బండ రామ నర్సయ్య , కోశాధికారి వీరమల్ల సునీత పాల్గొని మాట్లాడుతూ వివోఏల సమస్యలను పరిష్కరిస్తామంటూ వివోఏల కుటుంబ సభ్యుల ఓట్లతో గద్దెనెక్కిన ప్రభుత్వం వివోఏల సమస్యలను పట్టించుకోక కాలయాపన చేయడం సరి కాదని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మా యొక్క సమస్యలు వివోఏ లకు కనీస గౌరవ వేతనం 20000 ఇవ్వాలి , ఎస్.ఈ.ఆర్.పి ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలి , అర్హులైన వివోఏలకు సిసి ప్రమోషన్లు ఇవ్వాలి , వివోఏ లకు సాధారణ బీమా సౌకర్యం కింద 20 లక్షల భీమా రక్షణ కల్పించాలి ,ట్యాబ్ సౌకర్యం కల్పించాలి,జీవో 58 సవరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మా సమస్యలను అమలు చేయని యెడల రాష్ట్రవ్యాప్తంగా ఈ శాంతియుత నిరసన సమ్మెను మరింత ఉధృతం చేసి డి ఆర్ డి ఓ,జిల్లా కలెక్టర్ కార్యాలయంను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో 8 మండలాల అధ్యక్షులు కార్యదర్శులతో పాటు సభ్యులు పాల్గొన్నారు

# శ్రీపాద కాలనీలో వాటర్ ట్యాంక్ ప్రారంభించిన మునిసిపల్ చైర్మన్

- హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు



**మంథని నియోజక వర్గం, మే 22, ప్రజావాణి:** మంత్రి మునిసిపాలిటీ పది పరిధిలోని ఒకటవ వార్డు శ్రీపాద కాలనీలో మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ సహేందర్ రెడ్డి తో కలిసి శుక్రవారం మినీ వాటర్ ట్యాంక్ ను ప్రారంభించారు. శ్రీపాద కాలనీలో వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు నీటి ఇబ్బందులు రాకుండా వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయాలని కోరుతూ యువజన, విద్యార్థి విభాగం నాయకుడు బెజ్జంకి దిగంబర్ ఇచ్చిన వినతిపత్రం మేరకు వాటర్ ట్యాంక్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముసుకుల సహేందర్ రెడ్డితో పాటు కౌన్సిలర్లు కుర్ర లింగయ్య ,నూకల కమల్ ఎరుకల స్రవంతి రమేష్, ఎల్లంకి వంశీ ,జంబోజు సమ్మయ్య శ్రీమతి, మారుపాక నిహారిక నాగరాజు, వేముల లక్ష్మీ సమ్మయ్య స్థానికులు మూల పురుషోత్తం రెడ్డి, ఆకుల శ్రీనివాస్, పాపారావు, గోవిందుల రమేష్, సరిత, సుగుణ, రజిత ,రేణుక నరసమ్మ ,స్రవంతి, ఈశ్వరయ్య , సంతోష్ అమర్నాథ్, కనకరాజు, ప్రసాద్, బాలరాజు, అంజి తదితరులు పాల్గొన్నారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు -- అన్నదాతలకు అవగాహన సదస్సు



**ప్రజావాణి న్యూస్ । 22-05-2026 మల్యాల మండలం, తాటిపెల్లి:** కాంగ్రెస్ ప్రభుత్వం తలపెట్టిన లి99 రోజుల ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికలిలో భాగంగా శుక్రవారం మల్యాల మండలం తాటిపెల్లి గ్రామంలోని వ్యవసాయ క్లస్టర్ వేదికలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" అనే అన్నదాతల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ, పొలసలికు చెందిన మృత్తిక, నేల శాస్త్రవేత్త లిడా. ఎన్. సాయినాథ్ మాట్లాడుతూ:

1. నేల ఆరోగ్యం: యూరియా వాడకాన్ని తగ్గించి నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు. పంటలకు తెగులు రాకుండా పశువుల పేడ వాడాలన్నారు.
2. పొలం కాల్చడం వద్దు: వానకాలం పంట ముందు పొలం కాల్చడం వల్ల నేలలోని వానపాములు, సూక్ష్మజీవులు చనిపోతాయని, దీనివల్ల మొక్కకు పోషకాలు అందవని తెలిపారు.
3. నీటి పొదుపు: సాగునీటిని ఆదా చేయాలని, భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.
4. సేంద్రియ వ్యవసాయం: రసాయనాలకు బదులు సేంద్రియ వ్యవసాయం చేయడం మేలని సూచించారు.

మల్యాల మండల వ్యవసాయ అధికారి చంద్రదీపక్ మాట్లాడుతూ, 2026 వానకాలం సీజన్‌లో అధిక లాభం కోసం రైతులు సాంబ మసూరి, తెలంగాణ సోనా, కూనారం వరి-2, జగిత్యాల సన్నాలు, జైశ్రీరామ్, HMT సోనా వంటి సన్నరకం వడ్లను సాగు చేయాలని కోరారు. సన్న వడ్లు పండిస్తే ప్రభుత్వం కొనుగోలు సాఫీగా చేస్తుందని, రైతులు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో AEO అధికారి కె. శ్రీనివాసు, తాటిపెల్లి ఉపసర్పంచ్ లక్ష్మణాచారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా హెల్త్ స్క్రీనింగ్ క్యాంప్ మోప్మా








**మన సమగ్ర ప్రజావాణి మే 22 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** ఈరోజు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా కౌమార బాలికల హెల్త్ స్క్రీనింగ్ క్యాంపు మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ క్యాంపు లోహిమో గ్లోబిన్, షుగర్, హైట్ వెట్ టెస్ట్ లు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ సోమిరెడ్డి కృష్ణారెడ్డి హాజరైన బాలికలకు 6 రకాల పుస్తకాలు అందజేయడం జరిగింది. ఈ సమావేశానికి వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు) మున్సిపల్ కమిషనర్ రవీందర్,ఇంచార్జి సూపరింటెండెంట్ అశోక్, డాక్టర్ నితిన్, డాక్టర్ బాంధవి, మెప్మా టిఎంసి బిక్షపతి గౌడ్ మెప్మా ఆర్పీ లు,ఆశా వర్కర్లు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు హాజరయ్యారు

# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక సమావేశంలో గందరగోళం సర్పంచుల వాకౌట్



**ప్రజావాణి ప్రతినిధి నక్క సునీల్ కుమార్ మే 22:** కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం కొమురం భీం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి జిల్లా అధికారులు, జిల్లాలోని గ్రామాల సర్పంచులు, కాగజ్‌నగర్ మరియు ఆసిఫాబాద్ మున్సిపాలిటీల వార్డు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. సమావేశంలో గ్రామాల సమస్యలను వివరించేందుకు అవకాశం ఇవ్వలేదని సర్పంచులు ఆరోపించారు. అధికారులు తమ విజ్ఞప్తులను వినకుండా మైక్ కట్ చేసి అవమానకరంగా ప్రవర్తించారని మండిపడ్డారు. దీంతో ఆగ్రహానికి గురైన సర్పంచులు సమావేశ మందిరం నుంచి వాకౌట్ చేసి కలెక్టర్ కార్యాలయం ఆవరణలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా డబ్బా గ్రామ సర్పంచ్ సంతోష్ డోంగ్రె మాట్లాడుతూ, ఎన్నికై ఐదు నెలలు గడిచినా గ్రామ పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి నిధులు కూడా విడుదల చేయలేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులకు టైడ్, అన్‌టైడ్ గ్రాంట్ల పేరుతో బిల్లుల చెల్లింపుల్లో తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. అలాగే సర్పంచులకు గౌరవ వేతనాలు కూడా ఇప్పటివరకు అందలేదని, అధికారులు ప్రజాప్రతినిధులను గౌరవించకుండా వివక్షతో వ్యవహరిస్తున్నారని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతమైతే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచుల సత్తా చూపిస్తామని హెచ్చరించారు. సర్పంచుల న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన సర్పంచులు, ఇండిపెండెంట్ సర్పంచులు, ఆసిఫాబాద్ మున్సిపాలిటీ చైర్మన్ మంగ్రె ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

# అంకాళమ్మ వారికి విశేష పూజలు



**నంద్యాల జిల్లా శ్రీశైలం మే 22 (ప్రజావాణి)** లోకకల్యాణం కోసం శ్రీశైలక్షేత్ర గ్రామదేవత అయిన శ్రీ అంకాళమ్మవారికి అభిషేకం, విశేష పూజలను నిర్వహించడం జరిగింది.ప్రతీ శుక్రవారం రోజున శ్రీఅంకాళమ్మవారికి దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) ఈ విశేషపూజ జరిపించబడుతోంది.ఇందులో భాగంగా శ్రీఅంకాళమ్మవారికి అభిషేకం, విశేషఅర్చనలు, పుష్పాలంకరణ,కుంకు మార్చనలు జరిపించబడ్డాయి.కాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం, ప్రధాన ఆలయానికి ఎదురుగాగల రహదారికి చివరలో కుడివైపున ఉత్తరముఖంగా ఉంది.ప్రకృతి శక్తుల యొక్క కళలే గ్రామ దేవతలని దేవీభాగవతంలో చెప్పబడింది.కాగా ఈ ప్రకృతి అంతా ఆదిపరాశక్తి స్వరూపమేనని మన ఆర్షవాఙ్మయం చెబుతోంది.చతుర్భుజాలను కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి, సర్పంలో చుట్టబడిన డమరుకం ఉండగా, ఎడమవైపున పానపాత్ర, త్రిశూలం ఉన్నాయి. కిరీట మకుటం గల ఈ దేవి వస్త్రాలంకృతురాలైనా కర్ణాభరణాలను, కంఠాభరణాలను కలిగి ఉంటుంది.కాగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజ జరిపించబడింది.ఆ తరువాత లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు అనంతరం పంచామృతాభిషేకం, హరిద్రోదకం,కుంకుమోదకం,గంధోదకం, పుష్పోదకం, జలముతో విశేషఅభిషేకం అర్చనలు నిర్వహించబడ్డాయి.

# గిరిజన రైతుల సమస్యలపై డా. కాళేశ్వరరావు పుస్తకావిష్కరణ



**ప్రజావాణి ప్రతినిధి కూనవరం, మండలం మే 22:** పోలవరం జిల్లా కూనవరం మండలం మర్రిగూడెం జెడ్పీహెచ్ఎస్ లో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న డా. ఎం. వి. కాళేశ్వరరావు రచించిన “అగ్రికల్చర్ ఇండెటెడ్‌నెస్ ఆఫ్ ట్రైబల్ ఫార్మర్స్ ఇన్ ఇండియా” పుస్తకాన్ని ఢిల్లీలోని అధ్యయన్ పబ్లిషర్స్ ద్వారా ప్రచురించారు. ఈ పుస్తకాన్ని కాకతీయ విశ్వవిద్యాలయం రిటైర్డ్ ప్రొఫెసర్ కనకాచారి, హైదరాబాద్ ఎంఎల్ఆర్ విద్యాసంస్థల అధినేత మర్రి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గిరిజన రైతులు ఎదుర్కొంటున్న అప్పుల సమస్యలు, వ్యవసాయ ఇబ్బందులు, ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలను పుస్తకంలో సమగ్రంగా వివరించారని కొనియాడారు. భవిష్యత్తులో గిరిజన వ్యవసాయ అభివృద్ధికి ఈ పుస్తకం మార్గదర్శకంగా నిలుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. చలపతిరావు, స్కాలర్స్, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

# నాగారం పాఠశాల లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**కమాన్ పూర్,మన సమగ్ర ప్రజావాణి మే 22.** కమాన్ పూర్ మండలం నాగారం పాఠశాల లో 2000 సంవత్సరం లో 7వ తరగతి చదివిన విద్యార్థులు 26 సంవత్సరాల తరువాత కలుసుకొని వారి గత జ్ఞాపకాలు నెమరు వేసుకొని సంతోషంగా గడిపారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడి వారు చదువుకున్న పాఠశాలలో కలుసుకోవడం చాలా సంతోషం కల్గించినట్లు తెలిపారు.విద్యార్థులు వారికి చదువు చెప్పిన గురువులను ఘనంగా సత్కరించారు. అప్పటి ఉపాధ్యాయులు శ్రీపేరాంబహుదూర్ రంగనాథ్, కానుగంటి శ్రీనివాస్, ముడుతనపల్లి శ్రీనివాస్, ఆవుల రాజయ్య,బండి శంకర్,అనుమాలా లక్ష్మినారాయణ, పూర్ణచందర్,మొదలగు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం నిర్వహించిన విద్యార్థులు అగ్గిమల్ల సతీష్. ఉపసర్పంచ్ వోడ్నాల శ్రీను, కుమార్,రమేశ్,బండి శ్రీను, సంజీవ్,నాగరాజు, రాము,.కవిత, సుమలత,శైలజ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ యూత్ సేవలు మరువరానివి



**కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి మే 22.** చత్రపతి శివాజీ యూత్ సేవలు మరువరానివని కమాన్ పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం రోజున కమాన్ పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ రంగు శ్యామల పెళ్లిరోజు సందర్భంగా నిత్య అంబలి కేంద్రంలో అంబలేని పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం ఛత్రపతి శివాజీ యువసేన అధ్యక్షుడు మల్యాల శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో నిత్య అంబలి పంపిణి చెయ్యడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, ఉపసర్పంచ్ రఫీక్ సోహెల్, మాజీ పాక్స్ చెర్మన్ సుతారి రాజేందర్,మాజీ ఎంపీటీసీ షేవ్వ శంకరయ్య,మల్యాల మహేష్ గౌడ్,సయ్యద్ ఇక్బాల్,యూసఫ్ లల్లూ, కుక్క రవీందర్,వెంగళి రాజయ్య,ఛత్రపతి శివాజీ యువసేన యువసేన వ్యవస్థాపకులు జంగపెల్లి శ్రీనివాస్,మాజీ అధ్యక్షుడు జంగపెల్లి సతీష్,జంగపెల్లి రవి.తదితరులు పాల్గొనడం జరిగింది.

# తప్పుడు సమాచారం ఇస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి



● వడ్లకొండ మహేందర్ గౌడ్.

**పెద్దపెల్లి,మన సమగ్ర ప్రజావాణి మే 22** పెద్దపల్లి జిల్లా రామగుండం ఆర్.ఎఫ్.సీ.ఎల్ ఎన్టిపిసి కంపెనీలు,విద్యాసంస్థల అధికారులు,మండల కార్యాలయ అధికారులు, మున్సిపాలిటీ అధికారులు సమాచార హక్కు చట్టం 2005 కింద గత రెండేళ్లుగా సమాచారం కోరుతున్నప్పటికీ,పలుమార్లు అడిగినా సరైన సమాచారం ఇవ్వకుండా తప్పుడు సమాచారం అందిస్తున్నారని నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూవ్‌మెంట్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ మహేందర్ గౌడ్ ఆరోపించారు.ఈ విషయంపై తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్లు దేశాల భూపాల్,పీ.వి శ్రీనివాసరావులను కలిసి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు.సంబంధిత శాఖలపై పూర్తి విచారణ చేపట్టి,ప్రజలకు ఆర్టీఐ ద్వారా చట్టబద్ధంగా సరైన సమాచారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్ట సాధన కమిటీ రాష్ట్ర కార్యదర్శి కండె సాగర్ పాల్గొన్నారు.

# కార్మికులకు కనీస వేతనాలు ప్రకటిస్తూ జీవో విడుదల చేయడం సంతోషదాయకం

● ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన బొంకూరి కైలాసం



**మన సమగ్ర ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి మే 22** కార్మికులకు భారీ వరం -- జూన్ 1 నుంచి పెరిగిన కనీస వేతనాలు అమలు 1.11 కోట్ల మంది కార్మికులకు లబ్ధి -- తెలంగాణ ప్రభుత్వ చారిత్రాత్మక నిర్ణయం తెలంగాణ రాష్ట్రంలోని 1 కోటి 11 లక్షల మంది కార్మికులకు శుభవార్త అందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాలను పెంచుతున్నట్లు ముఖ్యమంత్రి ఏ . రేవంత్ రెడ్డి ప్రకటించడం సంతోషదాయకమని దళిత బహుజన భవన నిర్మాణ కార్మిక శాఖ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బొంకూరి కైలాసం తెలిపారు. పెంచిన వేతనాలు జూన్ 1, 2026 నుంచి అమల్లోకి వస్తాయని ఆయన పేర్కొన్నారు.దళిత బహుజన భవన నిర్మాణ కార్మిక శాఖ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కార్మిక ఉపాధి శిక్షణ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి లకు కార్మికుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని కార్మికులకు బొంకూరి కైలాసం శుభాకాంక్షలు తెలియజేశారు.రాష్ట్రంలోని కార్మికులను అన్‌స్కిల్డ్, సెమీ స్కిల్డ్, స్కిల్డ్, హైలీ స్కిల్డ్‌గా నాలుగు విభాగాలుగా విభజించి వేతనాల పెంపు చేపట్టినట్లు ఆయన తెలిపారు. అలాగే గతంలో అమలులో ఉన్న అర్బన్,రూరల్ రెండు జోన్ల స్థానంలో మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామీణ ప్రాంతాల ఆధారంగా మూడు జోన్లుగా విభజించి కనీస వేతనాలను నిర్ణయించినట్లు చెప్పారు.

పెరిగిన కనీస వేతనాల ప్రకారం:

అన్‌స్కిల్డ్ కార్మికులకు 12,750 నుంచి 16,000కు

సెమీ స్కిల్డ్ కార్మికులకు 13,592 నుంచి 17,000కు

స్కిల్డ్ కార్మికులకు 13,772 నుంచి 18,500కు

హైలీ స్కిల్డ్ కార్మికులకు 14,607 నుంచి 20,000కు పెంచినట్లు వెల్లడించారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారిగా కార్మికుల సంక్షేమం కోసం ఈ స్థాయిలో వేతన సవరణ చేపట్టినట్లు కైలాసం పేర్కొన్నారు. ద్రవ్యోల్బణం, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల, ఇంటి అద్దెల భారం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు.

ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కార్మిక మరియు గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసి, కార్మిక సంఘాలు, యాజమాన్యాలు, ఇతర భాగస్వామ్య సంస్థలతో విస్తృతంగా చర్చించిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నారని చెప్పారు.విదేశాల్లో నైపుణ్యం కలిగిన కార్మికులకు అధిక డిమాండ్ ఉందని, ముఖ్యంగా గల్ఫ్ మరియు పశ్చిమాసియా దేశాలకు వెళ్లే కార్మికులకు ప్రత్యేక శిక్షణ అందించి, అక్కడి కంపెనీల అవసరాలకు అనుగుణంగా ఉద్యోగ అవకాశాలు కల్పించే చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్మికులు మధ్యవర్తుల మోసాలకు గురికాకుండా ప్రభుత్వం అన్ని విధాల రక్షణ కల్పిస్తుందని స్పష్టం చేశారు.

# బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యునిగా రాజేష్ ఠాకూర్ నియామకం

- రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు క్రాంతి కిరణ్ కి
- కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డికి
- జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు





**జమ్మికుంట మే 22 ( ప్రజావాణి)** భారతీయ జనతా పార్టీ (బిజెపి) తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యుడిగా కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణానికి చెందిన రాజేష్ ఠాకూర్ నియమితులయ్యారు ఈ సందర్భంగా ఆయన పార్టీ రాష్ట్ర, జిల్లా అగ్రనాయకత్వానికి తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై నమ్మకంతో ఈ కీలక బాధ్యతను అప్పగించినందుకుబీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు కి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ కిరాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు క్రాంతి కిరణ్ కి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డికి జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజుకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు ప్రకటించారు. ఈ సందర్భంగా రాజేష్ ఠాకూర్ మాట్లాడుతూ అగ్ర నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి ఎస్సీ సామాజికవర్గ సంక్షేమానికి శాయశక్తులా కృషి చేస్తానని చెప్పారు. నిరంతరం ప్రజల్లో ఉంటూ, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ పార్టీ అభివృద్ధికి కట్టుబడి ఉంటానని ఆయన పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు

# మేరు మహిళలకు కుట్టు మిషన్లలో తొలి ప్రాధాన్యత కల్పించాలి...

● ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యకు మేరు సంఘం వినతి పత్రం.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 22** టైలరింగ్ వృత్తినే ప్రధాన జీవ నాధారంగా చేసుకుని కుటుంబాలను పోషిస్తున్న మేరు కుల మహిళలకు ప్రజా పాలన ప్రభుత్వం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న “స్వింగ్ , కుట్టు మిషన్ టు ఉమెన్” పథకంలో తొలి ప్రాధాన్యత కల్పించాలని యాదాద్రి భువనగిరి జిల్లా మేరు సంఘం నాయకులు శుక్రవారం రోజు ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్యను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతి నియోజక వర్గానికి వెయ్యి చొప్పున బీసీ మహిళలకు కుట్టు మిషన్లు మంజూరు చేస్తున్న నేపథ్యంలో,నిజంగా టైలరింగ్ వృత్తి పైనే ఆధార పడి జీవిస్తున్న మేరు కుల మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.అలాగే మేరు కులానికి చెందిన అనేక కుటుంబాలు తరతరాలుగా టైలరింగ్ వృత్తి నే ఆధారంగా చేసుకుని జీవిస్తున్నాయని తెలిపారు. మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించేందుకు ప్రభుత్వం అందిస్తున్న కుట్టు మిషన్లు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. అర్హులైన మహిళలకు పారదర్శకంగా పథకం అమలు చేసి న్యాయం చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా మేరు కుల మహిళలకు టైలరింగ్ ప్రధాన జీవ నాధారమని , వారికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో విప్ బీర్ల అయిలయ్యతో పాటు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంత్ సమస్యపై సానుకూలంగా స్పందించి , ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పీఆర్వో గా పని చేస్తున్న ఆదిమూలం సురేష్ కూడా మేరు కుల బిడ్డనే కావున తప్పకుండా మిషన్ల పంపిణీ లో మీకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని బీర్ల అయిలయ్య సంఘం నాయకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా మేరు సంఘం అధ్యక్షులు కాటారం భాస్కర్ , గౌరవ అధ్యక్షులు బొడ్డు సత్య నారాయణ , తుర్కపల్లి మండల మేరు సంఘం అధ్యక్షులు ప్రభుత్వ విప్ పిఆర్వో ఆదిమూలం సురేష్ , ప్రధాన కార్యదర్శి కొట్టూరి రాజమల్లప్ప , కోశాధికారి కొత్త భాస్కర్ , ఉపాధ్యక్షులు కొత్త అంజనేయులు తదితర సంఘ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లను పరిశీలించిన ప్రభుత్వ విప్...

● ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 22** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచ్చేస్తున్న సందర్భంగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య శుక్రవారం రోజు పర్యటన ఏర్పాట్లను జిల్లా నాయకులతో కలిసి క్షుణ్ణంగా పరిశీలించారు.ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా సాగేందుకు అధికారులు చేపట్టిన ఏర్పాట్లపై సమగ్రంగా సమీక్ష నిర్వహించిన విప్ బీర్ల అయిలయ్య , యాదగిరిగుట్ట టెంపుల్ సిటీ పరిసరాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు , భద్రతా చర్యలు , పారిశుధ్య నిర్వహణ , ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలను దగ్గరుండి స్వయంగా పరిశీలించారు.ముఖ్యమంత్రి రాక సందర్భంగా ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌ను సందర్శించి , అక్కడ చేపట్టిన సదు పాయాలను పరిశీలించారు. హెలిప్యాడ్ వద్ద భద్రతా ఏర్పాట్లు , వాహనాల పార్కింగ్ , ప్రజల రాక పోకలకు సంబంధించిన మార్గ దర్శకాలను అధికారులతో చర్చించి అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయడానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని , ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా అన్ని చర్యలు తీసు కోవాలని సూచించారు. యాదగిరిగుట్టకు ముఖ్య మంత్రి రాకతో టెంపుల్ సిటీ అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో సంబంధిత శాఖల అధికారులు , ప్రజా ప్రతినిధులు , పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాను రోల్ మోడల్ జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమిష్టిగా కృషి చేయాలి

- భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్
- అధికారుల -- ప్రజాప్రతినిధుల సమన్వయంతోనే ప్రజా పాలన విజయవంతం
- కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు
- అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ఫలాలు అందాలి.
- పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు
- ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో మరింత అవగాహన పెంచాలి.
- ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య
- ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సమావేశం ఘనంగా నిర్వహణ.









**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (మే 22):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం క్లబ్‌లో జిల్లా స్థాయి సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్ అధ్యక్షత వహించగా, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దొడ్డ కిరణ్ మిత్ర, భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో కలిసి వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన, సంక్షేమ, అభివృద్ధి ప్రదర్శన స్టాల్స్‌ను పరిశీలించారు. ఆయా శాఖలు అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలు, ప్రజలకు అందిస్తున్న సేవలు, క్షేత్రస్థాయిలో చేపడుతున్న కార్యక్రమాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల జిల్లా అధికారులు తమ శాఖల ద్వారా అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ప్రగతి నివేదికలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో చేపట్టిన కార్యక్రమాలు, ప్రత్యేక డ్రైవ్‌లు, పారిశుధ్య కార్యక్రమాలు, ఆరోగ్య శిబిరాలు, అవగాహన సదస్సులు, ప్రజా సమస్యల పరిష్కార చర్యలపై సమగ్రంగా వివరించారు.

జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు పారదర్శక పాలన అందించాలనే లక్ష్యంతో ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. కార్యక్రమం ప్రారంభ దశలో జిల్లాలోని సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, కార్పొరేటర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. గ్రామాలు, వార్డుల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలు, సంక్షేమ వారోత్సవాలు, ఆరోగ్య శిబిరాలు విస్తృత స్థాయిలో చేపట్టినట్లు తెలిపారు. గ్రామపంచాయతీలు, మండలాలు, మున్సిపాలిటీల స్థాయిలో అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తూ ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేస్తున్నాయని అన్నారు . అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు సమిష్టిగా పని చేస్తే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను రోల్ మోడల్ జిల్లాగా తీర్చిదిద్దవచ్చన్నారు. ప్రతి శాఖ బాధ్యతాయుతంగా పనిచేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరవేయాలని సూచించారు.

కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రజలకు ప్రభుత్వాన్ని మరింత చేరువ చేసే గొప్ప కార్యక్రమమన్నారు. ఏ ప్రభుత్వం అయినా తమ విధానాలు, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాలంటే ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు అంకితభావంతో పని చేస్తే గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ప్రతి శాఖ తమ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తే ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని తెలిపారు. గ్రామస్థాయిలో ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా వివిధ శాఖల, ప్రజా ప్రతినిధుల పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవలపై స్పష్టమైన అవగాహన ఏర్పడిందన్నారు. జూన్ 12న నిర్వహించనున్న ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక ముగింపు ఉత్సవాలను జిల్లావ్యాప్తంగా పండుగ వాతావరణంలో నిర్వహించాలని సూచించారు.

పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేద కుటుంబానికి చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. మహాలక్ష్మి పథకం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలను ప్రజలకు సమర్థవంతంగా అందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో నిర్వహిస్తున్న కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడమే ప్రధాన లక్ష్యమన్నారు. జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకుండా నిరంతర పర్యవేక్షణతో పని చేయాలని సూచించారు. రాష్ట్రంలోనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను ఆదర్శ జిల్లాగా నిలిపేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. అయితే ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో మరింత అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పథకాలు ప్రజలకు మరింత చేరువ అవుతున్నాయని అన్నారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయని విధంగా తెలంగాణ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పలు పథకాలు అమలు చేస్తోందన్నారు. ఈ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా పని చేయాలని సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ మాట్లాడుతూ ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా చేపట్టిన కార్యక్రమాలు గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి ఎంతో దోహదపడుతున్నాయని అన్నారు. కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 65 డివిజన్లలో పారిశుద్ధ్య కార్యక్రమాలతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. గిరిజన జిల్లా అభివృద్ధిలో అన్ని శాఖల భాగస్వామ్యం అవసరమని, శాఖల సమన్వయంతోనే ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందన్నారు. అనంతరం సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం ఆర్డీవో మధు, అన్ని శాఖల జిల్లా అధికారులు, సర్పంచులు,వార్డు మెంబర్లు,ప్రజా ప్రతినిధులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏఎల్‌పి మైన్ లో మంచినీటి కటకట

- 5 వేల మంది కార్మికులు తీవ్ర ఇబ్బందులు
- తక్షణమే చర్యలు తీసుకోకపోతే ఆందోళనలు బిజెపి నాయకుడు హెచ్చరిక



**మంథని నియోజక వర్గం, మే 22, ప్రజావాణి:** రామగిరి మండలంలోని సింగరేణి ఏఎల్‌పి అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్ట్ మైన్ లో కార్మికులు తీవ్ర మంచినీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని బిజెపి నాయకులు, ఎంపిటిసి ఫోరం మాజీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ ఆరోపించారు. దేశంలోనే అతిపెద్ద యాంత్రీకృత భూగర్భ గనులలో ఒకటైన ఏఎల్‌పి మైన్ లో వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినప్పటికి కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో యాజమాన్యం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఏఎల్‌పి మైన్ దేశంలోనే అతిపెద్ద యాంత్రీకృత భూగర్భ గనులలో ఒకటిగా గుర్తింపు పొందింది. మైన్ లో సుమారు 3 వేల మంది శాశ్వత కార్మికులు, 2 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు ఆరు షిఫ్టులలో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం 46 డిగ్రీల తీవ్ర ఎండల్లో కార్మికులు పని చేస్తున్నప్పటికి తాగేందుకు సరిపడా మంచినీరు అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మంచినీటి సరఫరా కోసం ఆటో ద్వారా నీటిని తెప్పించే పరిస్థితి నెలకొందని, క్యాంటిన్‌లో కూడా తాగేందుకు నీరు లేదని, బాత్రూముల్లో సైతం నీటి కొరత తీవ్రంగా ఉందని పేర్కొన్నారు. మహిళా కార్మికులు కూడా విధులు నిర్వహిస్తున్న ఈ మైన్ లో నీటి సమస్య మరింత ఇబ్బందికరంగా మారిందన్నారు. తాగునీరు, పారిశుద్ధ్య సదుపాయాలు లేకపోవడం వల్ల మహిళా కార్మికులు ప్రత్యేకంగా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. వేసవి తీవ్రత అధికంగా ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో కార్మికుల ఆరోగ్య భద్రతను దృష్టిలో పెట్టుకొని తక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమస్యను పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి స్పందన లేకపోవడం యాజమాన్యం నిర్లక్ష్య ధోరణికి నిదర్శనమని విమర్శించారు. భూగర్భ గనుల్లో పని చేసే కార్మికులకు తాగునీరు అత్యవసరమని, ఎండదెబ్బ తగిలి ఎవరైనా అస్వస్థతకు గురైతే పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని హెచ్చరించారు. గనిలోకి దిగే ప్రతి కార్మికుడికి తగినంత మంచినీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం యాజమాన్యం బాధ్యత అని పేర్కొన్నారు. కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న అధికారుల నిర్లక్ష్యంపై సింగరేణి సిఎండి, డైరెక్టర్ పర్సనల్ కు ఫిర్యాదు చేస్తామని మొలుమూరి శ్రీనివాస్ తెలిపారు. తాగునీటి సమస్యపై వెంటనే విజిలెన్స్ విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే వారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. సమస్యను తక్షణమే పరిష్కరించకపోతే కార్మికులతో కలిసి పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించిన భువనగిరి ఎమ్మెల్యే...

- కుంభం అనిల్ కుమార్ రెడ్డి.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 22:** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక ఎస్ ఎల్ ఎన్ ఎస్ కళాశాల మైదానం లో హోటల్ చాలుక్య గ్రాండ్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్స వానికి భువనగిరి నియోజక వర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు యువతలో క్రమశిక్షణ , జట్టు భావన , నాయకత్వ లక్షణాలను పెంపొందించడం తో పాటు శారీరక , మానసిక దృఢత్వాన్ని కూడా పెంచు తాయని తెలిపారు. యువత క్రీడల్లో చురుకుగా పాల్గొని తమ ప్రతిభను చాటు కోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ అవేస్ చిస్తీ , మున్సిపల్ ఛైర్మెన్ తంగళ్లపల్లి శ్రీవాణి , పట్టణ కౌన్సిలర్లు , ప్రజాప్రతినిధులు , స్థానిక నాయకులు పలువురు క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు.



**కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి మే 22.** కమాన్ పూర్ మండల కేంద్రంలో గల మండల పరిషత్ కార్యాలయంలో దళిత పితామహుడు భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలను శుక్రవారం నిర్వహించారు. భాగ్య రెడ్డి వర్మ జయంతి వేడుకలను కమాన్ పూర్ మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. భాగ్యరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. అంటరానితనం నిర్మూలన పట్ల ఆయన ఉద్యమాన్ని నడిపించడం జరిగిందని పేర్కొన్నారు. మద్యపానం నిషేధం, బాల్యవివాహాలను రద్దు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ, జూలపల్లి మాజీ ఎంపీటీసీ శవ్వ శంకరయ్య, సీనియర్ అసిస్టెంట్ వంశీ కృష్ణ, ఏపీఓ లావణ్య, జూనియర్ సహాయకులు శ్రీలత, టైపిస్టు సుజాత, కంప్యూటర్ ఆపరేటర్లు సుమన్, సంధ్య కమాన్ పూర్ గ్రామ పంచాయతీ కారొబార్లు, నాయకులు ఇక్బాల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నవధాన్యాల అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ విరుపాక్షి మారెమ్మ



**మన ప్రజావాణి పుంగనూరు, మే 22:** అన్నమయ్య జిల్లా పుంగనూరు పట్టణంలోని ప్రైవేటు బస్టాండ్ సమీపంలో వెలసియున్న శ్రీ విరుపాక్షి మారెమ్మ ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అమ్మవారిని నవధాన్యాలతో విశేషంగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. వివిధ రకాల ధాన్యాలతో చేసిన అలంకరణ భక్తులను ఆకట్టుకుంది. శుక్రవారం కావడంతో ఉదయం నుంచే మహిళా భక్తులు ఆలయానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యంగా రాహుకాల పూజా కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కొబ్బరికాయలు కొట్టి, కుంకుమార్చనలు చేసి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోగా, అమ్మవారి నవధాన్యాల అలంకరణ ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పింది. భక్తులు అమ్మవారి ఆశీస్సులు పొందుతూ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

# శుక్రవారం వైభవంగా వైష్ణవి దేవి ప్రత్యేక పూజలు



**మన ప్రజావాణి చౌడేపల్లి, మే 22:** అన్నమయ్య జిల్లా చౌడేపల్లి మండలం పుదీపట్ల గ్రామంలో వెలిసిన స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో జ్యేష్ఠ మాసం శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకురాలు శ్రావణి ఉదయం వేళ అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు చేసి, అభయాంజనేయ స్వామి, నాగభైరవ స్వాములకు పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. చౌడేపల్లి, పుంగనూరు మరియు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమానికి పుంగనూరుకు చెందిన గౌరీ శంకర్, ఆయన ధర్మపత్ని పుష్పలత ఉభయదారులుగా వ్యవహరించారు. ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి సేవలందించారు.

# దేవాదాయ దర్మదయ మంత్రివర్యులతో మర్యాదపూర్వక భేటీ అయిన చిన్నా రాయల్



**మన ప్రజావాణి పుంగనూరు, మే 22** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిను పుంగనూరు నియోజక వర్గ ఇన్‌ఛార్జ్ సిరివేలు గంగాధర్ (చిన్నా రాయల్) మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ భేటీ సందర్భంగా పుంగనూరు నియోజకవర్గ పరిధిలోని పలు దేవాలయాల అభివృద్ధి, భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలు, ఆలయాల పరిపాలనకు సంబంధించిన అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు సమాచారం. అదేవిధంగా త్వరలో చేపట్టనున్న దేవాలయాల నామినేటెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియపై కూడా మంత్రి వివరాలు తెలియజేసినట్లు తెలిసింది. నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, భక్తులకు మెరుగైన సేవలు అందేలా చర్యలు కొనసాగుతున్నాయని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ఈ భేటీ రాజకీయ, ఆధ్యాత్మిక వర్గాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది.

# తాగునీటికి తపిస్తున్న మూగజీవాలు

- వేసవి తాపం తీరని దాహం



**మంథని నియోజక వర్గం, మే 22, ప్రజావాణి:** ప్రభుత్వం మూగజీవులకు ఒక లక్ష్యంతో పథకాలను ప్రవేశ పెడితే, క్షేత్రస్థాయిలో దానిని అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు. దీంతో ఆ ఆశయానికి తూట్లు పొడుస్తోంది. వేసవి తీవ్రత దృష్ట్యా అడవిలోని అలాగే గ్రామాల సమీపంలోని మూగజీవాల దాహార్తి తీర్చడానికి ఉపాధి హామీ పథకం కింద ఏర్పాటు చేసిన నీటి తొట్టెలు నేడు నిరుపయోగంగా మారాయి. పెద్దపల్లి జిల్లాలోని పలు మండలాల్లో ఉన్న గ్రామ పరిసర ప్రాంతాల్లో పశువుల కోసం ఏర్పాటు చేసిన నీటి కొళాయిల పరిస్థితి ప్రస్తుతం అత్యంత అధ్వానంగా మారింది. లక్షల రూపాయల వ్యయంతో వీటిని నిర్మించినప్పటికీ, నిర్వహణను గాలికొదిలేయడంతో ఇవి కేవలం సిమెంట్ కట్టడాలుగానే మిగిలిపోయాయి. దీంతో ఎక్కడ ఒక్క చుక్క నీరు కూడా లేక వెలవెలబోతున్నాయి. ప్రస్తుతం ఎండలు మండుతుండటంతో భానుడి ప్రతాపానికి కుంటలు,వాగులు ఎండిపోయాయి. అడవి నుంచి వచ్చే మూగజీవాలు, మేతకు వెళ్లే పశువులు తాగునీరు దొరక్క అల్లాడిపోతున్నాయి. నీటి కోసం కిలోమీటర్ల మేర వెతుకులాట తప్పడం లేదని పశువుల కాపరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోకముందే అధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు. నోరు లేని మూగ జీవాల దాహార్తిని గుర్తించి, అధికారులు తక్షణమే చర్యలు చేపట్టి మూగజీవాల కోసం నిర్మించిన వాటర్ ట్యాంకుల్లో నీరు నింపాలని, పలువురు డిమాండ్ చేస్తున్నారు.

శనివారం, మే 23, 2026

మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ



# రైతులకు అందుబాటులో జీలుగు విత్తనాలు

- మండల వ్యవసాయ అధికారి నవ్య



**మంథని నియోజక వర్గం, మే 22, ప్రజావాణి:** రైతులకు పంపిణీ చేయడానికి జీలుగ విత్తనాలు వ్యవసాయ శాఖ కార్యాలయంలో సిద్ధంగా ఉన్నాయని ఏవో నవ్య ఒక ప్రకటనలో తెలిపారు. జీలుగు విత్తనాలు కావలసిన రైతులు తమ ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ బుక్కు తో వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. 50 క్వింటాళ్ల జీలుగు విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. 50 శాతం సబ్సిడీతో విత్తనాలు అందజేస్తామని అన్నారు.ద

# ఎస్సై బి శ్రీకాంత్ గౌడ్ ని సన్మానించిన గిరిజన నాయకులు



**గరిడేపల్లి ప్రజావాణి మే 22:** గరిడేపల్లి ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ ని గిరిజన నాయకుడు మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు హుజుర్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుగులోతు నీలా హేమ్లా నాయక్ గిరిజన తలపాక మరియు శాలవాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నీలా హేమ్లా నాయక్ మాట్లాడుతూ ఎస్సై శ్రీకాంత్ గౌడ్ గరిడేపల్లి మండల ప్రజలకు మంచి సేవ చేయాలని అతను కోరినారు. ఇట్టి సమావేశానికి ఎల్ హెచ్ పి ఎస్ జాతీయ కమిటీ అధికార ప్రతినిధి బానోతు వెంకట్రాం నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు గూగుల్ సందీప్ నాయక్. రాంబాబు నాయక్ నాగు నాయక్ బాలు నాయక్ ఫుల్యా నాయక్ రవీందర్ విద్యా కమిటీ చైర్మన్ కోటయ్య మాజీ నీటి సంఘం డైరెక్టర్ వెంకట్రావు నాయక్ మాజీ వార్డ్ నెంబర్ శీను నాయక్ పాల డైరీ రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి జమ్మికుంటకు ధాన్యం అమ్మకానికి వచ్చిన రైతులకు అండగా ఉంటాం

- మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్
- రైతులకు అండగా నిలువని కాంగ్రెస్ ప్రభుత్వం
- రైతులను పట్టించుకోనిఅక్కడ ఉన్నటువంటి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ





**జమ్మికుంట మే 22 (ప్రజావాణి)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం చల్లగరిగ కు చెందినటువంటి రైతులు ఐకెపి సెంటర్లో వారిధన్యం కొనుగోలు చేయక ఇబ్బందులు పడుతూ మూడురోజుల నుండి జమ్మికుంటకు ధాన్యం అమ్మకానికి తీసుకువచ్చారని తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ స్థానిక శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి స్థానిక మిల్లర్లు కుమట్లాడుతామని తెలుపుతూ అక్కడ ఉన్నటువంటి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ మీ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులకు అన్నివిధాలుగా అండగా ఉండాల్సిన మీరు మీ ప్రభుత్వం కనీసం ఐకెపి సెంటర్లు పరిశీలించకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు ఇకనైనా మీరు మేల్కొని రైతులకు సహకరించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ తదితరులు పాల్గొన్నారు

# మాజీ మంత్రి సీనియర్ ఎమ్మెల్యే గౌతు శివాజీ జన్మదినంతో పాటు

- పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష-భర్త వెంకన్న చౌదరిల వివాహ వార్షికోత్సవం ఘనంగా ఘనంగా జరిగింది ..
- రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.
- సర్కారు ఆసుపత్రిలోని రోగులకు రొట్టెలు, పండ్లు పంచారు.
- అన్నా క్యాంటీన్ కి వచ్చిన వారందరికి ఉచిత బోజన అందించారు.









**పలాస ప్రజావాణి ప్రతినిధి** మాజీ మంత్రి గౌతు శ్యామసుందర శివాజీ విజయ లక్ష్మి ల వివాహ ము అలాగే పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష వివాహ వేడుకలు పలాస లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలుచోట్ల వినూత్న సేవా కార్యక్రమాలను చేపట్టారు.రామాలయంలో ప్రత్యేక పూజలు – అన్నదానం వేడుకల్లో భాగంగా స్థానిక రామాలయంలో టిడిపి నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు, ప్రజలకు భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.అన్నా క్యాంటీన్‌లో కేక్ కటింగ్, ఉచిత భోజనాలు అనంతరం స్థానిక అన్నా క్యాంటీన్ వద్ద నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి, ఒకరికొకరు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా అన్నా క్యాంటీన్‌కు వచ్చిన వారందరికీ ఉచితంగా భోజన వసతి కల్పించి, అన్నదానం చేశారు.ప్రభుత్వాసుపత్రిలో పండ్లు, రొట్టెల పంపిణీ సేవా దృక్పథంతో సాగిన ఈ వేడుకల్లో భాగంగా, నాయకులు స్థానిక ప్రభుత్వాసుపత్రిని సందర్శించారు. అక్కడ చికిత్స పొందుతున్న రోగులకు, వారి సహాయకులకు రొట్టెలు, పండ్లను పంపిణీ చేసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ సేవా కార్యక్రమాల్లో టిడిపి ప్రముఖ నాయకులు పిరికర్ల విఠల్ రావు, మల్లా శ్రీనివాస్, బడ్డ నాగరాజు, లోడగల కామేశ్వరరావు, సూర్యనారాయణ, గాలి క్రిష్ణారావు, చిన్ని, క్రిష్ణమూర్తి, డి. నర్సింహులు, కె. నర్సింహులు, సత్యం, రామక్రిష్ణ, ఆత్మారావు, జగదీష్‌లతో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# రవీంద్రభారతిలో రాష్ట్ర స్థాయి ఎక్సలెన్సీ అవార్డు అందుకున్న ఉపాధ్యాయుడు వీరశేఖర్

- పురస్కారం అందజేసిన మాజీ గవర్నర్ దత్తాత్రేయ, త్రిపుర మాజీ చీఫ్ సెక్రటరీ వెంకటేశ్వర్లు,



**ప్రజావాణి మిర్యాలగూడ మే 22:** నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం వెంకటాద్రి పాలెం గ్రామంలో సామాన్య నిరుపేద కుటుంబంలో జన్మించిన మచ్చలకూరి వీరశేఖర్ ఉస్మానియా యూనివర్సిటీలో ఎకనామిక్స్ మరియు సోషియాలజీ లో రెండు పోస్ట్ గ్రాడ్యుయేషన్లు పూర్తి చేసి వేములపల్లి మండలం సల్కనూర్ గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ ఉషోదయపు పల్లె ప్రకృతి అనే సంస్థ స్థాపించి ఆ వేదిక ద్వారా ఆరోగ్యం వ్యాయామం పై చైతన్యం కలిగిస్తున్నారు గ్రామంలోని తన స్నేహితుల ద్వారా పల్లె అందాలు వీక్షిస్తూ వ్యాయామం డాన్స్ మరియు యోగ జీవన నియమాలు పాటించే విధంగా అవగాహన కల్పిస్తున్నారు ప్రతి ఉదయం జరిగే ఈ కార్యక్రమాన్ని సోషల్ మీడియా ద్వారా అనేక గ్రామాలలో యువత వీక్షించి ప్రేరణ పొంది ఆరోగ్య భారత నిర్మాణంలో నేటి యువత భాగస్వాములు అవుతున్నారన్నారు ఉపాధ్యాయులు వీరశేఖర్, ప్రారంభించిన ఈ కార్యక్రమం చుట్టుపక్కల గ్రామాలలో విస్తరించి కొన్ని శాఖలుగా ఏర్పడిందన్నారు గ్రామాలలో జరుగుతున్న ఉషోదయం పల్లె ప్రకృతి కార్యక్రమాన్ని సోషల్ మీడియా ద్వారా వీక్షించిన ఫౌండేషన్ సభ్యులు ఆరోగ్యం యోగవైపు గ్రామ యువతకు శిక్షణ ఇస్తున్న ఉపాధ్యాయులు వీరశేఖర్, కు మాజీ గవర్నర్ దత్తాత్రేయ ,చేతుల మీదుగా రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్రస్థాయి ఎక్సలెన్స్ అవార్డు తో సత్కరించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ ప్రవీణ్ కుమార్ ,హిమాచల్ ప్రదేశ్ మాజీ గవర్నర్ దత్తాత్రేయతో పాటు త్రిపుర మాజీ చీఫ్ సెక్రటరీ వెంకటేశ్వర్లు,మరియు సినీ దర్శకులు గాయకులు మను. సినీ నటులు కవిత. సర్కిల్ ఇన్స్పెక్టర్ సైదులు గౌడ్,ఏడుకొండలు ,మరియు జర్నలిస్ట్ షేక్ ఆరిఫ్, ఉపాధ్యాయులు నీలం శేఖర్, సత్తయ్య,మచ్చ వెంకటేశ్వర్లు, సైదా హుస్సేన్ ,గోవర్ధన్ చారి, జేఎల్ఎం రాగ్య నాయక్, వ్యాయామ నిపుణులు రాఘవ, మాజీ సర్పంచ్ అశోక్ రెడ్డి, తెలంగాణ మీసేవ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రమావత్ రాజా, వెంకటాద్రిపాలెం గ్రామ యువత హేమంత్ ,నాగభూషణం, పాల్గొన్నారు. వెంకటాద్రిపాలెం గ్రామ ప్రజలు యువత రాజకీయ నాయకులు తమ గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు శేఖర్, కు రవీంద్రభారతిలో రాష్ట్రస్థాయి ఎక్సలెన్స్ అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గ్రామంలో సన్మానించి శుభాకాంక్షలు తెలియ చేశారు.

# వేసవిలో మూగజీవాల కష్టాలు...!

- జీవాలను పట్టించుకునే నాధుడే లేడు.
- ఎండ దెబ్బకు మనుషులే అల్లాడుతుండ్రు.. జీవాల పరిస్థితి ఏంటి.







**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 22** ప్రభుత్వం మూగజీవు లకు ఒక లక్ష్యంతో పథకాలను ప్రవేశ పెడితే, క్షేత్రస్థాయిలో దానిని అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు. దీంతో ఆ ఆశయానికి తూట్లు పొడుస్తుంది. వేసవి తీవ్రత దృష్ట్యా అడవిలోని , గ్రామాల సమీపంలోని మూగ జీవాల దాహార్తి తీర్చడానికి ఉపాధి హామీ పథకం కింద ఏర్పాటు చేసిన నీటి తొట్టెలు నేడు నిరుప యోగంగా మారాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలోని పలు మండలాల్లో ఉన్న గ్రామ పరిసర ప్రాంతాల్లో పశు వుల కోసం ఏర్పాటు చేసిన నీటి కొళాయిల పరిస్థితి ప్రస్తుతం అత్యంత అధ్వానంగా మారింది. లక్షల రూపాయల వ్యయంతో వీటిని నిర్మించినప్పటికీ , నిర్వహణను గాలికొది లేయడంతో ఇవి కేవలం సిమెంట్ కట్టడాలుగానే మిగిలిపోయాయి. దీంతో ఎక్కడ ఒక్క చుక్క నీరు కూడా లేక వెలవెలబోతున్నాయి. మూగ జీవాలు ప్రస్తుతం ఎండలు మండు తుండటంతో భానుడి ప్రతాపానికి గుంటలు , వాగులు ఎండి పోయాయి. అడవి నుంచి వచ్చే మూగజీవాలు , మేతకు వెళ్లే పశువులు తాగునీరు దొరక్క అల్లాడిపోతున్నాయి. నీటి కోసం కిలోమీటర్ల మేర వెతుకులాట తప్పడం లేదని పశువుల కాపరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ లక్ష్యం నీరుగారి పోకముందే అధికారులు స్పందించాలని స్థానికులు కోరు తున్నారు. నోరు లేని జీవాల దాహార్తిని గుర్తించి , అధికారులు తక్షణమే చర్యలు చేపట్టి మూగజీవాల కోసం నిర్మించిన వాటర్ ట్యాంకుల్లో నీరు నింపాలని , పలువురు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# జన్మదినాన్ని సేవ కార్యక్రమంగా మార్చిన సింగరేణి కార్మికురాలు రజిత

**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి మే 22 :** రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ సహకారంతో ఆర్జీ త్రీ ఏరియా ఓసీపీ టూ మైన్‌లో జనరల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న మహిళా సింగరేణి కార్మికురాలు సింగరవేణి రజిత తన పుట్టినరోజు సందర్భంగా నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు.సాధారణంగా పుట్టినరోజులు ఆర్భాటంగా జరుపుకునే ఈరోజుల్లో మహిళా కార్మికురాలు తన ఆనందాన్ని పేద కుటుంబాలతో పంచుకోవడం అభినందనీయ మని గ్రామ ప్రజలు కొనియాడారు. సేవలోనే నిజమైన సంతోషం ఉంది అనే సందేశాన్ని తన సేవా కార్యక్రమం ద్వారా చాటి చెప్పారు.ఈ సందర్భంగా సింగరవేణి రజిత మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉచిత కంటి ఆపరేషన్లు, మెడికల్ క్యాంపులు,పేదలకు అందిస్తున్న సహాయం సమాజానికి ఎంతో ఉపయోగపడుతున్నాయి.నా స్నేహితురాలు,లయన్స్ క్లబ్ అడ్మిని స్ట్రేటర్ మర్రి శరణ్య ద్వారా లయన్స్ క్లబ్ వారిని సంప్రదించి నా పుట్టినరోజున ఇలాంటి సేవా కార్యక్రమం నిర్వహించడం నాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందనీ అలాగే భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి ఇది నాకు ప్రేరణగా నిలుస్తుందని తెలిపారు. అలాగే సహకరించిన తన స్నేహితురాళ్లకు,లయన్స్ క్లబ్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు మేకల మారుతి మాట్లాడుతూ.. సింగరేణి మహిళా కార్మికులు ఉద్యోగ బాధ్యతలతో పాటు సమాజ సేవలోనూ ముందుండటం అభినందనీయం. మహిళలు సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం ద్వారా సమాజంలో మరింత మంచి మార్పు వస్తుంది. లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ పేద ప్రజల సంక్షేమానికి అంకితభావంతో పని చేస్తుంది అని పేర్కొన్నారు.అలాగే మహిళల చేతుల్లో సేవా భావం ఉంటే సమాజంలో మానవత్వం మరింత బలపడుతుంది అనే గొప్ప సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ,క్లబ్ డైరెక్టర్ గంట వెంకటరమణ రెడ్డి,డా.శరణ్య యాదవ్,మర్రి శరణ్య ,కొట్టే స్వామి,సింగరేణి మహిళా కార్మికులు బండెల కీర్తన, చాటకొల్ల ఝాన్సీ, కచ్చకాయల నాగ ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు.







# పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలి....సిఐటియు..



**నంద్యాల జిల్లా శ్రీశైలం ప్రాజెక్టు మే 22 ( ప్రజావాణి ):** కేంద్ర ప్రభుత్వము పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలని సిఐటియు నాయకులు. డిమాండ్ చేశారు. శు క్రవారం రోజున శ్రీశైలం మండలం సున్నిపెంట గ్రామంలో సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సిఐటియు ఆఫీసు దగ్గర డీజిల్ లేని ఆటో లాగుతూ నిరసన తెలియజేశారు ఈ కార్యక్రమానికి సిఐటియు శ్రీశైలం మండల అధ్యక్షులు దర్శనం నాగరాజు అధ్యక్షత వహించారు .ఈ కార్యక్రమం ఉద్దేశించి .సిఐటియు జిల్లా కమిటీ .సభ్యులు .మునిపాటి చిన్న మారెన్న. మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం అమెరికా ఇరాన్ ల మధ్య జరుగుతున్న యుద్ధ ప్రభావం మన దేశంపై ఉందని చెప్తూ ఐదు రాష్ట్రాల ఎన్నికల అనంతరం హఠత్తుగా యుద్ధ ప్రభావం తీవ్రంగా ఉండబోతుందని ప్రజలందరూ పొదుపు పాటించాలని పాఠాలు చెబుతూ మరోవైపు పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెంచుతూ సామాన్యులపై మోయలేని బారాల మోపడం ఎంతవరకు సమంజసం మనీ అంతర్జాతీయ మార్కెట్లో.క్రూడ్‌ఆయిల్ ధరలు తగ్గినప్పుడు వినియో దారులకు ఎందుకు తగ్గించడం లేదని. వారు ప్రశ్నించారు .యుద్ధ సమయంలో ఇరాన్ రష్యా దేశాలు మన దేశానికి ఎటువంటి షరతులు లేకుండా తక్కువ ధరకు ముడిచేమురు సరఫరా చేశాయని అయితే రష్యా ఇరాన్ వద్ద పెట్రోల్ డీజిల్ కొనుగోలు చేయొద్దని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆంక్షలు విధిస్తే సామంత రాజు లాగా కిక్కురు మనకుండా అమలు చేస్తున్నారు. బిజెపి మేధావులు ప్రశ్నించే వారిని దేశద్రోహులుగా ముద్ర వేస్తున్నారని వారు దేశభక్తులే అయితే సామాన్యులపై ఎందుకు బారాల మోపుతున్నారు అని అన్నారు డీజిల్ పెట్రోల్ గ్యాస్ పెరుగుదలతో అన్ని రకాల నిత్యవసర వస్తువులు ధాన్యము ఉప్పు పప్పు తదితర వాటిపై రవాణా చార్జీలు తిరిగి ప్రజల పైన విపరితమైన భారాలు పడతాయని ధరలకు పెరుగుదల అనుగుణంగా ఉద్యోగులకు స్కీం వర్కర్స్ కు మున్సిపల్ కాంట్రాక్ట్ వర్కర్స్ కు హౌసోర్సింగ్ వర్కర్స్ కు వేతనాలు పెరగడం లేదని.అన్నారు. ధరలో పెరుగుదల సామాన్య మధ్యతరగతి ప్రజానీకానికి భరించలేని భారం అవుతుంది ని. అందువల్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఫారెస్ట్ యూనియన్ నుండి దర్శనం రమేష్ బలరాం భవన నిర్మాణ కార్మిక సంఘం నుండి అధ్యక్షులు ఏ రాము చంటి నిరంజన్ తదితర నాయకులు హాజరైనారు

# బిజెపి పోలవరం జిల్లా అధ్యక్షులు చింతూరు డివిజన్ పర్యటన

**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం మే 22 :**పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కూనవరం మండలం భారతీయ జనతా పార్టీ నూతన జిల్లా అధ్యక్షులు ఉయిక.బుల్లి కొండలు దొర చింతూరు డివిజన్ పర్యటనలో భాగంగా కూనవరం మండలంలో నాలుగు మండలాల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రతి ఒక్కరు వారి మండలాల్లో కలిసి కట్టుగా పనిచేయాలని మండల కమిటీ సమావేశాలు నిర్వహించాలని S.I.R . గురించి తగు సూచనలు.ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాలుగు మండలాలకు సంబంధించిన ముక్య నాయకులతో సమస్యలు చర్చనీయా అంశాలను గురించి అడిగి తెలుసుకోవడం సీనియర్ నాయకుల సూచనలు సలహాలు అడిగి తెలుసుకున్నారు నాలుగు మండలాల అధ్యక్షులు కరక పవన్ కుమార్ .నలజాల శ్యామ్ ప్రసాద్. బట్ట లక్ష్మయ్య రాజు. ముత్యాల రాంబాబు. అధ్యక్షులకు జిల్లా అధ్యక్షులు పలు పలు సూచనలు ఇచ్చారు ఈ కార్యక్రమమును ఉద్దేశించి సీనియర్ నాయకులు నోముల రామారావు మాట్లాడుతూ నూతన జిల్లా అధ్యక్షులు బులికొండలు దొర గారికి సభాముఖంగా ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ రానున్న రోజుల్లో బిజెపి పార్టీ ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి 11 ఏళ్ల పాలన పై గ్రామ గ్రామాలలో ప్రచారం నిర్వహించాలని కోరారు ఈ సందర్భంగా నాలుగు మండలాల అధ్యక్షులు సీనియర్ నాయకులు కార్యకర్తలు అందరూ









కలిసి నూతన జిల్లా అధ్యక్షులు ఉయిక బుల్లికొండలు దొర గారిని పూలమాలతో అలంకరించి సాలువాతో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమమునకు గిరిజన మోర్చా ఉపాధ్యక్షులు. పాయం.వెంకయ్య. సీనియర్ నాయకులు నోముల రామారావు నోముల సత్యనారాయణ నామాల శ్రీనివాసరావు బొల్ల ప్రసాద్ గంధం జయమ్మ కుంజ సత్యనారాయణమ్మ మహిళామోర్చా రాష్ట్ర నాయకులు మోదుగు పెరమయ్య దుర్గారావు 4 మండలాల అధ్యక్షులు కరక పవన్ కుమార్ . బిట్టా లక్ష్మయ్య రాజు నల్లజాల శ్యాంప్రసాద్ ముత్యాల రాంబాబు. ప్రసాద్ రావు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# గ్రామాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి సీఐ సుధాకర్ రెడ్డి



**ప్రజావాణి శాయంపేట :** మండలంలోని పెద్దకోడేపాక గ్రామ సర్పంచ్ మంద దీనా మరియు గ్రామ పాలక వర్గం సహకారంతో రూ.25 వేల విలువైన నాలుగు సోలార్ సీసీ కెమెరాల కోసం సీఐ సుధాకర్ రెడ్డి, ఎస్సై పరమేశ్వర్ సమక్షంలో సీసీ కెమెరాల డెమోన్స్ట్రేషన్ నిర్వహించారు. గ్రామ పెద్దలు ప్రజలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని నేరాల నియంత్రణలో భాగస్వాములు కావాలని సిఐ కోరారు.

# శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం



**నంద్యాల జిల్లా శ్రీశైలం మే 22 (ప్రజావాణి):** లోకకల్యాణం కోసం షష్ఠిని పురస్కరించుకుని దేవస్థానం ఈ రోజు (22.05.2026) ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి (కుమారస్వామి) వారికి విశేష పూజలను నిర్వహించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్ఠి తిథి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి ఈ విశేషఅభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో ఆటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో శత్రుబాధలు, గ్రహపీడలు, దృష్టి దోషాలు మొదలైనవి తొలగిపోతాయి. అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతానభాగ్యం లభిస్తుందని చెప్పబడుతోంది.ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతివైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకము, అర్చన తరువాత సుబ్రహ్మణ్యస్తోత్ర పారాయణలు చేయబడ్డాయి.సుబ్రహ్మణ్యస్వామి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలైన పాలు,పెరుగు,తేనె,నెయ్యి, కొబ్బరి నీళ్ళు మరియు వివిధ పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా వివిధ పండ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

# ధాన్యం కొనుగోలు చేయకుండా కాలయాపన చేయొద్దు

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి
- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

**ప్రజావాణి మిర్యాలగూడ మే 22** మార్కెట్ కు వచ్చిన ధాన్యము రోజుల తరబడి కొనుగోలు చేయకుండా కాలయాపలు చేస్తున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి ,అన్నారుశుక్రవారం నాడు నల్లగొండ జిల్లావేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామంలోని ఐకెపి కేంద్రాన్ని సందర్శించారు. ఐకెపి కేంద్రంలో కుప్పలు కుప్పలుగా ఉన్న దాన్యపురాసులను పరిశీలించారు. ధాన్యం కొనుగోలు చేయడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు నెలల నుండి ధాన్యం వస్తున్నప్పటికీ ప్రభుత్వం కొనుగోలు చేయడం లేదని, దీనికి గోనె సంచులు,లారీలు, గోదాములు అందుబాటులో లేవని కారణం చూపుతున్నారని ఇది సరైన కాదని వారు తెలిపారు. అదేవిధంగా వచ్చిన ధాన్యంలో తేమ శాతం ఎక్కువగా ఉంటుందని ధాన్యాన్ని కొనలేమని తిరిగి తీసుకొని వెళ్లాలని రైతులకు అధికారులు చెబుతున్నారని ఇది సరైన విధానం కాదని అన్నారు ఐకెపి కేంద్రాల వద్దకు వచ్చిన ధాన్యం వానకు తడిసి ఎండకు ఎండి



రైతులు నానా ఇబ్బంది పడుతున్నారని వారు తెలిపారు. తెచ్చిన ధాన్యం రంగు మారిందని తాము కొనుగోలు చేయలేమని చెప్పడం రైతును నట్టేట ముంచటమేనని వారు విమర్శించారు. తమది రైతు అనుకూలమైన ప్రభుత్వాన్ని సీఎం రేవంత్ రెడ్డి చెప్పటం వరకు మాత్రమే పరిమితమవుతుందని ఆచరణలో అమలు చేయడం లేదని వారు విమర్శించారు. దేశానికి వెన్నుముకైనా రైతన్నను ఆదుకునేందుకు ప్రభుత్వాలు ముందుకు రావాలని వా రు కోరారు.వానాకాలం సాగు ప్రణాళిక ప్రకటించడంతోపాటు యూరియా పై ప్రవేశపెట్టిన యాప్ ను రద్దు చేయాలని వారు కోరారు.రైతులను దివాలా తీసే విధానాలకు కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తుందని అందులో భాగంగా ఎరువుల ధరలను పెంచారని వారు తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికే యురియా పై యాప్ ను ప్రవేశపెట్టి రైతాంగాన్ని ఇబ్బంది పరుస్తుందని ఇలాంటి రైతు వ్యతిరేక విధానం పాల్పడితే తాము పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. వాన కాలపు సీజన్ ప్రారంభమవుతుందని అందుకు సమగ్ర ప్రణాళిక తయారు చేయాలని డి ఏ పి, కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉంచాలని అదేవిధంగా నాసిరకం విత్తనాలు మార్కెట్లోకి రాకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. మే 24 వ తేదీన రోహిణి కార్తీ ప్రవేశించడం ఆ తర్వాత రాష్ట్రంలోకి ఋతుపవనాలు ప్రవేశించి వానలు పడే అవకాశం ఉందని వార్తలు తెలిపారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశాల ప్రకారం బ్యాంకు లావాదేవీలు 40% వ్యవసాయ అనుబంధ రంగాలకు రుణాలు ఇవ్వాలని నిబంధన ఉందన్నారు. ఇట్టి నిబంధనను అమలు చేయకపోవడం విచారకరమైన విషయం అని అన్నారు. వారితో పాటుగా సిపిఎం నాయకులు మల్లు గౌతమ్ రెడ్డి, మాజీ మండలాధ్యక్షులు చింతకుంట్ల రాములు, గ్రామానికి చెందిన రైతులు మెరుగు ప్రవీణ్ కుమార్, కో ల వీరస్వామి ,మెరుగు యాబేతు ,కోలా శీను ,కోలా గోపి, కట్ల శీను, తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లును తనిఖీ చేసిన భువనగిరి ఎమ్మెల్యే...

- కుంభం అనిల్ కుమార్ రెడ్డి.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 22:**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం అనాజీ పురం గ్రామంలోని మల్లి కార్జున రైస్ మిల్లును భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి శుక్రవారం రోజున జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంగారెడ్డి తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మిల్లులో జరుగు తున్న ధాన్యం కొనుగోలు , నిల్వలు , మిల్లింగ్ ప్రక్రియ , రైతులకు అందుతున్న సౌకర్యాల పై ఆయన స్వయంగా పరిశీలించారు.అనంతరం సంబంధిత నిర్వాహకులు , అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే కుంభం అనిల్ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని , ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. రైతులకు నాణ్యమైన సేవలు అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు , ప్రజా ప్రతి నిధులు , నాయకులు , కార్యకర్తలు రైస్ మిల్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతోనే జిల్లా అభివృద్ధి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయం తోనే జిల్లా అభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.శుక్రవారం స్థానిక భక్త రామదాసు కళా క్షేత్రంలో నిర్వహించిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాలుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, లక్ష్యాలను ప్రజలకు వివరించేందుకు 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే మంచి ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు విజయవంతం కావాలంటే ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభ సమయంలో లబ్ధిదారులు ఇంటి నిర్మాణంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ, స్థానిక ప్రజాప్రతినిధుల సహకారం, ఇందిరా మహిళా శక్తి క్రింద బ్యాంకు రుణాలు కల్పన వంటి చర్యలతో పనులు వేగవంతమయ్యాయని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలోనే అత్యధికంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ఖమ్మం జిల్లాలో పూర్తయ్యాయని వెల్లడించారు.ఇటీవల నిర్వహించిన జాబ్ మేళాలో యువతకు పెద్ద సంఖ్యలో ఉద్యోగ






అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారు లు సమిష్టిగా పనిచేస్తే జిల్లా మరింత అభివృద్ధి సాధిస్తుందని అన్నారు.ఇటీవల ఎన్నికైన సర్పంచులు, మున్సిపల్ వార్డు సభ్యులు ప్రజలకు మరింత చేరువై సేవలు అందించాలని సూచించారు. ఖమ్మం జిల్లాలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో ప్రతి ప్రజాప్రతినిధి వేసవి కాలంలో ఎక్కువ సంఖ్యలో చలివేంద్రా లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని విస్తృత స్థాయిలో మొక్కలు నాటాలని, పారిశుధ్యాన్ని అత్యంత ప్రాధాన్యం గా తీసుకోవాలని తెలిపారు. పారిశుధ్య చర్యలతో సీజనల్ వ్యాధులను తగ్గించవచ్చని పేర్కొన్నారు.మధ్యాహ్న భోజన పథకాన్ని ఇంటర్ వరకు విస్తరించనున్నట్లు, పాఠశాల విద్యార్థులకు అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించ నున్నట్లు చెప్పారు. వికలాంగ విద్యార్థులకు బ్యాటరీ ఆధారిత వాహనాల పంపిణీ కార్యక్రమాన్ని కూడా త్వరలో ప్రారంభించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.అంతకు ముందుకు ఖమ్మం జిల్లా స్థాయి శాఖల అధికారులు పలు ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రజలు లబ్ధిపొందుతున్న వివరాలను వెల్లడించారు. రాబోయే ప్రభుత్వ పథకాలను ప్రజలకు కలెక్టర్ సంపూర్ణంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మున్సిపల్ చైర్‌పర్సన్‌లు, గ్రామ సర్పంచ్ లు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మొలుగూరి లక్ష్మికి ఘనంగా నివాళులర్పించిన

- బీఎస్పీ హుజురాబాద్ ఇంచార్జీ డాక్టర్ అంబాల ప్రభాకర్ ప్రభు

**జమ్మికుంట మే 22 ( ప్రజావాణి):** జమ్మికుంట పట్టణంలోనిమోత్కులగూడెం లో బీఎస్పీ సీనియర్ నాయకులు మొలుగూరి శ్రీనివాస్ తల్లి మొలుగూరి లక్ష్మి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఇటీవల మరణించగా జమ్మికుంట మోత్కులగూడెం లో శుక్రవారం బిఎస్పి నాయకులు వెళ్లి ఆమె చిత్రపటానికి ఘన నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారుఈ కార్యక్రమంలో బీఎస్పీ సీనియర్ నాయకులు దొడ్డె సమ్మయ్య, మారపల్లి మొగిలయ్య , బిసి నాయకులు మామిండ్ల మల్లయ్య,సోషల్ మీడియాడమీడియా ఇంచార్జ్ మంద జగన్,దళిత నాయకులు, దళితరత్న అవార్డు గ్రహీత, సరిగొమ్ముల మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



# కోరపల్లి రోడ్డుపై దోపిడీ కలకలం.. 24 గంటల్లోనే కేసు ఛేదించిన పోలీసులు

- 8 మంది నిందితుల అరెస్ట్ నగదు, బంగారం, వాహనాలు స్వాధీనం
- ఏసీపీ మాధవిసీఐ రామకృష్ణ గౌడ్, ఎస్ఐ రవి, హుజూరాబాద్ ఎస్ఐ రాధాకృష్ణ, చిట్టిబాబు ఐడి పార్టీ సిబ్బందిని

**జమ్మికుంట మే 22 (ప్రజావాణి)**కోరపల్లి గ్రామ రహదారిపై జరిగిన దోపిడీ ఘటనను జమ్మికుంట పోలీసులు వేగంగా ఛేదించి ఎనిమిది మంది నిందితులను అరెస్ట్ చేసినట్లు ఏసీపీ మాధవి తెలిపారు. గురువారం జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె కేసు వివరాలను వెల్లడించారుమే 20 రాత్రి కోరపల్లి గ్రామం వైపు నుంచి వస్తున్న అశోక్ లేలాండ్ వాహనం (టీఎస్ 08 యూడీ 5457)ను 11 మంది గుర్తుతెలియని వ్యక్తులు అడ్డగించి, అందులో ప్రయాణిస్తున్న ఇద్దరిపై దాడికి పాల్పడ్డారు. అనంతరం బాధితులను ఎఫ్‌సీఐ గోదాం సమీపంలోని ఖాళీ ప్రదేశానికి తీసుకెళ్లి బెదిరించి నగదు, బంగారం ఉంగరం దోచుకోవడంతో పాటు ఫోన్‌పే ద్వారా సుమారు రూ.38 వేల వరకు బలవంతంగా వసూలు చేశారు.అంతటితో ఆగకుండా మరో లక్ష రూపాయలు ఇవ్వాలని బాధితులను బెదిరిస్తూ రైల్వే స్టేషన్ వైపు తీసుకెళ్తుండగా, బాధితులు గట్టిగా కేకలు వేయడంతో స్థానికులు గమనించారు. దీంతో నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు.ఘటనపై సమాచారం అందుకున్న జమ్మికుంట పోలీసులు వెంటనే దర్యాప్తు ప్రారంభించారు. మే 21 ఉదయం సైదాబాద్ ఎక్స్‌రోడ్--కోరపల్లి వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఎనిమిది మందిని పోలీసులు వెంబడించి పట్టుకున్నారు. విచారణలో వారు నేరాన్ని అంగీకరించినట్లు ఏసీపీ తెలిపారునిందితుల వద్ద నుంచి రూ.14 వేల నగదు, అర తులం బంగారం ఉంగరం, నాలుగు ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారుఅరెస్ట్ చేసిన వారిలో పల్లపు ఈశ్వర్ అలియాస్ బన్నీ, పల్లపు అశోక్, ఎలకపల్లి ప్రమోద్, చుక్కారపు అఖిలేష్, మొగుళ్ల రాకేష్, పల్లపు మహేష్ (మల్లయ్య కుమారుడు), పల్లపు మహేష్ (రాములు కుమారుడు), తప్పేలా వంశీ ఉన్నారు.ఈ కేసులో పరారీలో ఉన్న మరికొందరు నిందితుల కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని ఏసీపీ మాధవి తెలిపారు.కేసును వేగంగా ఛేదించిన జమ్మికుంట సీఐ రామకృష్ణ గౌడ్, ఎస్ఐ రవి, హుజూరాబాద్ ఎస్ఐ రాధాకృష్ణ, చిట్టిబాబు ఐడి పార్టీ సిబ్బందిని ఏసీపీ మాధవి అభినందించారు.









# ఎం ఆర్ సి కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డి ఈ ఓ శారద



**మంథని నియోజక వర్గం, మే 22, ప్రజావాణి:** పెద్దపల్లి జిల్లా విద్యాశాఖాధికారి శారద, ప్లానింగ్ కోఆర్డినేటర్ చి. మల్లేష్ గౌడ్‌తో కలిసి కమాన్పూర్ ఎంఆర్‌సీ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు, పనితీరుపై సమీక్ష నిర్వహించి తగిన సూచనలు చేశారు. పై అధికారుల ఆదేశాలను కచ్చితంగా పాటించి పనులు సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం జెడ్పీహెచ్ఎస్ కమాన్పూర్‌లో జరుగుతున్న సమ్మర్ క్యాంప్ వివరాలు తెలుసుకుని, ప్రతి కార్యక్రమానికి సంబంధించిన ఫోటోలు గ్రూపులో పోస్ట్ చేయాలని, విద్యార్థులకు రోజూ స్నాక్స్ అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎస్ రవిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతే రాజు అంటూ రైతులను పట్టించుకోని ప్రభుత్వం

- కలెక్టర్ వెంటనే మా రైతుల గోష పట్టించుకోవాలి





**మన సమగ్ర ప్రజావాణి మే 22 అందోల్ కుమ్మరిగూడెం** రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొనుగోలు కేంద్రాల్లో సరైన టార్పాలిన్లు, గోదాముల సౌకర్యం లేకపోవడంతో రైతులు ధాన్యాన్ని బహిరంగ ప్రదేశాల్లోనే నిల్వ ఉంచుతున్నారు. దీంతో వర్షం పడితే ధాన్యం తడిసి నష్టపోయే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫోటోలో కనిపిస్తున్నట్లుగా రైతులు రాత్రింబవళ్లు ధాన్యం కుప్పలను కాపాడుకుంటూ ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. వెంటనే కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేసి, ధాన్యాన్ని భద్రపరిచే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# భద్రతా కంచె లేక ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరం



**ప్రజావాణి ప్రతినిధి మే 22:**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా: సిర్పూర్ (టి) మండలం కర్జపల్లి గ్రామంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ ఎలాంటి భద్రతా కంచె లేకపోవడంతో స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ట్రాన్స్‌ఫార్మర్‌ను బహిరంగ ప్రదేశంలో నిర్లక్ష్యంగా ఉంచడంతో చిన్నపిల్లలు, పశువులు దగ్గరకు వెళ్లే ప్రమాదం ఉందని గ్రామస్థులు చెబుతున్నారు. ట్రాన్స్‌ఫార్మర్‌కు సంబంధించిన విద్యుత్ తీగలు బయట కనిపించడం, చుట్టూ ఎటువంటి హెచ్చరిక బోర్డులు లేకపోవడం వల్ల ఎప్పుడైనా ప్రమాదం జరిగే అవకాశం ఉందని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ముఖ్యంగా సాయంత్రం సమయంలో అక్కడ ప్రజల రాకపోకలు ఎక్కువగా ఉండటంతో ప్రమాద అవకాశాలు పెరుగుతున్నాయని తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ రక్షణ కంచె ఏర్పాటు చేయడంతో పాటు భద్రతా చర్యలు చేపట్టాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

# ఉచితంగా హోంగార్డులకు ఆరోగ్య బీమా: ఏపీ హోంశాఖ మంత్రి అనిత



**నంద్యాల జిల్లా శ్రీశైలం ప్రాజెక్టు మే 22 (ప్రజావాణి )**విశాఖ పోలీస్ కమిషనరేట్లో హోంగార్డుల సంక్షేమానికి కీలక అడుగు పడింది. దేశంలో తొలిసారిగా హోంగార్డులకు ప్రత్యేక ఆరోగ్య బీమా పథకాన్ని హోంమంత్రి వంగలపూడి అనిత ప్రారంభించారు. ఈ సందర్భంగా 975 మంది హోంగార్డుల కుటుంబాలకు ఆరోగ్య బీమా బాండ్లు అందజేశారు. ఈ పథకం ద్వారా ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.33 లక్షల వరకు ఆరోగ్య భద్రత లభించనుండగా, అన్ని కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్యం పొందే అవకాశం కల్పించారు. హోంగార్డుల కుటుంబాల్లో ఈ బీమా పథకం మరింత ధైర్యాన్ని నింపుతుందని హోంమంత్రి పేర్కొన్నారు. ఇదే కార్యక్రమంలో విశాఖ పోలీస్ కమిషనరేట్కు చెందిన రెండు కొత్త పోలీసు వాహనాలను కూడా ఆమె ప్రారంభించారు.

# ఆర్థిక సహాయం అందజేత

- బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న రాష్ట్ర పెరిక కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు



**గరిడేపల్లి ప్రజావాణి మే 22** గరిడేపల్లి మండలం కీతవారిగూడెం లో ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ముత్తినేని శ్రీనివాస్ కుటుంబాన్ని రాష్ట్ర తొలి కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు జిల్లా అధ్యక్షుడు బంధు శ్రీధర్ బాబుతో కలిసి శుక్రవారం పరామర్శించి మాట్లాడారు. రాష్ట్రంలోనే తిరిగి కుటుంబ సభ్యులను ఆదుకోవడంలో కుల సంఘం ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందించడంతో పాటు బాధిత కుటుంబానికి భవిష్యత్తులో ఆ దుకుంటామని అయన తెలిపారు. అనంతరం బాధిత కుటుంబానికి రూ.75 వేల రూపాయల నగదు అందజేశారు. ఈ కార్యక్రమం లో పాయిలి వెంకటనారాయణ,రామినేని సత్యనారాయణ ,యర్రంశెట్టి సైదయ్య,హాసనభాధ రాజేష్, దొంగరి నాగేశ్వరావు, బోలిశెట్టి మధు, తీపిరిశెట్టి రాజు, దొంగరి శ్రీనివాసరావు, గుండు సైదయ్య, కీత రామనాథం, కీత అంజయ్య, ముత్తినేని సుబ్బయ్య, కిరణ్, సోమయ్య, రామకృష్ణ, సంజీవ్ బాబు, లక్ష్మీనారాయణ, అంజయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక, శారీరక దృఢత్వం పెరుగుతుంది

- గరిడేపల్లి ఎస్సై బి. శ్రీకాంత్ గౌడ్



**గరిడేపల్లి ప్రజావాణి మే 22:**క్రీడలతో మానసిక, శారీరక దృఢత్వం పెంపొందు తుందని గరిడేపల్లి ఎస్సై బి. శ్రీకాంత్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని కల్మల్ చెరువు గ్రామంలో క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడంలో ఇటువంటి పోటీలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ఆడి స్నేహపూర్వక వాతావరణాన్ని కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే సమస్యలకై జీఎంకు ఎంపీ చామల వినతి...

- పలు రైళ్లను భువనగిరిలో నిలుపుదల చేయాలి.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 22**భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పలు రైల్వే సమస్యలను తక్షణమే పరిష్కరించి , ప్రయాణికులకు కనీస వసతులు కల్పించాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి దక్షిణ మధ్య రైల్వే అధికారులను కోరారు. ఈ మేరకు శుక్రవారం రోజు ఆయన సికింద్రాబాద్ రైల్ నిలయంలో దక్షిణ మధ్య రైల్వే జీఎం కార్యదర్శి డీజీఎం (కో–ఆర్డినేషన్) శ్రీనివాస్ మల్లాదిని కలిసి వినతి పత్రాలను అంద జేశారు.

భువనగిరి రైల్వే స్టేషన్‌లో వసతుల మెరుగుదల..

స్టేషన్‌ను ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణికులు , విద్యార్థులు , ఉద్యోగులు , భక్తులు ఉపయోగిస్తున్నారని , ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అక్కడ సౌకర్యాలు అత్యవసరంగా కల్పించాలని కోరారు. అదే విధంగా కాకతీయ ఎక్స్‌ప్రెస్ రైలు ఉదయం భువనగిరి స్టేషన్ లో పాత టైం ప్రకారం నడపాలని కోరారు.

ముఖ్యమైన రైళ్లకు భువనగిరిలో స్టాపేజ్ (హాల్ట్)..

నియోజకవర్గ ప్రజల దీర్ఘ కాలిక డిమాండ్ దృష్ట్యా , కింది కీలక ఎక్స్‌ప్రెస్ రైళ్లను భువనగిరి స్టేషన్‌లో ఆపాలని విజ్ఞప్తి చేశారు.
పద్మావతి ఎక్స్‌ప్రెస్ (రైల్ నెం.12764) ,
కోణార్క్ ఎక్స్‌ప్రెస్ (రైల్ నెం. 11020) , శాతవాహన ఎక్స్‌ప్రెస్ (రైల్ నెం. 12714)
, భద్రాచలం – మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్ (రైల్ నెం.12745)
, తెలంగాణ ఎక్స్‌ప్రెస్ (రైల్ నెం.12723. అలాగే బీబీనగర్. సికింద్రాబాద్ నుండి యాదగిరిగుట్ట వరకు పొడిగించిన ఎంఎంటీఎస్ రైలు కొరకు ఇండ్లు కోల్పోయిన 70 మంది బాధితులకు న్యాయం చేయాలనే కొరారు

వంగపల్లి–యాదగిరిగుట్ట మధ్య రైల్వే అండర్‌పాస్ నిర్మాణం..

యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని వంగపల్లి– యాదగిరిగుట్ట మధ్య ఉన్న రైల్వే అండర్‌పాస్ లేకపోవడం వల్ల దీనివల్ల నిత్యం ట్రాఫిక్ జాంలు , ప్రమాదాలు జరుగు తున్నాయని , అండర్‌పాస్‌ను మంజూరు చేసి , ఆధునిక టూ వే బ్రిడ్జ్‌గా నిర్మించాలని జీఎంను ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కొరారు. ఇట్టి వినతులపై డీజీఎం , జీఎం సెక్రటరీ శ్రీనివాస్ మల్లాది సానుకూలంగా స్పందించారు. భువనగిరి నియోజకవర్గ ప్రజల , ప్రయాణికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రజా ఉపయోగకర పనులను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రాధాన్యత ప్రాతిపదికన త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

# రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలు సాగు ఖర్చులు తగ్గించుకోవాలని శాస్త్రవేత్తల పిలుపు

- మండల వ్యవసాయాధికారి ఏ ఓ ఎం. సూర్యనారాయణ గ్రామ సర్పంచ్ శ్యామల కుమార్







**జమ్మికుంట మే 22 (ప్రజావాణి):**తెలంగాణ ప్రభుత్వ 99 రోజుల యాక్షన్ ప్లాన్ (ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక)లో భాగంగా ఇల్లంతకుంట మండలం సిరిసేడు గ్రామంలో నేడు రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలుఅన్నదాతల అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు క్షేత్రస్థాయిలో రైతులతో ముఖాముఖి చర్చించి ప్రస్తుత వానాకాలం సాగు సన్నద్ధతపై విలువైన సూచనలు చేశారుఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వ్యవసాయ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. కె. రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూరైతులు అధిక దిగుబడుల కోసం మోతాదు కు మించి రసాయన ఎరువులు, ముఖ్యంగా యూరియాను వాడటం వల్ల సాగు ఖర్చు పెరగడమే కాకుండా నేల సారం దెబ్బతింటుందని హెచ్చరించారు. మార్కెట్‌లో గిరాకీ ఉన్న వరి రకాలను ఎంచుకోవడం ద్వారా రైతులు ఆర్థికంగా బలోపేతం కావాలని ఆయన సూచించారుకార్యక్రమ ముఖ్యాంశాలు పెట్టుబడి తగ్గింపుతక్కువ యూరియా వాడకం అవసరం మేరకు మాత్రమే రసాయనాల వినియోగం ద్వారా పెట్టుబడి తగ్గించుకోవాలినీటి పొదుపు అందుబాటులో ఉన్న సాగు నీటిని పొదుపుగా వాడుతూ భావితరాలకు అందించాలిపంట మార్పిడి స్థిరమైన ఆదాయం కోసం పంట మార్పిడి పద్ధతులను తప్పనిసరిగా పాటించాలి సేంద్రీయ సాగుసమాజానికి ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించేందుకు సేంద్రీయ పద్ధతులపై మొగ్గు చూపాలి ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయాధికారి ఏ ఓ ఎం. సూర్యనారాయణ, గ్రామ సర్పంచ్ ఏలేటి నిర్మల వ్యవసాయ విస్తరణాధికారి ఏ ఈ ఓమమత పెద్ద సంఖ్యలో గ్రామ రైతులు పాల్గొన్నారుఈ సందర్భంగా రైతులు అడిగిన వివిధ సందేహాలను శాస్త్రవేత్తలు నివృత్తి చేశారు. నేరుగా శాస్త్రవేత్తలే తమ గ్రామానికి వచ్చి సలహాలు అందించడం పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేశారు

# రైతుల సమస్యలు పక్కనపెట్టి వ్యక్తిగత దూషణలు సరికాదు -- రైతులకు న్యాయం జరిగే వరకు

- బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుంది
- పెద్దపల్లి బస్టాండ్ చౌరస్తాలో ఎమ్మెల్యే విజయరమణారావు దిష్టిబొమ్మ దహనం



**మన సమగ్ర ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, మే 22:** పెద్దపల్లి నియోజకవర్గంలో వరి, మొక్కజొన్న కొనుగోళ్లు ప్రారంభమై దాదాపు నెలరోజులు పూర్తవుతున్నా రైతులకు సరైన న్యాయం జరగడం లేదని పెద్దపల్లి పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్ ఆరోపించారు. ఐకేపీ, పీఏసీఎస్, మార్కెట్ కమిటీ కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు గత 30 రోజులుగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వరి, మొక్కజొన్న కొనుగోళ్లు నత్తనడకన సాగుతున్నాయని,మొక్కజొన్న కొనుగోళ్లు ఎంతవరకు పూర్తయ్యాయో స్పష్టత లేదని అన్నారు. తరుగుదల పేరుతో రైతులను నష్టపరచడం, అధిక తూకాలు వేయడం, సరిపడా బార్దాన్ అందించకపోవడం వంటి సమస్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.

పెద్దపల్లి మార్కెట్ కమిటీ పరిధిలో మొక్కజొన్న కొనుగోళ్ల కోసం వేలిముద్రల ప్రక్రియలో రైతులు రాత్రింబవళ్లు డీసీఎంఎస్ గోదాం వద్ద కాపలా కాస్తున్నారని, మహిళలు, వృద్ధులు తీవ్ర అవస్థలు పడుతున్నారని అన్నారు. ఉదయం నుంచే రైతులు క్యూలలో నిలబడాల్సి వస్తోందని, వర్షాల కారణంగా పంట దెబ్బతింటుందనే భయంతో రైతులు ఆందోళన చెందుతున్నారని చెప్పారు. రైతుల ధాన్యం, మొక్కజొన్నను వెంటనే కొనుగోలు చేసి తరుగులు లేకుండా న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఇటీవల మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ దాసరి మనోహర్ రెడ్డి నిర్వహించిన సమావేశంలో రైతుల సమస్యలను ప్రస్తావిస్తూ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపారని ఉప్పు రాజ్‌కుమార్ గుర్తుచేశారు. అయితే అధికార పార్టీ నాయకులు రైతుల సమస్యలపై స్పందించకుండా వ్యక్తిగత దూషణలకు దిగడం దురదృష్టకరమన్నారు. రైతులకు న్యాయం చేస్తామనే హామీ ఇవ్వకుండా వ్యక్తిగత విమర్శలకు పరిమితమవడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని విమర్శించారు. కాంగ్రెస్ నాయకులు అయ్యప్ప టెంపుల్ చౌరస్తా వద్ద దాసరి మనోహర్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసిన ఘటనకు నిరసనగా ఈరోజు పెద్దపల్లి బస్టాండ్ చౌరస్తాలో ఎమ్మెల్యే విజయరమణారావు దిష్టిబొమ్మను దహనం చేసినట్లు తెలిపారు. రైతుల సమస్యలను పక్కనబెట్టి ప్రతీకార రాజకీయాలకు దిగితే ప్రజలు గమనిస్తారని హెచ్చరించారు. దాసరి మనోహర్ రెడ్డి రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా సేవలందిస్తూ పెద్దపల్లి పట్టణం, నియోజకవర్గ అభివృద్ధికి విశేష కృషి చేశారని ఉప్పు రాజ్‌కుమార్ పేర్కొన్నారు. మరుగుదొడ్లు, హరితహారం, మౌలిక వసతులు, పట్టణాభివృద్ధి, రైతు సంక్షేమం వంటి రంగాల్లో ఆయన చేసిన సేవలను ప్రజలు మర్చిపోలేరన్నారు. రైతులకు న్యాయం చేయకుండా దిష్టిబొమ్మల రాజకీయాలు చేస్తే బీఆర్ఎస్ పార్టీ కూడా తగిన సమాధానం ఇస్తుందని హెచ్చరించిన ఆయన, “ఒక మాట అంటే వంద మాటల సమాధానం చెబుతాం. ఒక దిష్టిబొమ్మ కాల్చితే ప్రతి గ్రామంలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తాం” అని స్పష్టం చేశారు. అయితే తమ ప్రధాన లక్ష్యం ప్రతీకారం కాదని, రైతులకు న్యాయం జరగడమేనని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో ఎన్నో ఒత్తిడులు, బెదిరింపులు ఎదుర్కొన్నామని, భయభ్రాంతులకు గురిచేసే ప్రయత్నాలు పనిచేయవని అన్నారు. బీఆర్ఎస్ అధినేత కే . చంద్రశేఖర్ రావు నాయకత్వంలో, దాసరి మనోహర్ రెడ్డి సారథ్యంలో రైతులకు పూర్తి న్యాయం జరిగే వరకు పార్టీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పెంచాల శ్రీధర్, వెన్నం రవీందర్, పూదరి చంద్రశేఖర్, రెవెల్లి స్వామి, కేధం కిషోర్, శిరవేణి లవన్ కుమార్, కనుకుర్తి కార్తీక్, ముఖీమ్, ఫహీం, పల్లె మధు, రేండ్ల నాగరాజ్, ఖాదర్, ఆదిల్ ఖాన్, అజార్, మంజూరు, అథార్,కుక్కమనోజ్, చొప్పరి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణ విషయంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారినీ సూటిగా ప్రశ్నించిన చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్



**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** చేగుంట మండలం లో ఎన్ని ఐకెపి సెంటర్ లు ఉన్నాయో తెలియదు ఇప్పటి వరకు ఎంత శాతం ధాన్యం కొనుగోలు చేశారో తెలియదు ఎమ్మెల్యే బి.కొండాపూర్ గ్రామంలో వచ్చి ఇప్పటి వరకు 5 శాతం మాత్రమే ధాన్యం కొనుగోలు చేశారు అని తప్పుడు విషయాలు మాట్లాడం జరిగింది. కానీ చేగుంట మండలంలో మొత్తం 26 ధన్య సేకరణ కేంద్రం లు ఏర్పాటు చేసి ఈ రోజు కి 63 శాతం 1.36 క్వింటాలు వడ్లను ప్రభుత్వం కొనుగోలు చేసింది. కానీ నువ్వు ఈ ప్రాంత ఎమ్మెల్యే వి నీకు ఇక్కడి రైతుకు ఓట్లు వేసి గెలిపించారు కానీ మీరు ధన్య సేకరణ విషయంలో రైతులకు అండగా ఉండకుండా రవాణా విషయంలో రైతులకు అండగా ఉండకుండా అలగే నీ యొక్క సోనీ ట్రాన్స్పోర్ట్ ద్వారా వారితో మాట్లాడి లారీల ను కేటాయించకుండా నిర్లక్ష్యం చేసి ప్రభుత్వం మీద బురద రాజకీయం చేస్తున్నావు రైతులు,ప్రజలు,గమనిస్తున్నారు వచ్చే ఎన్నికలో నీకు ఈ ప్రాంత ప్రజలు గోరి కడతారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం....జై కాంగ్రెస్ ఈ సందర్భంగా వివిధ గ్రామ గౌరవ సర్పంచ్ లు సంద్రుగు స్రవంతి సతీష్, శ్రీనివాస్ రెడ్డి,మాధవ్ రెడ్డి,భిక్య నాయక్, మహేశ్వరి సాయిబాబు, వివిధ గ్రామ ఉపసర్పంచ్ వీణ.రఫీ,చౌదరి శ్రీనివాస్,బొల్ల ప్రశాంత్, నాగేష్ గుప్తా,ఎఎంసి డైరెక్టర్లు బాల్ రెడ్డి,కురుమ లక్ష్మి,మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ కశబోయిన మహేష్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్,ఉపాధ్యక్షులు మద్దూరి రాజు,సీనియర్ నాయకులు పూర్ర ఆగం, మాజీ సర్పంచ్ జగన్ గౌడ్,గ్రామ కాంగ్రెస్ నాయకులురాకేష్,బిక్షపతి, నాగులు, నర్సింహ రెడ్డి,బాధ్యనాయక్,శ్రీనునాయక్, తదితరులు పాల్గొన్నారు


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# అక్రమ దందాలకు కేరాఫ్ అడ్రెస్ దాసరి మనోహర్ రెడ్డి --

- కాంగ్రెస్ నాయకుల ఆగ్రహం
- రైతులను "లుచ్ఛాగాళ్లు" అనడం దారుణం -- బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్

**మన సమగ్ర ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, మే 22:** పెద్దపల్లి నియోజకవర్గంలో జరిగిన అక్రమ దందాలకు కేరాఫ్ అడ్రెస్ మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి నేనని కాంగ్రెస్ నాయకులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శుక్రవారం ఆర్కే గార్డెన్స్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. నిన్న మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. మిల్లర్లతో కుమ్మక్కై తరుగు పేరుతో ధాన్యం కటింగ్ చేసి రైతులను దోచుకున్నది దాసరి మనోహర్ రెడ్డేనని ఆరోపించారు. అలాగే ఇసుక కాంట్రాక్టర్ల వద్ద నుంచి డబ్బులు తీసుకుని అక్రమ దందాలకు తెరలేపారని విమర్శించారు. ఉచితంగా ఇచ్చే మట్టిని కూడా అక్రమ మట్టి వ్యాపారులతో కుమ్మక్కై దందాగా మార్చారని ఆరోపించారు. గత పదేళ్ల పాలనలో పెద్దపల్లి సహజ వనరులను దోచుకున్న ఘనత దాసరి మనోహర్ రెడ్డికే దక్కుతుందని విమర్శించారు. ప్రజా నాయకుడు, ప్రస్తుత ఎమ్మెల్యే చింతకుంట విజయరామన రావు పై నోటికి వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. అప్పన్నపేటలో రైతులు మాజీ ఎమ్మెల్యేను చెప్పులు లేకుండా పరిగెత్తించారని, అదే విషయాన్ని ఎమ్మెల్యే విజయరమణరావు ప్రస్తావిస్తే రైతులను "లుచ్చాగాళ్లు" అంటూ అవమానించారని మండిపడ్డారు. రైతుల పట్ల చులకన భావంతో మాట్లాడిన దాసరి మనోహర్ రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే రైతులే ప్రతి అడుగులోనూ అడ్డుకుంటారని హెచ్చరించారు. గత పదేళ్లలో నియోజకవర్గాన్ని అన్ని విధాలా దెబ్బతీసి, వనరులను కొల్లగొట్టిన వ్యక్తికి ప్రస్తుత ఎమ్మెల్యే విజయరమణరావు చేపడుతున్న అభివృద్ధిపై మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. బీఆర్ఎస్ పార్టీ పుట్టుకతోనే అబద్ధాల పార్టీ అని విమర్శిస్తూ, ఓటమి భయంతో రెండున్నరేళ్లు ప్రజల్లో



కనిపించని మాజీ ఎమ్మెల్యే ఇప్పుడు రాజకీయ ఉనికి కోసం తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతిని తాము ఆధారాలతో నిరూపించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. గ్రామ గ్రామాన గుడుల్లో ప్రమాణాలు చేయడం కాదని, ధైర్యముంటే పెద్దపల్లి నడిబొడ్డున ఉన్న ముత్యాలపోచమ్మ టెంపుల్ వద్దకు వచ్చి ప్రమాణం చేయాలని బహిరంగ సవాల్ విసిరారు. మాజీ ఎమ్మెల్యే చేసిన వనరుల దోపిడీని పత్రాలతో నిరూపిస్తామని, ఒకవేళ నిరూపించకపోతే కాంగ్రెస్ శ్రేణులంతా ప్రజల ముందు క్షమాపణ చెబుతామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఇసుక కోసం రూ. 3 వేల నుంచి రూ. 4 వేల వరకు వసూలు చేసి పేదలను ఇబ్బందులకు గురిచేశారని ఆరోపించారు. లారీల ద్వారా హైదరాబాద్‌కు అక్రమంగా ఇసుక తరలించి పట్టుబడిన చరిత్ర కూడా మాజీ ఎమ్మెల్యేదేనని విమర్శించారు. ప్రస్తుతం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం నిబంధనల ప్రకారం పేదలకు ఉచితంగా ఇసుక, మట్టి అందిస్తుండటాన్ని చూసి ఓర్వలేకనే ఈ విమర్శలు చేస్తున్నారని అన్నారు. అలాగే గత ప్రభుత్వ కాలంలో సుల్తానాబాద్ నుంచి పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బి, ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయాలను తరలించడంతో పాటు కనీసం పోస్ట్‌మార్టం గది కూడా లేకుండా చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణరావు చొరవతో మళ్లీ పోస్ట్‌మార్టం గది నిర్మించడంతో పాటు రెవెన్యూ కార్యాలయంలో ఆధార్ కేంద్రాన్ని అందుబాటు



లోకి తీసుకొచ్చామని గుర్తు చేశారు. నియోజకవర్గంలో కేవలం 30 శాతం ధాన్యం కొనుగోళ్లు మాత్రమే జరిగాయని ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను కొట్టిపారేస్తూ, ఇప్పటికే కొనుగోలు కేంద్రాల్లో పూర్తి స్థాయిలో ధాన్యం సేకరణ జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ శ్రేణులు నిరంతరం కల్లాల వద్ద ఉండి రైతులకు అండగా నిలిచాయని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే విజయరమణరావు నాయకత్వంలో పెద్దపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి నిరంతరాయంగా కొనసాగుతుందని, ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్లు నూగిళ్ళ మల్లయ్య, బిరుదు రాధాకృష్ణ, బిరుదు కృష్ణ, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు కూర మల్లారెడ్డి, మినుపాల ప్రకాశ్‌రావు, మాజీ ఎంపీపీ గొపగాని సారయ్య గౌడ్, పట్టణ అధ్యక్షుడు భూషణవేణి సురేష్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు సామా రాజేశ్వర్ రెడ్డి, గంజానవేణి సదయ్య, రామిడి తిరుపతి రెడ్డి, గాజుల రాయమల్లు, దుగ్యాల సంతోష్ రావు, శ్రీగిరి శ్రీనివాస్, ధాన్యకు దామోదర్ రావు, చిలుక సతీష్, మంతని నర్సింగ్, అరుకూరి సంతోష్, అర్షణపల్లి వెంకటేష్ రావు, ఆలా సుమన్ రెడ్డి, రెడ్డి రజనీకాంత్, ముడుసు సమ్మిరెడ్డి, జడల రాజు, పూదరి మహేందర్, దొడ్డుపల్లి జగదీష్, పురెళ్ల సుధాకర్, అన్నీడి భాస్కర్ రెడ్డి, పాగల శ్రీకాంత్, సుధామల్ల ఆమరీష్, మోలుగురి కామల్, ఎండి నదీమ్, ఆదిల్ ఖాన్, సూత్రం పరమేష్, పన్నాల రాములు, నర్ల కుమార్, వంశీరావు, అమ్మరిశెట్టి రాకేష్, ఈర్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పలాస జంట పట్టణాల్లో నల్ల బజారులో గ్యాస్ బండలు అమ్మకాలు ...

- ఇంటిగ్యాస్ రెండు వేలు రూపాయలు..
- వాణిజ్య గ్యాస్ సిలిండర్ నాలుగు వేల రూపాయలు
- యుద్ధము పేరుతో ధగా చేస్తున్న. గ్యాస్ ఏజెన్సీలు
- వినియోగదారుల జేబులకు భారీగా రంధ్రం చేస్తున్నారు.

**పలాస ప్రజావాణి ప్రతినిధి :** అమెరికా ఇజ్రాయిల్ కలసి ఇరాన్ పై యుద్ధము వలన పలాస జంట పట్టణాల్లో నీ వంట గ్యాస్ ధరలు పెంచేసి వంటఇంట్లో అర్ధిక మంటలు రేపారు.. యుద్ధము పేరుతో పలాస జంట పట్టణాల్లో గ్యాస్ ఏజెన్సీలు వినియగదారులని నిలువునా దోపిడీ చేస్తున్నారని బాదితులు బోరు మంటున్నారు. నిజానికి గ్యాస్ సిలిండర్ డెలివరీ అలాగే ధరలు పై అధికారులు మౌనము వల్ల గ్యాస్ ఏజెన్సీలు వారు ఇస్తాను సారంగా గ్యాస్ సిలిండర్ ధరలు అమ్మకాలు చేస్తున్నారని




వినియోగదారులు వాపోతున్నారు. యుద్ధము వచ్చిన నుంచి ఇక్కడ పలాస గ్యాస్ ఏజెన్సీలు వినియగదారులను అక్రం దోపిడి చేస్తున్నా అధికారులు జోక్యం చేసుకోవడం లేదని పలువురు పేర్కొంటున్నారు. నచ్చిన వారికి సరస మైన ధరకు గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తూ సామాన్య మధ్యతరగతి వర్గాలపై గ్యాస్ సిలిండర్ ధర నల్ల బజారులో భారీగా అమ్ముతున్న అధికారులు మౌనము వ్యక్తం చేస్తున్నారు.
భారత గ్యాస్ ఏజెన్సీతో ఇబ్బందులు పడుతున్నాము..
గ్యాస్ గోదాముకు రావద్దు ..




సిలిండర్ సరఫరా చేసేది లేదు.. అని బోర్డు పెట్టారు
బోర్డు కు వ్యతిరేకంగా భారత గ్యాస్ ఏజెన్సీలో అక్రం గ్యాస్ సిలిండర్ అమ్మకాలు చేస్తున్నారని వినియోగదారులు వాపోతున్నారు..ఎప్పుడూ చూసిన కాశీబుగ్గ లోని భారత్. గ్యాస్ ఏజెన్సీ గోదాము వద్ద వందలు వరకు వినియోగదారులు గ్యాస్ కోసము పడిగాపులు కాస్తున్నారు. పల్లెలకు రాని భారత్ గ్యాస్, డోర్ డెలివరీ ఇవ్వకుండా వినియోగదారులను రోడ్డు మీదకు నెట్టారనీ వారు ఆగ్రహము వ్యక్తం చేస్తున్నారు
జిల్లా అధికారులు జోక్యం చేసుకొని పలాస జంట పట్టణాల్లో గ్యాస్ సిలిండర్ అమ్మకాల్లో అధిక ధరలు వసూలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు..

# ప్రజల వద్దకే పాలన..ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యం...

- 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సమావేశం.
- ప్రజా ప్రతినిధులు అధికారుల సమన్వయంతోనే జిల్లా అభివృద్ధి.
- సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది.
- ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఆయిలయ్య.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 22** యాదాద్రి భువనగిరి జిల్లాలో శుక్రవారం రోజు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులందరికీ చేరవేయడంతో పాటు ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం దోహద పడుతోందని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం రోజున నిర్వహించిన జిల్లాస్థాయి ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముందుగా రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి, ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య , భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , తుంగతుర్తి శాసనసభ్యులు మందుల షామ్యూల్ ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం తెలంగాణ గీతాన్ని ఆలపించగా ముఖ్య మంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారులు , ప్రజా ప్రతినిధులు , గ్రామాలు , మండలాల్లో ప్రజల వద్దకు వెళ్లి సమస్యలను తెలుసుకోవడంతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణలో భాగంగా వివిధ శాఖల వారోత్సవాలు నిర్వ హించినట్లు చెప్పారు. పెండింగ్ ఫైళ్ల పరిష్కారం , పరిశుభ్రత కార్యక్రమాలు కూడా చేపట్టినట్లు





వెల్లడించారు జిల్లా ఎస్పీ ఆకాంక్ష యాదవ్ మాట్లాడుతూ రహదారి భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. డ్రగ్స్ నిర్మూ లనపై యువతకు అవగాహన కల్పించడమే కాక సమాచారం అందించే వారికి ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు చెప్పారు. భువనగిరి తుంగతుర్తి శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా గృహజ్యోతి , కొత్త రేషన్ కార్డులు , ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహారం , జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాల పై ప్రజలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. వరి ధాన్యానికి క్వింటాల్‌కు రూ. 500 బోనస్ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో నిరక్ష రాస్యత , మూఢనమ్మకాలు , బాల్య వివాహాల నిర్మూలనలో ప్రజా ప్రతినిధులు కీలక పాత్ర పోషించాలని కోరారు. అనంతరం వివిధ శాఖల అధికారులు ప్రభుత్వ పథకాల పై పవర్ పాయింట్







ప్రజెంటేషన్లు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ అవేస్ చిస్తి , మున్సిపల్ చైర్మన్ తంగెళ్లపల్లి శ్రీవాణి , వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల, మార్కెట్ చైర్మన్ రేఖ బాబురావు వివిధ శాఖల అధికారులు , సర్పంచులు , కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# రెవెన్యూ శాఖలో ఆర్టీఐ చట్టానికి తూట్లు

- మూడు నెలలు గడిచినా సమాచారం ఇవ్వలేదంటూ ఎస్టీ నాయకుడి ఆగ్రహం



**మన ప్రజావాణి పుంగనూరు, మే 22** సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) అమలులో రెవెన్యూ శాఖ నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని పట్టణ ఎరుకుల సంఘం అధ్యక్షుడు మర్రిమాకులపల్లె బాబు ఆరోపించారు. ఆర్టీఐ చట్టం ప్రకారం 30 రోజుల్లో ఇవ్వాల్సిన సమాచారాన్ని మూడు నెలలు గడిచినా అందించకపోవడంతో శుక్రవారం ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మండలంలోని రెవెన్యూ వ్యవహారాలకు సంబంధించి ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించే విధంగా కొంతమంది అధికారులు అక్రమాలకు పాల్పడుతున్నారనే అనుమానాలతో, సంబంధిత వివరాలను అందించాలని బాబు ఈ ఏడాది ఫిబ్రవరి 18న పుంగనూరు తహశీల్దార్ కార్యాలయంలోని సమాచార శాఖ అధికారికి పోస్టు ద్వారా దరఖాస్తు పంపించారు. అయితే చట్టపరంగా నెలరోజుల్లో సమాచారం అందించాల్సి ఉండగా, ఇప్పటి వరకు ఎలాంటి స్పందన రాకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. ఆర్టీఐ దరఖాస్తులను అధికారులు పట్టించుకోక పోవడంతో సమాచార హక్కు చట్టం ఉద్దేశ్యం నీరుగారుతోందని ఆయన విమర్శించారు. అనేక మంది ప్రజలు ఆర్టీఐ ద్వారా సమాచారం కోరినా అధికారులు స్పందించకుండా దరఖాస్తులను పక్కనపెడుతున్నారని ఆరోపించారు. జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకుని సమాచార హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బాబు డిమాండ్ చేశారు.

# కార్మికుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం --- కనీస వేతనాల పెంపుపై సంబరాలు

- చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్....



**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** నిన్నటి రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు శుభవార్త తెలియజేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు ఎ.రేవంత్ రెడ్డి గారు రాష్ట్రంలోని 1 కోటి 11 లక్షల మంది కార్మికులకు కనీస వేతనం రూ. 20,000గా నిర్ణయించినట్లు, కార్మిక శాఖ మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి గారు ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా చేగుంట గాంధీ చౌరస్తా వద్ద ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గారి చిత్రపటానికి మరియు ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి గారిక, దుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారికి పాలాభిషేకం నిర్వహించిన చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామ గౌరవ సర్పంచ్ లు సండ్రుగు స్రవంతి సతీష్, శ్రీనివాస్ రెడ్డి, మాధవ్ రెడ్డి, భిక్య నాయక్, మహేశ్వరి సాయిబాబు, వివిధ గ్రామ ఉపసర్పంచ్ వీణ.రఫీ, చౌదరి శ్రీనివాస్, బొల్ల ప్రశాంత్, నాగేష్ గుప్తా, ఎఎంసి డైరెక్టర్లు బాల్ రెడ్డి, కురుమ లక్ష్మి, మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ కశబోయిన మహేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్, ఉపాధ్యక్షులు మద్దూరి రాజు, సీనియర్ నాయకులు పూర్ర ఆగం, మాజీ సర్పంచ్ జగన్ గౌడ్, గ్రామ కాంగ్రెస్ నాయకులు రాకేష్, బిక్షపతి, నాగులు, నర్సింహ రెడ్డి, బాధ్య నాయక్, శ్రీను నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరంలో సరస్వతి నది అంత్య పుష్కరాలను ప్రారంభించి

- కామకోటి 70వ పీఠాధిపతి సాక్షాత్ భగవత్ స్వరూపులు జగద్గురు శ్రీశ్రీశ్రీ విజయేంద్ర సరస్వతి స్వామి
- కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ ఆలయ కమిటీ చైర్మన్ చిట్టా ప్రగడ ప్రకాష్



**జమ్మికుంట మే 22 (ప్రజావాణి)** హర హర శంకర జయ జయ శంకర కంచి కామకోటి 70వ పీఠాధిపతి సాక్షాత్ భగవత్ స్వరూపులు జగద్గురు శ్రీశ్రీశ్రీ విజయేంద్ర సరస్వతి స్వామి వారు కాళేశ్వరంలో సరస్వతి నది అంత్య పుష్కరాలను ప్రారంభించి ఈరోజు ఉదయం కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ ఆలయ కమిటీ చైర్మన్ చిట్టా ప్రగడ ప్రకాష్ ఆహ్వానం మేరకు శ్రీ రామలింగేశ్వర ఆలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు. ఈ శుభ సందర్భంగా శ్రీ రామదాసు భక్త మండలి చెల్పూర్ వ్యవస్థాపక అధ్యక్షులు రామదాసు తిరుపతి రామదాసు భక్త మండలి సభ్యులు స్వామివారిని దర్శించి స్వామివారి వారి దివ్య ఆశీస్సులు పొందడం జరిగినది

# క్వింటా 5000 అంటూ.. రేషన్ బియ్యం అంటగడుతున్న కేటుగాళ్లు...!

- ఇందిరానగర్ రోటరీ నగర్ లో బియ్యం వ్యాపారుల మాయ
- రోజుకో చిరునామా చెబుతూ... నయవంచన



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ఖమ్మం జిల్లా కేంద్రంలో ప్రధానంగా ఇందిరా నగర్ రోటరీ నగర్ లో వీధి వీధి తిరుగుతూ నాణ్యమైన బియ్యం అంటూ క్వింటా 5000 చొప్పున బియ్యం అమ్మకాలు చేస్తూ రేషన్ బియ్యం అంటగడుతున్న వ్యవహారం ఖమ్మం నగరంలో వెలుగు చూసింది. ఇందిరానగర్ ప్రాంతానికి చెందిన ఓ పదవీ విరమణ చేసిన ఉద్యోగి కొనుగోలు చేసి మోసపోయినట్లు సమాచారం. బియ్యం అమ్మకాలు జరిపిన వ్యక్తులకు ఫోన్ చేసినా స్పందించలేదని తెలిసింది. బియ్యం కేటుగాళ్లు ఇచ్చిన చిరునామా ప్రకారం ఎంక్వయిరీ చేయగా ఆ ప్రాంతంలో అటువంటి బియ్యం వ్యాపారులు లేరని మోసపోయినట్లు అక్కడి స్థానికులు తెలపటంతోరిటైర్డ్ ఉద్యోగి మోసపోయినట్లు గుర్తించారు. కాగా ఖమ్మం నగరంలో సదరు కేటుగాళ్లు వారానికి వార్డు చొప్పున బియ్యం అమ్మకాలు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు తెలుస్తోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మోసాలకు పాల్పడుతున్న బియ్యం వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని పలువురు నగర ప్రజలు కోరుతున్నారు.

# షాబాద్ మండలంలో సెంట్రింగ్ కార్మికుల సమ్మె

- పాల్గొన్న అధ్యక్షుడు కృష్ణ, ఉప అధ్యక్షుడు ఆంజనేయులు, ఈ సి మెంబర్ రవి





**షాబాద్//మే 22( ప్రజావాణి)** షాబాద్ మండల కేంద్రంలో సెంట్రింగ్ కార్మికులు తమ డిమాండ్ల సాధన కోసం సమ్మెకు దిగారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కృష్ణ మాట్లాడుతూ, కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న జీవన వ్యయాలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, కార్మికులకు భద్రతా సౌకర్యాలు కల్పించాలని కోరారు. సమ్మెలో పాల్గొన్న కార్మికులు తమ హక్కుల కోసం ఐక్యంగా పోరాడతామని తెలిపారు. ప్రభుత్వం స్పందించి తక్షణమే చర్యలు తీసుకోకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఆంజనేయులు, ఈ సి మెంబర్ రవి,పలువురు కార్మిక నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితాను సమగ్రంగా రూపొందించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**ఓటరు జాబితాను సమగ్రంగా, పారదర్శకంగా ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తిగా సహకరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ పి.శ్రీజ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా, అనర్హుల పేర్లు తొలగించే లక్ష్యంతో ప్రత్యేక ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. 25 జూన్ 2026 నుంచి ప్రారంభమై 01 అక్టోబర్ 2026న తుది ఓటరు జాబితా ప్రచురణతో ముగుస్తుందని, 25 జూన్ నుంచి 24 జూలై వరకు బూత్ లెవల్ అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి ముందుగానే ముద్రించిన ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేస్తారని చెప్పారు. అనంతరం ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేసిన తర్వాత క్లెయిమ్స్, అభ్యంతరాలు స్వీకరిస్తారని కలెక్టర్ స్పష్టంగా చేశారు. విచారణలు, ధృవీకరణ ప్రక్రియ కొనసాగిన అనంతరం తుది ఓటరు జాబితా ప్రచురిస్తారని వివరించారు.ప్రతి ఇంటికి బిఎల్ఓలు కనీసం మూడు సార్లు వెళ్లి ఫారాల పంపిణీ, సేకరణ చేపడతారని పేర్కొన్నారు. మరణించిన, వలస వెళ్లిన, తదితర ఓటర్ల విషయంలో తగిన జాగ్రత్తలు వహించాలన్నారు. బూత్ లెవెల్ లో ఏజెంట్లను నియమించి తమ ఎన్నికల యంత్రాంగానికి సహకరించేలా చూడాలన్నారు. మ్యాపింగ్ పూర్తికాని ఓటర్లు జనన, పాస్‌పోర్ట్, విద్యార్హత , కుల, తదితర 12 రకాలు డాక్యుమెంట్స్ ను సమర్పించవలసి ఉందని పేర్కొన్నారు. ఓటర్లు అందరూ ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమంలో పాల్గొని సరైన వివరాలు అందించేలా తద్వారా పారదర్శకమైన, ఖచ్చితమైన ఓటరు జాబితా తయారీలో రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు. బూత్ లెవెల్ ఏజెంట్ల జాబితాలను వెంటనే సమర్పించాలని అన్నారు. ఫారం-6 ద్వారా కొత్త ఓటర్ల నమోదు, ఫారం-8 ద్వారా సవరణలు చేపడతామని తెలిపారు. ఆధార్ నంబర్ ఇవ్వడం పూర్తిగా ఐచ్ఛికమని స్పష్టం చేశారు. ఫారం నింపడంలో ఇబ్బందులు ఎదురైతే బీఎల్వోలు, హెల్ప్‌లైన్, ఈసీఐ ఓటర్స్ పోర్టల్ సేవలను వినియోగించు కోవచ్చన్నారు. ఇతర రాష్ట్రాలు లేదా విదేశాల్లో ఉన్న ఓటర్ల తరపున కుటుంబ సభ్యులు కూడా ఫారాలు సమర్పించవచ్చని తెలిపారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు అడిగిన సందేశాలకు కలెక్టర్ వివరంగా నివృత్తి చేశారు. రాజకీయ పార్టీలు బీఎల్ఏలను నియమించిన వెంటనే వారికి ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించేందుకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఎన్నికల సంబంధిత శాఖల అధికారులు, వివిధ రాజకీయ పార్టీల సభ్యులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# భారీగా రేషన్ బియ్యం పట్టివేత.. ఒకరి అరెస్ట్



**చెన్నారావుపేట మే 22 ప్రజావాణి** మండల పరిధిలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. గురిజాల గ్రామానికి చెందిన పోతు నరసింహారెడ్డి ఇంటి ముందు అశోక్ లేలాండ్ ట్రాలీ వాహనంలో (AP 24TB 9672) అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నట్లు టాస్క్‌ఫోర్స్ పోలీసులకు నమ్మదగిన సమాచారం అందింది. ఈ సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ ఎ.మధుసూదన్, ఇన్‌స్పెక్టర్ జి.బాబులాల్, ఎస్సై కె.సుధాకర్ తమ బృందంతో కలిసి అక్కడికి చేరుకుని ఆకస్మిక దాడి నిర్వహించారు. వాహనంలో తరలించడానికి సిద్ధంగా ఉంచిన 60 తెల్లటి బస్తాలలో సుమారు 25 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. వీటి మార్కెట్ విలువ సుమారు రూ. 87,500 ఉంటుందని అధికారులు అంచనా వేశారు. ఈ అక్రమ రవాణాకు పాల్పడుతున్న గురిజాల గ్రామానికి చెందిన గోలి రవీందర్ (46) అనే వ్యక్తిని పోలీసులు అక్కడికక్కడే అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన రేషన్ బియ్యం, రవాణాకు ఉపయోగించిన అశోక్ లేలాండ్ ట్రాలీ వాహనంతో పాటు నిందితుడిని తదుపరి చర్యల నిమిత్తం చెన్నారావుపేట పోలీసులకు అప్పగించినట్లు టాస్క్‌ఫోర్స్ అధికారులు వెల్లడించారు. ఈ దాడిలో చెన్నారావుపేట ఏఎస్ఐ లక్ష్మణమూర్తి, పోలీస్ సిబ్బంది,టాస్క్‌ఫోర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకోవద్దు..!

- సిద్ధాపూర్‌లో డంపింగ్ యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ కలెక్టర్‌కు వినతిపత్రం..!
- డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు భూమి కేటాయిస్తే..!
- తామంతా రాజీనామాలకు కూడా సిద్ధపడతాం - ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..!



**షాద్ నగర్ ప్రజా వాణి మే 22:**కొంగరకలాన్‌లో జరిగిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' రంగారెడ్డి జిల్లా స్థాయి సమావేశం వేదికగా సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ వివాదం చర్చనీయాంశమైంది. కొత్తూరు మండలంలో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ కోసం ఎట్టి పరిస్థితుల్లోనూ భూమి కేటాయించొద్దు అని డిమాండ్ చేస్తూ కొత్తూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్లారం శేఖర్ రెడ్డి, సీనియర్ నేత, మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్ ఆధ్వర్యంలో మండల సర్పంచులు 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' రంగారెడ్డి జిల్లా స్థాయి సమావేశంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సమక్షంలో స్థానిక ప్రజాప్రతినిధులు తమ నిరసనను గట్టిగా వినిపించారు. అధికారులు ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకోకూడదని, ప్రజల అభీష్టమే పరమావధిగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. దీనికి మద్దతుగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కలెక్టర్‌తో మాట్లాడుతూ... ప్రజల ప్రయోజనాలను పణంగా పెట్టి డంపింగ్ యార్డ్ కోసం భూమి కేటాయిస్తే తామంతా రాజీనామాలకు కూడా సిద్ధపడతామని హెచ్చరించారు. సిద్ధాపూర్ పరిసర ప్రాంతాల ప్రజల ఆరోగ్య రక్షణ దృష్ట్యా ఈ ప్రతిపాదనను తక్షణమే వెనక్కి తీసుకోవాలని ప్రజాప్రతినిధులు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు...

# నల్లవెల్లి శంకర్ స్వరూప దంపతులు వారి30వ పెళ్లిరోజు సందర్భంగా 250 మంది ఉపాధి హామీ కూలీలకు సల్ల పాకెట్లు పంపిణీ

- అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో శంకర్ స్వరూప దంపతుల పెండ్లి రోజు సందర్భంగా 250 మంది ఉపాధి హామీ కూలీలకు సల్ల ప్యాకేట్లు పంపిణీ







**జమ్మికుంట మే 22 (ప్రజావాణి)**కరీంనగర్ జిల్లా వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ కూలి పనులలో భాగంగా వేసవి కాలం దృష్టి లో ఉంచుకొని అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో నల్లవెల్లి శంకర్ స్వరూప దంపతులు వారి30వ పెళ్లిరోజు సందర్భంగా ఈరోజు 250 మంది ఉపాధి హామీ కూలీలకు సల్ల పాకెట్లు పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమానికి పాల్గొన్న మల్లారెడ్డిపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి సుంకరి శ్రీనివాసరావు తన చేతుల మీదుగా పంపిణీ చేసి అనంతరం మాట్లాడుతూ నల్లవెల్లి శంకర్ స్వరూప దంపతులు వారి పెళ్లి రోజు సందర్భంగా మా 250మంది ఉపాధి హామీలకు సల్ల ప్యాకేట్లు పంచడం అభినందనీయమని , ఇలాంటి కార్యక్రమాలను అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపకుడు గోనెల సమ్మన్న ముందుండి నడిపిస్తున్నందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ మా వంతు సహకారం ఎల్లవేళలా గ్రామ ప్రజలకు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్ 9 వార్డు సభ్యులు గంధం ప్రశాంత్,ఫీల్డ్ అసిస్టెంట్ మోరె మహేష్, అమ్మ ఫౌండేషన్ సభ్యులు గుమ్మడి సంపత్,రాయణవేణి సంపత్.పూదరి సమ్మయ్య,గోనెల పెద్ద సమ్మయ్య,గోనెల నర్సయ్య,కర్రె మల్లికార్జున్,గోనెల నడిపి సమ్మయ్య,పూదరి హారీష్,దూలం గోపి,దూలం కనుకయ్య,రాయణవేణి కనుకయ్య ఉపాధి హామీ కూలీలు తది తరులు పాల్గొన్నారు.

# కల్వచర్ల గ్రామంలో విద్యుత్ సమస్యలకు పరిష్కారం

- సమస్య తెలిపిన వెంటనే స్పందించి డి టి ఆర్ ఏర్పాటు.
- మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి.





**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి మే 22.**రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని ఆర్ అండ్ బి మెయిన్ రోడ్డులో ఓవర్‌లోడ్ సమస్యతో పాటు త్రీఫేస్ విద్యుత్,లో వోల్టేజ్ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని స్థానిక ప్రజల తరఫున మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.గ్రామంలో నెలకొన్న లో వోల్టేజ్, త్రీఫేస్ కరెంటు సమస్యల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియజేయగా,వెంటనే స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు రెండు రోజుల క్రితం గ్రామాన్ని స్వయంగా పర్యటించి పరిస్థితిని పరిశీలించారు. శుక్రవారం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య దృష్ట్యా డి టి ఆర్ ఏర్పాటు చేయడం పట్ల అధికారులకు గంట వెంకట రమణ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ ఎండి మౌలానా, లైన్ ఇన్స్పెక్టర్ ఉడుత భూమయ్య ,లైన్మెన్ ఆకుల శ్రీనివాస్ ,అసిస్టెంట్ లైన్మెన్ రాజ్ కుమార్ నాయక్ హెల్పర్ వి లక్ష్మణ్,కొట్టే స్వామి,ఐతం కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఉద్దానం జీడి పిక్కల కొనుగోళ్లలో దళారుల చేతిలో మద్దతు ధర చిక్కుకుంది.

- మాయ మాటలతో జీడి రైతులను ధగా చేస్తున్న,దళారీలు
- తాము చెప్పిన మద్దతు ధరకు ఇవ్వాలి పిక్కలు ఇవ్వాలి..
- మౌనములో రైతు సంఘాలు
- 80 కేజీల బస్తా 18 వేలుకు కొనాలని ఎమ్మెల్యే కు వినతి పత్రము ఇచ్చిన రైతు సంఘము





**పలాస ప్రజావాణి ప్రతినిధి** ఉద్దాన ప్రాంతములో ప్రధా న జీవనాధారంగా పండిస్తున్న జీడి జీడి రైతులను అటు సర్కార్ ఇటు దళారులు మధ్య నలిగి పోతున్నారు.. పలాస, వజ్రపు కొత్తూరు, మందస మండలం లోని సుమారు వేలాది ఎకరాల్లో పండిస్తున్న జీడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతూ అనేక ఉద్యమాలు జరిగాయి. ప్రస్తుతం ఉద్దానములో జీడి రైతులు మద్దతు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారూ. ఉద్యమ కారులు, ప్రజాసంఘాలు బలము తగ్గిపోతుంది .దీంతో జీడి కొనుగోళ్ళు విషయము లో ఇక్కడ మధ్య దళారుల చేతిలో మద్దతు ధర చిక్కుకుంది. వారు చెప్పిన ధరకే పిక్కలు కొనుగోళ్లు చేయాలని జీడి రైతులు అవేదన వ్యక్తము చేస్తున్నారు.జీడి పిక్కలు మద్దతు ధర కోసము ప్రభుత్వము జోక్యం చేసుకొని రైతులకు న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు ..

# తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా 12వ మహాసభలను జయప్రదం చేయండి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కందుకూరి జగన్



**షాద్ నగర్ ప్రజావాణి మే 22 :**జూన్ 13, 14 తేదీలలో షాద్నగర్‌లో జరగనున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా 12వ మహాసభలను విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కందుకూరు జగన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా షాద్నగర్ పట్టణంలోని సంఘం కార్యాలయంలో నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశం డివిజన్ కన్వీనర్ శ్రీను నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి కందుకూరి జగన్ మాట్లాడుతూ జిల్లాలో రియల్ ఎస్టేట్ పేరుతో పేదల భూములు కబ్జాకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలు దున్నుతున్న భూములకు హక్కులు కల్పించాలని, ఇల్లు లేని పేదలకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేసి 14 రకాల నిత్యావసర వస్తువులను చౌక దుకాణాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందించాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రజలపై భారాలు మోపకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల కనీస అవసరాలు తీర్చే దిశగా పనిచేయాలని, పెంచిన పెట్రోల్, డీజిల్ మరియు నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని, దున్నేవానికి భూమి ఇవ్వాలని, కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని, ప్రభుత్వ భూములను పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు ఆసరా, వితంతు, వికలాంగుల పెన్షన్లు పెంచాలని, కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధి కార్మికుల కోసం ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసే కుట్రను కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలకు మరింత దగ్గరగా పనిచేయడానికి ఈ జిల్లా మహాసభలను షాద్నగర్ ప్రాంతంలో నిర్వహిస్తున్నామని, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అంజయ్య, ఉపాధ్యక్షులు సిహెచ్ జంగయ్య, కాకి రమేష్, సహాయ కార్యదర్శులు కుమార్, గణేష్ తదితరులు పాల్గొన్నారు..

# అజాగ్రత్తతో పంట తగలబెట్టిన రైతుపై చర్యలు తీసుకోవాలి

- బాధితురాలు భాగ్యమ్మ



అజాగ్రత్తతో పంట తగలబెట్టిన రైతుపై చర్యలు తీసుకోవాలి





**చెన్నారావుపేట మే 22 ప్రజావాణి :**మరో రైతు అజాగ్రత్త వల్ల చేతికొచ్చిన వరి పంట పూర్తిగా బూడిదపాలైందని చెన్నారావుపేట గ్రామానికి చెందిన జినికిరి భాగ్యమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం.. తన 20 గుంటల భూమిలో సాగు చేసిన వరి పంట కోతకు రాగా, కింద పొలం రైతు నాంపల్లి రాములు తన పొలంలో కోయలు (పంట వ్యర్థాలు) తగలబెట్టాడు. ఆ మంటలు భాగ్యమ్మ పొలానికి వ్యాపించి, సుమారు 40 వేల రూపాయల నష్టం వాటిల్లింది. గతంలోనూ ఇదే రైతు వల్ల పలువురి గడ్డివాములు కాలిపోయాయని, చుట్టుపక్కల రైతులు కూడా నష్టపోయారని ఆమె పేర్కొన్నారు. ఈ విషయమై సదరు రైతుపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక పోలీస్ స్టేషన్‌లో భాగ్యమ్మ ఫిర్యాదు చేశారు.

# మూడు మ్యాచ్‌లు.. నాలుగు జట్లు.. ఒక బెర్త్.. ప్లేఆఫ్స్ చేరే చివరి జట్టేది

ఐపీఎల్ 2026లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ టైటాన్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ ఇప్పటికే ప్లేఆఫ్స్ చేరాయి. మిగిలిన ఒక్క బెర్త్ కోసం నాలుగు జట్లు పోటీ పడుతున్నాయి. అయితే మిగిలింది 3 మ్యాచ్‌లు మాత్రమే. ఈ నాలుగు జట్లలోనూ రాజస్థాన్ రాయల్స్‌కు ప్లేఆఫ్స్ అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ జట్టు మాత్రమే ఇతర జట్ల ఫలితాలతో సంబంధం లేకుండా టాప్-4లో చోటు దక్కించుకోగలదు. మిగతా మూడు జట్లలో రెండు గెలిచినా ఇతర జట్ల సమీకరణాలు కీలకం అవుతాయి.

ఐపీఎల్ 2026లో ఇప్పటికే మూడు జట్లు ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించగా.. చివరి స్థానం కోసం నాలుగు జట్లు పోటీ పడుతున్నాయి. లీగ్ దశలో మరో మూడు మ్యాచ్‌లే (సన్‌రైజర్స్ జం బెంగళూరు మ్యాచ్ మినహాయిస్తే) మిగిలి ఉన్నాయి. ఈ మూడు మ్యాచ్‌ల్లో ఎవరు గెలుస్తారు..? ప్లేఆఫ్స్‌కు ఎవరు అర్హత సాధిస్తారనేది ఆసక్తికరంగా మారింది.

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతోపాటు గుజరాత్ టైటాన్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించాయి. గురువారం రాత్రి గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 89 పరుగుల తేడాతో ఓడిన చెన్నై సూపర్ కింగ్స్ ప్లేఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించింది. దీంతో మిగిలిన ఏకైక బెర్త్ కోసం రాజస్థాన్ రాయల్స్, పంజాబ్ కింగ్స్, కోల్‌కతా నైట్ రైడర్స్, ఢిల్లీ క్యాపిటల్స్ పోటీలో ఉన్నాయి. ఈ నాలుగు జట్లలో ప్లేఆఫ్స్ చేరడానికి ఏ జట్టు ఏం చేయాలో చూద్దాం.రాజస్థాన్ రాయల్స్ ప్లేఆఫ్స్ చేరడానికి ఎక్కువ అవకాశాలు ఉన్న జట్టు రాజస్థాన్ రాయల్స్. ఇప్పటి వరకూ 13 మ్యాచ్‌లు ఆడిన రాజస్థాన్ 7 విజయాలతో 14 పాయింట్లు సాధించింది. ఆదివారం మధ్యాహ్నం ముంబై ఇండియన్స్‌పై గెలిస్తే చాలు 16 పాయింట్లతో ప్లేఆఫ్స్‌కు అర్హత సాధిస్తుంది. ఒకవేళ ముంబై ఇండియన్స్ చేతుల్లో ఓడినా ప్లేఆఫ్స్‌కు చేరాలంటే మాత్రం.. లక్నో చేతిలో పంజాబ్ కింగ్స్ ఓడిపోవాలి. అలాగే ఢిల్లీ చేతిలో కోల్‌కతా తక్కువ తేడాతో ఓడిపోవాలి. అయితే రాజస్థాన్ నెట్ రన్ రేట్ (o0.083) కూడా చాలా తక్కువగా ఉంది. కాబట్టి ముంబై చేతిలో ఓడినా తక్కువ మార్జిన్‌తో ఓడాలి.

పంజాబ్ కింగ్స్:ఈ సీజన్‌ను అద్భుతమైన విజయాలతో ఆరంభించిన పంజాబ్ కింగ్స్.. ఆ తర్వాత వరుస ఓటములతో ప్లేఆఫ్స్ చేరే అవకాశాలను కష్టతరంగా మార్చుకుంది. శనివారం



లక్నోతో జరిగే మ్యాచ్‌లో పంజాబ్ గెలిచి తీరాలి. అప్పుడు పంజాబ్ ఖాతాలో 15 పాయింట్లు చేరతాయి. అంతే కాకుండా రాజస్థాన్ రాయల్స్‌ను ముంబై ఇండియన్స్ ఓడించాలి. అయినా సరే పంజాబ్ ప్లేఆఫ్స్ చేరుతుందని చెప్పలేం. ఎందుకంటే చివరి లీగ్ మ్యాచ్‌లో కోల్‌కతా గనుక ఢిల్లీపై ఘన విజయం సాధిస్తే 15 పాయింట్లతోపాటు మెరుగైన నెట్ రన్ రేట్ సాయంతో ప్లేఆఫ్స్ చేరుకుంటుంది. ఈ పరిస్థితి రావొద్దంటే లక్నోపై పంజాబ్ కూడా ఘన విజయం సాధించాలి. ముంబై చేతిలో రాజస్థాన్ ఓడిపోయి.. మిగతా రెండు మ్యాచ్‌లు రద్దయినా సరే పంజాబ్ ప్లేఆఫ్స్ చేరుకుంటుంది. కానీ రెండు మ్యాచ్‌లు రద్దవడానికి అవకాశాలు చాలా తక్కువ.కోల్‌కతా నైట్ రైడర్స్:ఐపీఎల్ 2026ను వరుస ఓటములతో ప్రారంభించిన కోల్‌కతా నైట్ రైడర్స్ ఆ తర్వాత అద్భుతంగా పుంజుకుంది. తొలి 6 మ్యాచ్‌ల్లో పంజాబ్‌తో మ్యాచ్ రద్దవడం మినహా అన్నింట్లో ఓడిన నైట్ రైడర్స్.. తర్వాతి 7 మ్యాచ్‌ల్లో ఆరు విజయాలు నమోదు చేసింది. ప్రస్తుతం ఈ జట్టు ఖాతాలోనూ పంజాబ్‌లాగే 13 పాయింట్లు ఉన్నాయి. కానీ నెట్ రన్ రేట్ (o0.011) తక్కువగా ఉంది. కోల్‌కతా టాప్-4లో నిలవాలంటే.. ముంబై చేతిలో రాజస్థాన్, లక్నో చేతిలో పంజాబ్ ఓడిపోవాలి. పంజాబ్ గెలిచినా తక్కువ తేడాతో గెలిచి, ఢిల్లీపై కోల్‌కతా భారీ తేడాతో గెలవాలి. అప్పుడు పాయింట్లు సమమైనా సరే మెరుగైన నెట్ రన్ రేట్ సాయంతో ప్లేఆఫ్స్ చేరుతుంది.

ఢిల్లీ క్యాపిటల్స్:ఢిల్లీ జట్టు గణాంకాల ప్రకారం ప్లేఆఫ్స్ రేసులో ఉంది. కానీ టాప్-4లో నిలవడం చాలా కష్టం. ప్లేఆఫ్స్ రేసులో ఉన్న నాలుగు జట్లలో ఢిల్లీ నెట్ రన్ రేట్ (-0.871) చాలా దారుణంగా ఉంది. ఢిల్లీ ప్లేఆఫ్స్ చేరాలంటే.. కోల్‌కతాపై రీసౌండ్ విక్టరీ సాధించాలి. రాజస్థాన్ రాయల్స్‌ను ముంబై ఇండియన్స్ చిత్తు చిత్తుగా ఓడించాలి. అలాగే పంజాబ్ కింగ్స్‌ను లక్నో ఓడించాలి. అప్పుడే ఢిల్లీ టాప్-4లో ఒకటిగా నిలుస్తుంది.

# ఆర్సీబీతో అమీతుమీ.. ఇలా గెలిస్తేనే క్వాలిఫయర్ 1లో సన్‌రైజర్స్..

పంతొమ్మిదో సీజన్‌లో బ్యాటర్ల విధ్వంసానికి, బౌలర్ల సంచలన ప్రదర్శన తోడవ్వగా ప్లే ఆఫ్స్‌కు దూసుకెళ్లిన సన్‌రైజర్స్ హైదరాబాద్ క్వాలిఫయర్ 1 ఆడేందుకు పోటీ పడుతోంది. సొంతగడ్డపై జరుగుతున్న చివరి లీగ్ మ్యాచ్‌లో టేబుల్ టాపర్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కమిన్స్ సేన ఢీ కొడుతోంది. ఈ మ్యాచ్‌లో భారీ తేడాతో గెలిస్తే 18 పాయింట్లతో రెండో స్థానానికి దూసుకెళ్లడం ఖాయం. దాంతో.. ఉప్పల్ స్టేడియంలో ఆర్సీబీని చిత్తు చేసి.. ఆరంభ పోరులో ఎదురైన ఓటమికి ప్రతీకారం తీర్చుకోవాలని ఆరెంజ్ ఆర్మీ పట్టుదలతో ఉంది.ప్రస్తుతం ఆర్సీబీ 9 విజయాలు 18 పాయింట్లతో అగ్రస్థానంలో ఉండగా.. చెన్నై సూపర్ కింగ్స్‌ను 89 పరుగుల తేడాతో చిత్తు చేసిన గుజరాత్ టైటాన్స్ 18 పాయింట్లతో రెండో ర్యాంకులో పాగా వేసింది. 16 పాయింట్లతో మూడులో కొనసాగుతున్న సన్‌రైజర్స్ హైదరాబాద్ చివరి లీగ్ మ్యాచ్‌లో బెంగళూరుతో తలపడుతోంది. ఉప్పల్ స్టేడియంలో ఈ సీజన్‌లో వరుసగా ఐదు మ్యాచుల్లో



గెలుపొందిన ఆరెంజ్ ఆర్మీ అదే ఉత్సాహంతో ఆర్సీబీకి చెక్ పెట్టాలని భావిస్తోంది.

88 పరుగుల తేడాతోసన్‌రైజర్స్ హైదరాబాద్ టాప్-2లోకి దూసుకెళ్లాలంటే ఈ మ్యాచ్‌లో గెలిస్తే సరిపోదు.. పరుగుల అంతరం భారీగా ఉండాలి. అంటే.. తొలుత బ్యాటింగ్ చేసి 220 కొడితే ఆర్సీబీని 88 పరుగుల తేడాతో ఓడించాలి. ఒకవేళ రెండొందలు కొడితే 87 పరుగుల తేడాతో డిఫెండింగ్ ఛాంపియన్‌ను చిత్తు చేయాలి. అదే ఛేజింగ్ విషయానికొస్తే.. 150 పరుగుల లక్ష్యాన్ని 11.1 ఓవర్లలో లేదా 11.3 ఓవర్లలో అందుకోవాలి. అప్పుడే రన్‌రేటు(o0.695)లో గుజరాత్‌ను, ఆర్సీబీని వెనక్కి నెట్టేసి సన్‌రైజర్స్ ముందుకెళ్తుంది.

# సీఎస్‌కే కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్‌కు జరిమానా



చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ జరిమానా పడింది. గుజరాత్ టైటాన్స్‌తో గురువారం జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో స్లో ఓవర్ రేట్ కారణంగా అతనికి ఫైన్ పడింది. చెన్నైతో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ జట్టు 89 రన్స్ తేడాతో విజయం సాధించింది. దీంతో అయిదు సార్లు చాంపియన్ అయిన చెన్నై ప్లే ఆఫ్స్‌కు అర్హత కోల్పోయింది. చెన్నై జట్టు రెండో అఫెన్స్‌గా భావిస్తూ .. ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.22 కింద జరిమానా విధించారు. గైక్వాడ్‌కు 24 లక్షల ఫైన్ వేసినట్లు ఐపీఎల్ తన ప్రటకనలో తెలిపింది. చెన్నై జట్టులోని మిగితా సభ్యులకు, ఇంపాక్ట్ ప్లేయర్‌కు కూడా 6 లక్షల జరిమానా లేదా 25 శాతం మ్యాచ్ ఫీజులో కోత విధించనున్నట్లు ఐపీఎల్ తన ప్రకటనలో చెప్పింది.ఐదుసార్లు చాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ కథ ఈ యేటి ఐపీఎల్‌లో ముగిసింది. గుజరాత్ టైటాన్స్ ఇచ్చిన ఆఖరి పంచ్‌కు 19వ సీజన్‌లో లీగ్ దశలోనే ఇంటిదారి పట్టింది. బ్యాటింగ్, బౌలిం గ్‌లో తేలిపోయిన చెన్నై జట్టు గురువారం జరిగిన తమ ఆఖరి మ్యాచ్‌లో 89 పరుగుల తేడాతో టైటాన్స్ చేతిలో చిత్తయింది. దాంతో సాంకేతికంగా మాత్రమే రేసులో ఉన్న చెన్నై ఆశలు పూర్తిగా ఆవిరయ్యాయి. మరోవైపు వరుసగా ఐదు విజయాల తర్వాత గత పోరులో కోల్‌కతా చేతిలో ఓడిన టైటాన్స్.. సీఎస్కేపై భారీ విజయంతో రెండో స్థానాన్ని పదిలం చేసుకుంది.తొలుత సాయి సుదర్శన్ (53 బంతుల్లో 7ఫోర్లు, 4సిక్సర్లతో 84), కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (37 బంతుల్లో 7ఫోర్లు, 3సిక్సర్లతో 64), బట్లర్(27 బంతుల్లో 5ఫోర్లు, 4సిక్సర్లతో 57 నాటౌట్), అర్ధసెంచరీలతో గుజరాత్ 20 ఓవర్లలో 229/4 స్కోరు చేసింది. అనంతరం మహ్మద్ సిరాజ్ (3/26), రబాడ (3/32), రషీద్ ఖాన్ (3/18) బౌలింగ్ దెబ్బకు సీఎస్కే 13.4 ఓవర్లలో 140 రన్స్‌కే ఆలౌటైంది. శివం దూబే (17 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్సర్లతో 47) తప్ప మిగతా బ్యాటర్లు నిరాశపరిచారు. సిరాజ్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది.

# సన్‌రైజర్స్ టాప్-2లో నిలవాలంటే.. ఆర్సీబీపై ఎంత తేడాతో గెలవాలంటే?

ఐపీఎల్ 2026లో భాగంగా హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో చివరి లీగ్ మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్‌లో బెంగళూరుతో ఆర్సీబీ నేడు తలపడనుంది. ఈ మ్యాచ్‌లో హైదరాబాద్ భారీ తేడాతో గెలిస్తేనే టాప్-2లో నిలుస్తుంది. లేకపోతే మూడో స్థానంతో సరిపెట్టుకొని ప్లేఆఫ్స్‌లో ఎలిమినేటర్ మ్యాచ్ ఆడాల్సి ఉంటుంది.

ఐపీఎల్ 2026లో భాగంగా నేడు (శుక్రవారం) సన్‌రైజర్స్ హైదరాబాద్, రాయల్ ఛాలెంజర్స్ జట్ల మధ్య కీలక మ్యాచ్ జరగనుంది. ఇప్పటికే ఈ రెండు జట్లు ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించాయి. ఆర్సీబీ పాయింట్ల పట్టికలోనూ అగ్రస్థానంలో ఉంది. కాబట్టి బెంగళూరుకు ఇది పెద్దగా ప్రాధాన్యం లేని మ్యాచ్. కానీ సన్‌రైజర్స్ టాప్-2లో నిలవాలంటే ఈ మ్యాచ్‌లో గెలవాల్సిందే. అదీ కూడా భారీ తేడాతో విజయం సాధించాల్సి ఉంటుంది. కాబట్టి హైదరాబాద్ వైపు నుంచి చూస్తే ఇది బిగ్ మ్యాచ్.

ఈ సీజన్ తొలి మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తలపడ్డాయి. ఆ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ 9 వికెట్ల నష్టానికి 201 పరుగులు చేసింది. అయితే ఆర్సీబీ ఈ లక్ష్యాన్ని కేవలం 15.4 ఓవర్లలోనే ఛేదించింది. చిన్నస్వామి స్టేడియం వేదికగా జరిగిన ఫస్ట్ మ్యాచ్‌లో ఓడిన సన్‌రైజర్స్.. ఇప్పుడు ఉప్పల్ వేదికగా జరగనున్న చివరి లీగ్ మ్యాచ్‌లో ఓడించి ఆర్సీబీపై ప్రతీకారం తీర్చుకోవాలని భావిస్తోంది.గురువారం రాత్రి జరిగిన మ్యాచ్‌లో చెన్నైను ఓడించిన గుజరాత్ పాయింట్ల పట్టికలో రెండో స్థానానికి చేరుకుంది. గుజరాత్‌ను వెనక్కి నెట్టి సన్‌రైజర్స్ టాప్-2లో నిలవాలంటే.. ఆర్సీబీపై ఘన విజయం సాధించాలి.ఈ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ ముందుగా బ్యాటింగ్ చేసి.. 180కిపైగా పరుగులు చేసింది అనుకుంటే.. బెంగళూరుపై 87-89 రన్స్ తేడాతో విజయం సాధించాలి. ఆరెంజ్ ఆర్మీ ఫస్ట్ బ్యాటింగ్ చేసి 229 రన్స్ చేస్తే.. ఆర్సీబీని 140 రన్స్‌కే పరిమితం చేయాలి.ఒకవేళ సన్‌రైజర్స్ ఛేజింగ్ చేయాల్సి వస్తే.. లక్ష్యం ఎంతైనా సరే 11 ఓవర్లలో ఛేధించాలి. ఒకవేళ ఆర్సీబీ ముందు బ్యాటింగ్ చేసి తక్కువ స్కోరుకే పరిమితమైతే సరే, కానీ 200కుపైగా రన్స్ చేస్తే మాత్రం.. 11 ఓవర్లలో గెలవడం సాధ్యం కాకపోవచ్చు. బెంగళూరుపై ఘనవిజయం సాధించి.. సన్‌రైజర్స్ టాప్-2లో నిలిస్తే అది నిజంగానే గొప్ప విషయం అవుతుంది.

ఒకవేళ ఆర్సీబీ చేతిలో ఓడినా.. లేదా పైన



పేర్కొన్న ఈక్వేషన్ ప్రకారం గెలవలేకపోయినా సన్‌రైజర్స్ టాప్-3తో గ్రూప్ దశను ముగిస్తుంది. అంటే నాలుగో స్థానంలో నిలిచే జట్టుతో ఎలిమినేటర్ మ్యాచ్ ఆడాల్సి ఉంటుంది. టాప్-2లో నిలిస్తే.. ప్లేఆఫ్స్‌లో క్వాలిఫైయర్-1లో ఓడినప్పటికీ.. ఫైనల్ చేరడానికి మరో అవకాశం ఉంటుందనే సంగతి తెలిసిందే.హెడ్ టు హెడ్ రికార్డు ఇలా..సన్‌రైజర్స్, రాయల్ ఛాలెంజర్స్ ఇప్పటి వరకూ 27సార్లు ముఖాముఖి తలపడగా.. సన్‌రైజర్స్ 14సార్లు, ఆర్సీబీ 12సార్లు గెలిచాయి. ఒక మ్యాచ్‌లో ఫలితం తేలలేదు. కానీ 2023 నుంచి చూస్తే.. బెంగళూరు మూడుసార్లు, హైదరాబాద్ రెండుసార్లు గెలిచాయి. హోం గ్రౌండ్‌లో ఆరెంజ్ ఆర్మీ 6-3 తేడాతో ఆర్సీబీపై పై చేయి సాధించింది.ధర్మశాలలో జరిగిన చివరి మ్యాచ్‌లో కెప్టెన్ రజత్ పాటిదార్ ఆడలేదు. దీంతో జితేష్ శర్మ కెప్టెన్‌గా వ్యవహరించాడు. హైదరాబాద్‌తో మ్యాచ్‌లో పాటిదార్ బరిలోకి దిగనున్నాడు.ఎవరెవరు కీలకం..ఆర్సీబీ బ్యాటర్లలో విరాట్ కోహ్లి, పడిక్కల్ మంచి ఫామ్‌లో ఉండగా.. గత మ్యాచ్‌లో వెంకటేష్ అయ్యర్ చెలరేగాడు. బౌలింగ్‌లో భువనేశ్వర్ కుమార్ అదరగొడుతుండగా.. హేజిల్‌వుడ్ ప్రత్యర్థి బ్యాటర్లను కట్టడి చేస్తున్నాడు. రసిక్ దార్ కూడా రాణిస్తున్నాడు. కృనాల్ పాండ్య రూ పంలో మంచి స్పిన్ ఆల్‌రౌండర్ ఆ జట్టులో ఉన్నాడు.

# గుజరాత్ చేతిలో చిత్తుగా ఓడి.. సన్‌రైజర్స్‌ను దెబ్బకొట్టిన చెన్నై.. రెండుసార్లు ఓడించినందుకు ఓటమితోనే రిటర్న్ గిఫ్ట్..!

ఐపీఎల్ 2026లో ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించకుండానే చెన్నై సూపర్ కింగ్స్ లీగ్ నుంచి నిష్క్రమించింది. ఆఖరి మ్యాచ్‌లో గుజరాత్ చేతిలో చిత్తుగా ఓడిపోవడంతో.. ఎక్కడో మిణుకు మిణుకుమంటున్న చెన్నై ప్లేఆఫ్స్ ఆశలు పూర్తిగా అడుగంటాయి. అంతే కాదు చెన్నై దారుణ ఓటమి సన్‌రైజర్స్‌పైనా ప్రభావం చూపుతోంది. ఆరెంజ్ ఆర్మీ టాప్-2తో లీగ్ దశను ముగించడానికి ఉన్న అవకాశాలను చెన్నై పరాజయం దెబ్బతీసింది. సన్‌రైజర్స్ ఇప్పుడు టాప్-2లో నిలవడం అనేది చాలా కష్టంగా మారింది.

ఐపీఎల్ 2026లో చెన్నై సూపర్ కింగ్స్ ప్రస్థానం ముగిసింది. ఐదు ట్రోఫీలతో లీగ్ చరిత్రలోనే బలమైన జట్లలో ఒకటిగా గుర్తింపు పొందిన చెన్నై.. వరుసగా మూడో సీజన్లోనూ ప్లేఆఫ్స్ చేరడంలో విఫలమైంది. వరుసగా చివరి మూడు మ్యాచ్‌లు ఓడిన సీఎస్కే.. ఈ సీజన్లో టాప్-4లో నిలిచే అవకాశాన్ని కోల్పోయింది. గుజరాత్‌తో మ్యాచ్ గెలిస్తే.. ఇతర జట్ల సమీకరణాల ఆధారంగా ప్లేఆఫ్స్



చేరే అవకాశం ఉందని చెన్నై ఫ్యాన్స్ భావించారు. అయితే ఈ మ్యాచ్‌లోనూ సీఎస్కే చిత్తుగా ఓడింది. దీంతో ఈ సీజన్‌లో తన ప్రస్థానాన్ని ముగించింది.కీలకమైన మ్యాచ్‌లో చెన్నై టాస్ గెలిచినప్పటికీ ఫలితం లేకపోయింది. గుజరాత్ టైటాన్స్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించిన చెన్నై బౌలింగ్‌లో తేలిపోయింది. ఓపెనర్లు సాయి సుదర్శన్ (53 బంతుల్లో 84), కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (37 బంతుల్లో 64) తొలి వికెట్‌కు 12.2 ఓవర్లలో 125 పరుగులు జోడించారు. మూడో స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన జోస్ బట్లర్ 27 బంతుల్లోనే 57 పరుగులతో అజేయంగా నిలిచాడు. దీంతో గుజరాత్ టైటాన్స్ 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 229 రన్స్ చేసింది. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన చెన్నై 140 పరుగులకే ఆలౌట్ అయ్యింది. ఆఖర్లో శివమ్ దూబే (17 బంతుల్లో 47) మెరుపులు మెరిపించినప్పటికీ.. భారీ తేడాతో సీఎస్కే పరాజయం పాలైంది. ఈ ఓటమితో చెన్నై టోర్నీ నుంచి నిష్క్రమించింది. అంతే కాదు ఈ సీజన్లో తమపై రెండుసార్లు గెలిచిన సన్‌రైజర్స్‌ను సైతం చెన్నై దెబ్బకొట్టింది.

గుజరాత్ టైటాన్స్‌తో మ్యాచ్‌లో చెన్నై గెలిస్తే.. ఆఖరి మ్యాచ్‌లో ఆర్సీబీని ఓడిస్తే సన్‌రైజర్స్ హైదరాబాద్ టాప్-2తో లీగ్ దశను ముగించే అవకాశాలు ఉండేవి. కానీ చెన్నై ఓటమితో దెబ్బకు ఈక్వేషన్ మారిపోయింది. సీఎస్కేపై గెలిచిన గుజరాత్.. 18 పాయింట్లు, o0.695 నెట్ రన్ రేట్‌తో లీగ్ దశను ముగించింది. ప్రస్తుతం ఆ జట్టు రెండో స్థానానికి చేరుకొని, హైదరాబాద్‌ను మూడో ప్లేస్‌కు నెట్టేసింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 13 మ్యాచ్‌ల్లో 18 పాయింట్లు, o1.065 నెట్ రన్ రేట్‌తో అగ్రస్థానంలో ఉంది.ఇవాళ (శుక్రవారం) ఆర్సీబీతో సన్‌రైజర్స్ తలపడనుంది. ఈ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ భారీ తేడాతో గెలిస్తేనే పాయింట్ల పట్టికలో రెండో స్థానంతో లీగ్ దశను ముగిస్తుంది. ఈ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ ముందు బ్యాటింగ్ చేసి 250 పరుగులు చేస్తే.. ఆర్సీబీపై 90 రన్స్ తేడాతో గెలవాలి. ఒకవేళ సన్‌రైజర్స్ రెండోసారి ఛేధించాలి.

# ఫిట్ నెస్ ఉన్నంత వరకు రోహిత్, కోహ్లీ ఆడాలి : కిరణ్ మోరే

ఇండియన్ క్రికెట్ లెజెండ్స్ విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ తమ ఫామ్, ఫిట్‌నెస్ నిలబెటుకున్నంత కాలం అంతర్జాతీయ క్రికెట్‌లో ఆడాలని మాజీ భారత మాజీ క్రికెటర్, చీఫ్ సెలెక్టర్ కిరణ్ మోర్ ఆకాంక్షించారు. వారిద్దరిని బలవంతంగా రిటైర్ చేయించే ఆలోచన సరైంది కాదన్నారు. పరుగులు చేస్తున్నంత కాలం వారిని కొనసాగించడచం ఉత్తమం అని పేర్కొన్నారు. గాజియాబాద్‌లో జరుగుతున్న 'బియాండ్ రీచ్ ప్రీమియర్ లీగ్' ట్రయల్స్ సందర్భంగా కిరణ్ మోరే మీడియాతో మాట్లాడారు. రోకోకు ఇప్పటికి విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఉందని గుర్తు చేశారు. వీరిద్దరూ కలసి ఆడటం చూడటానికి ఎంతో బాగుంటుందని చెప్పారు.వీరి రిటైర్మెంట్ పై ఎలాంటి చర్చలు చేయొద్దని సూచించారు. సచిన్ పదవీ విరమణ చేసినప్పుడు నా కళ్లలో నీళ్లు వచ్చాయి. ఈ ఇద్దరూ ఆట నుండి వైదొలిగినప్పుడు కూడా,వారి లోటు తీవ్రంగా బాధిస్తుందన్నారు. ఆ సమయం వచ్చినప్పుడు రిటైర్మెంట్ నిర్ణయాన్ని తీసుకొనే సమర్థత వారికుందన్నారు. భవిష్యత్‌లో వైభవ్ సూర్యవంశీతో భారత్ గొప్ప కీర్తి



లభిస్తుందన్నారు.

కాగా, 311 వన్డే మ్యాచ్‌లలోవిరాట్ 299 ఇన్నింగ్స్‌లలో 58.71 సగటుతో 14,797 పరుగులు సాధించాడు. ఇందులో 54 శతకాలు, 77 అర్ధశతకాలు ఉన్నాయి, అలాగే అతని అత్యధిక స్కోరు 183. గతేడాది13 వన్డేలలో 65.10 సగటుతో 651 పరుగులు సాధించి, మూడు శతకాలు, నాలుగు అర్ధశతకాలు నమోదు చేశాడు. 2026లో, అతను మూడు ఇన్నింగ్స్‌లలో 80.00 సగటుతో, 105కి పైగా స్ట్రైక్ రేట్‌తో 240 పరుగులు చేశాడు.మరోవైపు ఐపీఎల్‌లో కోహ్లీ తన ఆటతీరును అద్భుతమైన స్థాయికి మెరుగు పరుచుకుంటూనే ఉన్నాడు. ఇప్పటికే ప్లేఆఫ్స్‌కు సగటుతో మొత్తం 542 పరుగులు సాధించాడు.

# పేటీఎంలో బ్లాక్ డీల్.. చేతులు మారిన 86 లక్షల షేర్లు.. విలువ రూ. 960 కోట్లు.. షేరు భారీ పతనం!

భారత స్టాక్ మార్కెట్ సూచీలు శుక్రవారం సెషన్‌లో లాభాల్లో ముగిశాయి. ఒక దశలో సెన్సెక్స్ 600 పాయింట్లకుపైగా పెరిగినా చివరకు 230 పాయింట్ల లాభంతో ముగిసింది. అయితే ఇదిలా ఉన్నా పేటీఎం షేర్లు మాత్రం భారీగా పతనం అయ్యాయి. ఇంట్రాడేలో 4 శాతానికిపైగా పడిపోయింది. ఇక్కడ స్టాక్ పతనానికి బ్లాక్ డీల్ కారణంగా తెలుస్తోంది. దీనికి సంబంధించి పూర్తి వివరాలు చూద్దాం.

స్టాక్ మార్కెట్లలో ఏ స్టాక్ ఎప్పుడు పెరుగుతుందో.. ఏ స్టాక్ ఎప్పుడు పడిపోతుందో ముందుగా ఊహించడం కష్టమే. ఎంతో అనుభవం అవసరం. ఇక్కడ కంపెనీల నుంచి వచ్చే ప్రకటనలు, ఫలితాలు, పెట్టుబడి వ్యూహాలు, ఇతర ఒప్పందాలు వంటివి జాగ్రత్తగా తెలుసు కుంటే కాస్త అంచనా వేయొచ్చు. కొన్ని సార్లు చిన్న చిన్న ప్రకటనలతోనూ షేర్లు భారీ హెచ్చుతగ్గులకు గురవుతుంటాయి. ఇక్కడ షేర్ ధర పెరగొచ్చు లేదా తగ్గొచ్చు. ఫలితాల సమయంలోనూ షేర్లు ఒడుదొడుకులకు లోనవుతుంటాయి. ఇప్పుడు ఇలానే శుక్రవారం



సెషన్‌లో వన్ 97 కమ్యూనికేషన్స్ లిమిటెడ్ షేర్లు (పేటీఎం) భారీగా పతనం అయ్యాయి. మార్కెట్ లాభాల్లో ఉన్నప్పటికీ ఈ స్టాక్ భారీగా పడిపోయేందుకు కారణం ఉంది.

కిందటి సెషన్‌లో (మే 21, గురువారం) రూ. 1155.60 వద్ద ముగిసిన పేటీఎం షేరు.. శుక్రవారం రోజు స్వల్ప లాభంతో రూ. 1161 వద్ద ఓపెన్ అయింది. అయితే తర్వాత ఒక్కసారిగా పతనమై.. ఇంట్రాడేలో 4 శాతానికిపైగా తగ్గి రూ. 1110 వద్ద సెషన్ కనిష్ఠాన్ని తాకింది. చివరకు 3.74 శాతం నష్టంతో రూ. 1112.40 వద్ద స్థిరపడింది. మార్కెట్ విలువ రూ. 71.32 వేల కోట్లుగా ఉంది.

# ఐపీఎల్‌లో 'ధోనీ స్కామ్'.. అభిమానులను పిచ్చోళ్లను చేసిన సీఎస్కే..!

ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్‌లో ఎంఎస్ ధోనీ ఆటకోసం నిరీక్షించిన అభిమానులకు నిరాశే మిగిలింది. చెన్నై సూపర్ కింగ్స్ ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించడంతో ధోనీ ఆడుతాడనే ఆశ కూడా ఆవిరైంది. అయితే.. సీజన్ ఆసాంతం మహీ భాయ్ ఫిట్‌నెస్‌పై, 'ఇదుగో వస్తుండు.. వచ్చే మ్యాచ్‌లో ఆడే అవకాశముంది' అని అభిమానులను మభ్యపెట్టిన సీఎస్కే యామజమాన్యంపై మాజీ ఆటగాడు క్రిష్ణమాచారి శ్రీకాంత్ మండిపడ్డాడు. పంతొమ్మిదో సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ ధోనీ స్కామ్‌కు తెర తీసిందని ఆయన తీవ్రంగా విమర్శించాడు.

లెజెండరీ క్రికెటర్ ఎంఎస్ ధోనీ ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్‌లో ఒక్కటంటే ఒక్క మ్యాచ్



ఆడలేదు. గాయం నుంచి కోలుకుంటున్న ధోనీ త్వరలోనే ఫిట్‌నెస్ సాధిస్తాడని, లీగ్ దశ చివర్లో ఆడుతాడని చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్, కోచ్ చెప్పిన మాటలన్నీ అబద్ధాలని అభిమానులు గ్రహించారు. ఈ విషయంపై మాజీ ఆటగాడు కృష్ణమాచారి శ్రీకాంత్ స్పందిస్తూ 'ధోనీ స్కామ్'కు సీఎస్కే తెర తీసిందని విమర్శించాడు.'సీజన్ ఆరంభం నుంచి ధోనీ గురించి కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్, కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్‌లు ప్రతిసారి అబద్ధాలు చెబుతూ వచ్చారు. మొదట కాలి గాయంతో ధోనీ బాధ పడుతున్నాడని, అతడు త్వరలోనే జట్టుతో కలవాలని కోరుకుంటున్నామని చెప్పారు. ధోనీ తర్వాతి మ్యాచ్‌కు అందుబాటులో ఉంటాడని చెపాక్‌లో చివరి మ్యాచ్ టాస్ సందర్భంగా గైక్వాడ్ తెలిపాడు. ఆ మ్యాచ్‌కు ముందు నెట్స్‌లో ధోనీ ప్రాక్టీస్ చేస్తున్న వీడియోను సీఎస్కే తమ ఎక్స్ ఖాతాలో పెట్టింది. దాంతో, తాలా కచ్చితంగా సన్‌రైజర్స్‌తో ఆడుతాడని అభిమానులు గంపెడు ఆశలతో మైదానానికి పోటెత్తారు. కానీ, మళ్లీ వారికి నిరాశే మిగిలింది' అని శ్రీకాంత్ యూట్యూబ్ ఛానెల్లో ఆగ్రహం వ్యక్తం చేశాడు.

నిజాలు చెప్పాల్సిందినిజానికి ధోనీని ఎవరూ మిస్ అవ్వడం లేదని పేర్కొన్న శ్రీకాంత్ దిగ్గజ ఆటగాడి గురించి సరైన సమాచారం ఇవ్వాల్సిన యాజమాన్యం అభిమానుల మనోభావాలతో ఆడుకుందని విమర్శించాడు. 'నిజం చెపాలంటే ధోనీని ఎవరూ మిస్ కావడం లేదు. ధోనీని ఆడించాలని ఎవరూ కోరడం లేదు. ఎందుకంటే ఐపీఎల్‌లో ధోనీ శకం ముగిసింది. ఐపీఎల్ దిగ్గజ ఆటగాళ్లలో ధోనీ ఒకడు. గొప్ప కెప్టెన్ కూడా. కాబట్టి.. చెన్నై యాజమాన్యం అతడి గురించి నిజాలు చెప్పాల్సింది. కానీ, సీజన్ ఆసాంతం రగిలిపోయాడు.

# 'పెద్ది' స్పెషల్ సాంగ్ ప్రోమో..

## స్టెప్పులతో కిక్కెక్కించిన చరణ్, శృతి



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా నటిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'పెద్ది'పై అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. గ్రామీణ క్రీడా నేపథ్యంతో దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న ఈ సినిమా కోసం అభిమానులు ఎంతో ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. ప్రచార కార్యక్రమాల్లో వేగం పెంచిన చిత్రబృందం, తాజాగా అభిమానులకు ఓ అదిరిపోయే సర్‌ప్రైజ్ ఇచ్చింది. సినిమాలోని ప్రత్యేక గీతం 'హెల్లల్లల్లో'కు సంబంధించిన ప్రోమోను విడుదల చేసింది. ఈ ప్రోమోలో రామ్ చరణ్, శృతి హాసన్ తమ డ్యాన్స్ స్టెప్పులతో అభిమానులకు మంచి కిక్ ఇచ్చారు. భోపాల్ వేదికగా రేపు భారీ స్థాయిలో సంగీత వేడుక నిర్వహించనున్న నేపథ్యంలో ఈ ప్రోమోను విడుదల చేయడం విశేషం. ఈ పాటకు ప్రముఖ గేయ రచయిత అనంత శ్రీరామ్ సాహిత్యం అందించగా, ఆస్కార్ విజేత, సంగీత దిగ్గజం ఏ.ఆర్. రెహమాన్ స్వరాలు సమకూర్చారు. రెహమాన్ సంగీతం అనగానే ప్రేక్షకుల్లో సహజంగానే భారీ అంచనాలు ఉంటాయి. దానికి తోడు ఇది స్పెషల్ సాంగ్ కావడంతో ఈ పాటపై ఆసక్తి రెట్టింపు అయింది. రేపు ఈ పూర్తి పాటను విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.

ఈ పాటపై మరో ఆసక్తికరమైన చర్చ కూడా సోషల్ మీడియాలో జరుగుతోంది. ఇందులో మరో కథానాయిక కూడా కనిపించనున్నారని, ఆమె ఎవరనే విషయాన్ని చిత్రబృందం రహస్యంగా ఉంచిందని ప్రచారం సాగుతోంది. దీంతో అభిమానుల్లో ఉత్కంఠ మరింత పెరిగింది. రేపు జరగనున్న సంగీత వేడుకలో ఈ పాటను అధికారికంగా విడుదల చేయనున్నారు. వృద్ధి సినిమాస్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా సమర్పిస్తున్నాయి. శివరాజ్ కుమార్, జగపతి బాబు, బొమన్ ఇరానీ, దివ్యేందు శర్మ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. భారీ నిర్మాణ విలువలతో తెరకెక్కుతున్న ఈ సినిమాను జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇప్పటికే భారీ హైప్ ఉన్న ఈ చిత్రానికి, ఈ స్పెషల్ సాంగ్ మరింత ఊపును తెచ్చింది.

# టాలీవుడ్‌లో మరో క్రేజీ కాంబో..

## అల్లు అర్జున్‌తో బాసిల్ జోసెఫ్ మూవీ



మలయాళ సినీ పరిశ్రమ నుంచి వచ్చిన కంటెంట్ ఓరియెంటెడ్ డైరెక్టర్లు ఇప్పుడు పాన్ ఇండియా స్థాయిలో ఎంతటి ప్రభావం చూపుతున్నారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పన్లేదు. ముఖ్యంగా కథలో కొత్తదనం, ఎమోషన్స్, వినూత్న మేకింగ్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న డైరెక్టర్లపై టాలీవుడ్ స్టార్ హీరోలు కూడా ఆసక్తి చూపిస్తున్నారు. ఇప్పుడు అలాంటి ఓ ఇంట్రెస్టింగ్ కాంబినేషన్ అధికారికంగా వెలుగులోకి రావడంతో సినీ వర్గాల్లో పెద్ద చర్చ మొదలైంది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌తో మలయాళ డైరెక్టర్ బాసిల్ జోసెఫ్ సినిమా చేయబోతున్నట్లు స్వయంగా ప్రకటించడం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. మిన్నల్ మురళి మూవీతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న బాసిల్ జోసెఫ్, తన ప్రత్యేకమైన కథన శైలితో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. చిన్న కథను కూడా వినూత్న విజువల్ ట్రీట్‌మెంట్‌తో ఎలా భారీ స్థాయికి తీసుకెళ్లాలో ఆయన ఇప్పటికే నిరూపించారు. ఇప్పుడదే డైరెక్టర్, అల్లు అర్జున్ కోసం స్క్రిప్ట్ సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించడం ఫ్యాన్స్‌లో ఆసక్తిని రెట్టింపు చేసింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న బాసిల్, ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ చర్చల దశలో ఉందని, పూర్తి స్థాయిలో కార్యరూపం దాల్చడానికి ఇంకొంత సమయం పడుతుందని చెప్పారు. అయితే ఆయన మాటల్లో కనిపించిన నమ్మకం చూస్తే ఈ కాంబో దాదాపు ఖాయమేననే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం అల్లు అర్జున్ కెరీర్ పూర్తిగా పాన్ ఇండియా మార్కెట్‌ను దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగుతోంది. పుష్ప సిరీస్‌తో ఆయనకు వచ్చిన గ్లోబల్ రీచ్ తర్వాత ప్రతి ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు ఏర్పడుతున్నాయి. ఇదే సమయంలో డైరెక్టర్ల ఎంపిక విషయంలో కూడా బన్నీ చాలా జాగ్రత్తగా అడుగులు వేస్తున్నారు. ప్రస్తుతం అట్లీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న రాకా సినిమాతో బిజీగా ఉన్న ఆయన, కమర్షియల్ మాస్ ఎంటర్‌టైనర్‌తో మరోసారి బాక్సాఫీస్‌ను టార్గెట్ చేస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ పూర్తయ్యేలోపు బాసిల్ జోసెఫ్ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన వచ్చే అవకాశాలు ఉన్నట్లు ఫిలిం నగర్ వర్గాలు చెబుతున్నాయి.



# 'క్వీన్' సీక్వెల్ 'క్వీన్ 2' కోసం కంగనా కొత్త లుక్

నటి, రాజకీయ నాయకురాలు కంగనా రనౌత్ రహస్యంగా పెళ్లి చేసుకున్నారా? సోషల్ మీడియాలో ఇప్పుడు ఇదే హాట్ టాపిక్. మెడలో మంగళసూత్రంతో కంగనా కనిపించిన ఒక వీడియో ఇంటర్నెట్‌లో వైరల్ కావడంతో ఈ ఊహాగానాలకు తెరలేచింది. అయితే, ఈ వార్తల్లో ఎలాంటి నిజం లేదని, అదంతా సినిమా చిత్రీకరణలో భాగమని తేలింది.

ప్రముఖ ఫోటోగ్రాఫర్ వైరల్ భయానీ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో కంగనా రనౌత్‌కు సంబంధించిన ఒక వీడియోను షేర్ చేశారు. అందులో కంగనా సంప్రదాయ దుస్తుల్లో, మెడలో మంగళసూత్రంతో కనిపించారు. ఈ వీడియో చూసిన అభిమానులు, నెటిజన్లు ఒక్కసారిగా ఆశ్చర్యపోయారు. కంగనా ఎవరికీ చెప్పకుండా రహస్యంగా పెళ్లి చేసుకున్నారేమోనని కామెంట్ల రూపంలో ప్రశ్నల వర్షం కురిపించారు. కంగనా వైపు నుంచి గానీ, ఆమె బృందం నుంచి గానీ వెంటనే ఎలాంటి స్పందన రాకపోవడంతో ఈ ప్రచారం మరింత ఊపందుకుంది.

అయితే, ఈ ప్రచారంలో వాస్తవం లేదని స్పష్టమైంది. కంగనా ధరించిన మంగళసూత్రం ఆమె వ్యక్తిగత జీవితానికి సంబంధించింది కాదు. 2014లో విడుదలై భారీ విజయం సాధించిన 'క్వీన్' సినిమాకు సీక్వెల్‌గా వస్తున్న 'క్వీన్ 2' సినిమాలోని పాత్ర కోసం ఆమె ఆ లుక్‌లో కనిపించారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ ప్రారంభమైంది. అందులో భాగంగానే కంగనా ఈ గెటప్‌లో ఉన్నారని తెలిసింది.

'క్వీన్ 2' చిత్రాన్ని నిర్మిస్తున్న విషయాన్ని దర్శకుడు వికాస్ బహల్ సైతం ఇటీవల ధృవీకరించారు. "మేము కొంతకాలంగా 'క్వీన్ 2'పై పనిచేస్తున్నాం. చివరికి ఒక స్పష్టమైన రూపం వచ్చింది" అని ఆయన పింక్‌విల్లాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. మొదటి భాగంలో పెళ్లి రద్దవ్వడంతో ఒంటరిగా హనీమూన్‌కు యూరప్ వెళ్లే 'రాణి మెహ్రా' అనే యువతి పాత్రలో కంగనా నటనకు దేశవ్యాప్తంగా ప్రశంసలు దక్కాయి. ఇప్పుడు ఆ చిత్రానికి సీక్వెల్ వస్తుండటంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి.

# ఒక్క లుక్‌తో మాయ



యానిమల్' సినిమాతో నేషనల్ క్రష్‌గా మారిపోయిన బాలీవుడ్ బ్యూటీ త్రిప్తి దిమ్రి.. తన లేటెస్ట్ ఫోటో షూట్‌తో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. సాంప్రదాయ దుస్తుల్లో అదిరిపోయే గ్రేస్‌తో సమ్మర్ స్టైల్ ఇన్‌స్పిరేషన్‌గా నిలిచింది. పచ్చని ప్రకృతి మధ్య, ఎండ కాంతిలో మెరిసిపోతూ అచ్చమైన భారతీయ నారిలా కట్టిపడేసింది. త్రిప్తి ఎలాంటి హెవీ మేకప్ లేకుండా చాలా సింపుల్‌గా కనిపించడానికి ఇష్టపడుతుంది. ఆమె న్యాచురల్ గ్లో, మెరిసే కళ్ళు, ఆకర్షణీయమైన నవ్వే ఈ ఫోటోల్లో మెయిన్ హైలెట్‌గా నిలిచాయి. ఆ విశేషాలు చూద్దాం. ఈ ఫోటో షూట్ కోసం త్రిప్తి 'దృష్టి & జహాబియా' అనే లగ్జరీ ఫ్యాషన్ లేబుల్ డిజైన్ చేసిన వైబ్రెంట్ ఎత్నిక్ కో-ఆర్డ్ సెట్ వేసుకుంది. లైమ్ ఎల్లో రంగు స్లీవ్‌లెస్ కుర్తీపై పెద్ద పెద్ద తెల్లటి, గ్రీన్ కలర్ ఫ్లోరల్ డిజైన్లు ఉన్నాయి. ఇక దీనికి కాంబినేషన్‌గా లీఫీ ఎమరాల్డ్ గ్రీన్ కలర్ సిల్క్ దుపట్టాను భుజాలపై వేసుకుని రాయల్ లుక్‌లో మెరిసిపోయింది. మొక్కలతో ట్విన్నింగ్: బ్యాక్‌గ్రౌండ్‌లో పచ్చటి చెట్లు ఉండటం, త్రిప్తి కూడా గ్రీన్ కలర్ కాంబినేషన్ డ్రెస్ వేసుకోవడంతో ఈ ఫోటోలు చాలా కలర్‌ఫుల్‌గా వచ్చాయి. దీనికి తగ్గట్టుగానే త్రిప్తి తన ఇన్‌స్టాగ్రామ్‌లో "ఈరోజు నా మొక్కలతో ట్విన్నింగ్ చేస్తున్నా" అంటూ పెట్టిన క్యాప్షన్ కూడా ఫ్యాన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంటోంది.

ఈ ట్రెడిషనల్ లుక్‌ను మరింత ఎలివేట్ చేయడానికి త్రిప్తి సిల్వర్ జుమ్కాలను ఎంచుకుంది. పింక్ కలర్ పూసలు ఉన్న మల్టీ లేయర్ సిల్వర్ జుమ్కాలు, చేతికి సిల్వర్ బ్రాస్‌లెట్, వేలికి పెద్ద రింగ్ పెట్టుకుని క్లాస్ లుక్‌తో మాయ చేసేసింది. ఇక పీచ్ టోన్ మేకప్, లైట్ పింక్ లిప్‌స్టిక్‌తో ఆమె అందం మరింత రెట్టింపైంది.

# అందుకే మైఖేల్ జాక్సన్‌ను ద్వేషిస్తున్నా

## రామ్ గోపాల్ వర్మ



విలక్షణ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ, పాప్ సామ్రాట్ మైఖేల్ జాక్సన్‌కు భావోద్వేగభరిత నివాళి అర్పించారు. ఇటీవల మైఖేల్ జాక్సన్ బయోపిక్ 'మైఖేల్' చూసిన అనంతరం ఆయన సోషల్ మీడియాలో ఒక సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. జాక్సన్ మరణించి, తను కూడా ఒక సాధారణ మనిషే అని నిరూపించుకున్నందుకు అతడిని ద్వేషిస్తున్నానంటూ తనదైన శైలిలో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సినిమా తనను 2009 జూన్ 25 నాటి భయంకరమైన రోజులోకి తీసుకెళ్లిందని, అందుకే ఆ సినిమాను కూడా ద్వేషిస్తున్నానని వర్మ పేర్కొన్నారు.

"ఆ రోజు ఉదయం నిద్రలేవగానే టీవీ స్క్రీన్‌పై 'మైఖేల్ జాక్సన్ ఈజ్ డెడ్' అనే అక్షరాలు కనిపించాయి. చాలా సేపటి వరకు అదొక పీడకల అనుకున్నాను. కానీ, ఏ ఛానల్ మార్చినా అదే వార్త. అసాధ్యం సుసాధ్యమైందని అప్పుడు అర్థమైంది" అంటూ జాక్సన్ మరణవార్త తనను ఎంతగా కలచివేసిందో వర్మ వివరించారు. ఈ సందర్భంగా 1984లో విజయవాడలోని తన ఇంజనీరింగ్ రోజుల నాటి జ్ఞాపకాలను వర్మ గుర్తుచేసుకున్నారు. "ఒక స్నేహితుడు నన్ను బలవంతంగా ఓ పాత వీడియో పార్లర్‌కు తీసుకెళ్లాడు. అక్కడ 'థ్రిల్లర్' వీడియో చూశాను. అది నా కడుపులో గుద్దినట్టు అనిపించింది. అదొక పాట కాదు, డ్యాన్స్ కాదు... అదొక దాడి. నా కళ్లకు అప్పటివరకు అలవాటైన సాధారణ ప్రపంచాన్ని అది బద్దలుకొట్టింది. ఆ ప్రొడక్షన్, కొరియోగ్రఫీ, ముఖ్యంగా ఆ తుపానుకు కేంద్రమైన జాక్సన్‌ను చూసి ఆశ్చర్యపోయాను. అతడు మనిషిలా కదలలేదు. ఒక మానవాతీత శక్తిలా తెరపై తేలియాడాడు. అతడు దేవుడో లేక దేవుడు సృష్టించిన అద్భుతమో అనిపించింది" అని వర్మ అభివర్ణించారు.

# బలమైన కంటెంట్‌తో 'ట్రాన్స్‌ఫర్ త్రిమూర్తులు'



వడ్డే జిష్ణు సమర్పణలో వడ్డే క్రియేషన్స్ బ్యానర్ మీద వడ్డే నవీన్ హీరోగా, నిర్మాతగా రూపొందిస్తున్న చిత్రం 'ట్రాన్స్‌ఫర్ త్రిమూర్తులు'. కమల్ తేజ నార్ల ఈ మూవీతో దర్శకుడిగా పరిచయం కాబోతోన్నారు. ఈ సినిమాలో వడ్డే నవీన్, రాశి సింగ్, శిల్పా తులస్కర్, వివేక్ రఘువంశీ, రఘుబాబు, శివన్నారాయణ, వడ్లమాని శ్రీనివాస్, జ్వాలా కోటి, దేవి ప్రసాద్, సూర్య, బాబా బాస్కర్, ప్రమోదిని, సాథ్విక్ రాజు, అంజలి ప్రియ, గాయత్రి చాగంటి తదితరులు ముఖ్య పాత్రల్ని పోషించారు. ఈ మూవీని జూన్ 19న విడుదల చేయనున్నారు. ఈ క్రమంలో గురువారం నాడు మూవీ టీజర్‌ను రిలీజ్ చేశారు. ఈ మేరకు నిర్వహించిన టీజర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో, నిర్మాత వడ్డే నవీన్ మాట్లాడుతూ "దర్శకుడు కమల్.. త్రిమూర్తులు పాత్ర గురించి మాత్రమే చెప్పాడు. 'ట్రాన్స్‌ఫర్ త్రిమూర్తులు' అనే టైటిల్ కూడా చెప్పా డు. అయితే కథ, స్క్రిప్ట్ మీద ఏడాది పాటు ఇద్దరం వర్క్ చేశాం. కథ మొత్తం సిద్ధమయ్యాక షూటింగ్‌కి వెళ్లాం. కం టెంట్ కూడా కొత్తగా ఉంటుంది. జూన్ 19న బలమైన కంటెంట్‌తో 'ట్రాన్స్‌ఫర్ త్రిమూర్తు లు' ఆడియెన్స్ ముం దుకు వస్తోంది"అని అన్నారు. దర్శకుడు కమల్ తేజ నార్ల మాట్లాడుతూ "నా డెబ్యూ మూవీ ఇంత గొప్ప గా ఉంటుందని అనుకోలేదు. వడ్డే నవీ న్ ఫ్యాన్స్ అందరూ కోరుకున్నట్టుగా ఆయన రీ ఎంట్రీ, కమ్ బ్యాక్ ఉం టుంది. టీజర్ అందరికీ నచ్చిందని ఆశిస్తున్నాను"అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాశీ సింగ్, వడ్లమాని శ్రీనివా స్, సాయి కిరణ్, సాత్విక్, రామ్ సుం కర, కళ్యాణ్ నాయక్, విజయ్ ముక్తవరపు, కార్తీక్ సుజాత సాయికుమార్, భిక్షపతి, ప్రియాంక పాల్గొన్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com